RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయం
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక








ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 20, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 21 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులకు
# సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ
### భూపాలపల్లి జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సీఎం

రూ.198 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శ్రీకారం

హైదరాబాద్: కాళేశ్వరంలోని ఆలయ అభివృద్ధి పనులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి తొలుత కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రూ.198 కోట్లతో చేపట్టబోయే ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. అనంతరం మేడిగడ్డ బ్యారేజీకి చేరుకుని, ఎన్డీఎస్ఏ ఛైర్మన్ అనిల్ జైన్‌తో కలిసి బ్యారేజీని పరిశీలిస్తారు. ఇరిగేషన్ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిస్తారు. అక్కడి నుంచి కాటారం మండలం నస్తూరిపల్లికి వెళ్తారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతారు. ఈ సభలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా రెండో విడత నిధులను విడుదల చేస్తారు.



### దక్షిణాదిపై జనసేన ఫోకస్.. కేరళలో పార్టీ విస్తరణకు తొలి అడుగు

- కేరళలో పార్టీ బలోపేతంపై ఎమ్మెల్సీ నాగబాబు కీలక సమావేశం
- వివిధ పార్టీల నుంచి 200 మందికి పైగా నేతలు జనసేనలో చేరిక
- పవన్ కళ్యాణ్ ఆదేశాలతోనే ఇతర రాష్ట్రాల్లో విస్తరణ అని ప్రకటన

2లో

### రెండు అఫిడవిట్‌లలో రూ.100 కోట్లకు పైగా తేడా!
- హీరో విజయ్‌కి హైకోర్టు నోటీసులు


2లో

- తిరుచ్చి, పెరంబూర్ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న విజయ్
- రెండు అఫిడవిట్‌లలో వేర్వేరు ఆస్తుల వివరాలు పేర్కొన్నారంటూ పిటిషన్



### సుర్రుమన్న సూరీడు
- రాష్ట్రవ్యాప్తంగా పెరిగిన ఎండ తీవ్రత
- 279 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు
- కర్నూలు జిల్లా నగరడోనలో 45.4 డిగ్రీల నమోదు
- అక్కడక్కడా తేలికపాటి వర్షాలకు ఆస్కారం

2లో

## డీఎంకే పాలనలో ప్రజల మధ్య
# విద్వేషాలు రగిల్చారు
### కోయంబత్తూరులో ఏపీ సీఎం చంద్రబాబు ప్రెస్ మీట్

- కోయంబత్తూరులో స్థానిక వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులతో సమావేశం
- డీఎంకే, దాని మిత్రపక్షాల వైఖరిపై విమర్శల వర్షం
- డీఎంకే పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని విమర్శలు
- ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని గెలిపించాలని పిలుపు




అమరావతి: మహిళా రిజర్వేషన్ బిల్లు, డిలిమిటేషన్ బిల్లును అడ్డుకుని డీఎంకే సహా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు చారిత్రక తప్పిదం చేశాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. వారి తప్పుడు నిర్ణయం వల్ల మహిళలకు, దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడులోని కోయంబత్తూరులో మిగతా.. 2లో


2లో

### ఎక్కడ వందశాతం రుణమాఫీ అయినా రాజీనామా చేస్తా
- ఆంధ్రాకు నీళ్లివ్వాలనే రాష్ట్ర ప్రాజెక్టుల విస్మరణ
- ఆ కుట్రలో భాగంగానే కేంద్రమంత్రి ఇంటికి సీఎం
- మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపణ
- ఖమ్మంలో రైతులను పట్టించుకోని ముగ్గురు మంత్రులంటూ విమర్శ

### మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన పిల్లర్ ను
## పరిశీలించిన రేవంత్ రెడ్డి
యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన, ప్రస్తుతం వివాదాస్పదంగా మారిన మేడిగడ్డ బ్యారేజీని మంత్రుల బృందంతో కలిసి స్వయంగా పరిశీలించారు. కుంగిపోయిన 7వ నంబర్ పిల్లర్‌తో పాటు పగుళ్లు ఇచ్చిన ఇతర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించిన సీఎం, తాజా పరిస్థితులపై ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం రాకముందే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం యుద్ధప్రాతిపాదికన మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ వైఫల్యాల వల్లే ప్రాజెక్టుకు ఈ దుస్థితి పట్టిందని పరోక్షంగా సంకేతాలిస్తూనే, నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఈ పర్యటనలో ఆయన వెంట ఉన్నారు. మేడిగడ్డ పర్యటన అనంతరం కాటారంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు సీఎం చేరుకుంటారు. ఈ వేదిక నుంచే ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'రైతు భరోసా' రెండో విడత నిధులను ఆయన విడుదల చేయనున్నారు.

# మోదీ ఝాల్‌మురీ.. ..
### ఝార్ఖండ్ సీఎం హెలికాప్టర్‌కు ల్యాండింగ్ బంద్!

- ప్రచారంలో భాగంగా ఝాల్‌మురీ తిన్న ప్రధాని మోదీ
- మోదీ పర్యటన వల్లే సోరెన్ హెలికాప్టర్‌కు ల్యాండింగ్ నిరాకరించారన్న టీఎంసీ
- ఇది ఆదివాసీ వ్యతిరేక చర్య అంటూ టీఎంసీ ఆరోపణ
- "లూటీలో పీహెచ్‌డీ" చేసిందంటూ టీఎంసీపై మోదీ విసుర్లు



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ఎన్నికల ప్రచారంలో ఓ చిన్నపాటి స్నాక్ బ్రేక్ పెద్ద రాజకీయ దుమారానికి దారితీసింది. ప్రధాని నరేంద్ర మోదీ రోడ్డు పక్కన 'ఝాల్‌మురీ' తినడం కోసం మిగతా.. 2లో

### ఎమ్మెల్సీల ఫైల్‌పై ఉత్కంఠ.. గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఆమోదించాలని విజ్ఞప్తి


2లో

- మంత్రిగా అజారుద్దీన్‌కు సమీపిస్తున్న ఆరు నెలల గడువు


2లో

### ఇరుదేశాల సంబంధాలు బలోపేతం అయ్యే దిశగా పలు ఒప్పందాలు
మూడు రోజుల భారత పర్యటనకు వచ్చిన దక్షిణ కొరియా అధ్యక్షుడు

- ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునేలా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం

ఢిల్లీ: ప్రతి రంగంలోనూ అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. మిగతా.. 2లో


2లో

చెన్నై సూపర్ 6... 20 పాయింట్ల ప్రత్యేక
### మేనిఫెస్టో విడుదల చేసిన స్టాలిన్
చెన్నై జిల్లాకు 'సూపర్ 6' పేరుతో ప్రత్యేక మేనిఫెస్టో

తమిళనాడు: తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, చెన్నై జిల్లాను లక్ష్యంగా చేసుకుని 'చెన్నై సూపర్ 6' పేరుతో ఒక ప్రత్యేక ఎన్నికల మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేశారు. నగర మౌలిక సదుపాయాలు, రవాణా, పట్టణ సౌకర్యాలు, భవిష్యత్ ఆర్థిక వృద్ధి వంటి ఆరు కీలక రంగాల్లో మొత్తం 20 హామీలను ఇందులో పొందుపరిచారు. మిగతా.. 2లో

## ఇరాన్ దెబ్బకు అమెరికా ఆయుధాలు తుస్!
- ఇరాన్ దాడుల ముందు విఫలమైన అమెరికా రక్షణ వ్యవస్థలు
- ధ్వంసమైన థాడ్, పేట్రియాట్ రాడార్లు
- వందలాది క్షిపణులు, డ్రోన్లతో ఇరాన్ ఏకకాలంలో దాడి
- లక్షల కోట్లు పెట్టి కొన్న ఆయుధాలు పనిచేయకపోవడంతో గల్ఫ్ దేశాల ఆందోళన



ఢిల్లీ: గల్ఫ్ దేశాలకు రక్షణగా నిలుస్తాయని భావించిన అమెరికా అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థలు ఇరాన్ దాడుల ముందు ఘోరంగా విఫలమయ్యాయి. సుమారు 12 లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి సమకూర్చుకున్న ఈ రక్షణ కవచం, ఇరాన్ క్షిపణుల మిగతా.. 2లో

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు విజయవంతంగా సైనస్ సర్జరీ
- చాలాకాలంగా వేధిస్తున్న సమస్య.. పవన్‌కు జరిగిన సర్జరీ ఇదే!


2లో

- హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో ఎండోస్కోపిక్ విధానంలో చికిత్స
- పది రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచన

## హర్మూజ్ జలసంధి వద్ద భారత నౌకలపై కాల్పులు.. ఇరాన్ ఏమన్నదంటే?

ఢిల్లీ: హర్మూజ్ జలసంధిలో ఇటీవల రెండు భారత నౌకలపై కాల్పులు జరిపిన ఘటనపై ఇరాన్ స్పందించింది. భారత జెండా కలిగిన నౌకలపై కాల్పులు జరిపింది తమ దళాలేనా అన్న అంశంపై దర్యాప్తు చేపట్టినట్లు ఇరాన్ వెల్లడించింది. ఈ మేరకు ఆ దేశ ప్రతినిధి ఇస్మాయిలీ బాఘేయి మాట్లాడుతూ, మా బలగాలే భారత నౌకలను లక్ష్యంగా చేసుకున్నాయా అనే అంశంపై సంబంధిత సంస్థలు విచారణ చేపట్టాయని అన్నారు. హర్మూజ్ జలసంధిలో ఐఆర్‌జీసీ అనుమతి లభించిన అనంతరం ప్రయాణిస్తున్న రెండు భారత నౌకలపై కాల్పులు జరిగాయి. దీనితో ఆ రెండు నౌకలు తిరిగి పర్షియన్ గల్ఫ్‌లోకి వెళ్లిపోయాయి. ఒక నౌకలో 20 లక్షల బ్యారెళ్ల చమురు ఉంది. ఈ ఘటనపై భారత్‌లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీకి కేంద్రం సమన్లు జారీ చేసింది. ఇరాన్ జలసంధిని తెరిచినట్లు ప్రకటించిన తర్వాత ఈ నౌకలు బయల్దేరగా, వాటిపై కాల్పులు జరగడంతో భారత్ తీవ్రంగా స్పందించింది.

## బీసీసీఐ కొత్త వ్యూహం.. ఒకేసారి రెండు భారత జట్లు.. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో రెండో జట్టు!

ఢిల్లీ: బీసీసీఐ టీ20 ఫార్మాట్‌లో సరికొత్త ప్రయోగానికి సిద్ధమవుతోంది. అంతర్జాతీయ షెడ్యూల్స్ బిజీగా మారుతున్న నేపథ్యంలో ఒకేసారి రెండు భారత జట్లను ఆడించేందుకు భారీ ప్రణాళిక రచిస్తోంది. ఐపీఎల్ ద్వారా వెలుగులోకి వస్తున్న యువ ప్రతిభను సద్వినియోగం చేసుకుంటూ, దాదాపు 30-35 మంది ఆటగాళ్లతో బలమైన పూల్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి సారించింది. ఈ ఏడాది చివర్లో ఏషియన్ గేమ్స్, వెస్టిండీస్ టీ20 సిరీస్ ఒకే సమయంలో జరగనుండటంతో ఈ ఆలోచనకు బీసీసీఐ పదునుపెట్టింది. ఈ ప్రణాళిక గురించి బీసీసీఐకి చెందిన ఓ ఉన్నతాధికారి జాతీయ మీడియాతో మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. "ఏషియన్ గేమ్స్, వెస్టిండీస్ టీ20 సిరీస్ రెండూ ఒకేసారి జరగనున్నాయి. కాబట్టి మనం రెండు టీ20 జట్లను ఆడించాల్సి ఉంటుంది. ఇప్పటి నుంచే 30-35 మంది ఆటగాళ్లతో కూడిన ఒక పూల్‌ను సిద్ధంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం" అని ఆయన వివరించారు. రాబోయే ఐర్లాండ్ పర్యటనకు కూడా పెద్ద స్క్వాడ్‌ను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ వ్యూహం ఏషియన్ గేమ్స్ వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు. 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్ కూడా భాగం కానుండటంతో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఇది దీర్ఘకాలిక వ్యూహమని స్పష్టమవుతోంది. ఈ ప్రణాళికకు రాబోయే ఐర్లాండ్ పర్యటన ఒక పరీక్షా వేదికగా మారనుంది. అలాగే, సెప్టెంబర్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరగనున్న 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌తో యువ ఆటగాళ్ల సత్తాను పరీక్షించే అవకాశం ఉంది. బ్యాటింగ్ విభాగంలో యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య, అంగ్‌క్రిష్ రఘువంశీ వంటి యువ కెరటాలతో పాటు రజత్ పటీదార్, ఆయుష్ బదోని పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఆల్-రౌండర్ల కోటాలో శశాంక్ సింగ్, అనుకుల్ రాయ్ వంటి వారికి అవకాశాలు దక్కవచ్చు. ఇక, బౌలింగ్‌లో రవి బిష్ణోయ్, ఖలీల్ అహ్మద్, ప్రసిద్ధ్ కృష్ణ, అశోక్ శర్మ, కార్తీక్ త్యాగి వంటి పేసర్లు రేసులో ఉన్నారు. వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్ ముందున్నాడు. ఈ జట్టుకు శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మొత్తంమీద కేవలం 15 మంది ఆటగాళ్లపైనే కాకుండా, 35 మందితో ఒక బలమైన సైన్యాన్ని సిద్ధం చేయడం ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు బీసీసీఐ పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతోంది.

## జపాన్‌లో 7.4 తీవ్రతతో భారీ భూకంపం

జపాన్: జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. ఉత్తర జపాన్‌లో రిక్టర్ స్కేలుపై 7.4 తీవ్రతతో భూప్రకంపనలు వచ్చాయి. దీనితో అధికారులు తీర ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. తీర ప్రాంతంలో మూడు మీటర్ల మేర అలలు ఎగిసిపడవచ్చని జపాన్ మెట్రోలాజికల్ ఏజెన్సీ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 4.54 గంటలకు ఉత్తర జపాన్‌లో సన్రికు ప్రాంతంలో భూకంపం సంభవించింది. సముద్రమట్టం నుంచి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. తీర ప్రాంత ప్రజలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు సురక్షిత ప్రాంతాల్లో, ఎత్తైన ప్రదేశాల్లోనే ఉండాలని అధికారులు పౌరులకు సూచించారు. జపాన్ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువగా భూకంపాలు సంభవించే దేశాల్లో ఒకటి. సాధారణంగా ప్రతి సంవత్సరం దాదాపు 1,500 వరకు భూకంపాలు సంభవిస్తాయి.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు విజయవంతంగా సైనస్ సర్జరీ

అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు శనివారం నాడు శస్త్రచికిత్స జరిగింది. శుక్రవారం అస్వస్థతకు గురవడంతో హైదరాబాద్, జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రిలో చేరిన ఆయనకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయనకు ముక్కుకు సంబంధించిన 'ఫంక్షనల్ ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ'ని విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, కోలుకుంటున్నారని వైద్య వర్గాలు తెలిపాయి. అయితే, వైద్యుల సూచన మేరకు పవన్ కల్యాణ్‌కు కనీసం 10 రోజుల పాటు పూర్తి విశ్రాంతి అవసరమని స్పష్టం చేశారు. పవన్ చాలా కాలంగా దీర్ఘకాలిక సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. మందులతో తగ్గకపోవడంతో వైద్యులు శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. ఎండోస్కోప్ ద్వారా నిర్వహించే ఈ సర్జరీలో సైనస్ మార్గాల్లో అడ్డంకులుగా ఉన్న పాలిప్స్‌ను, వాపును తొలగిస్తారు. భవిష్యత్తులో శ్వాస సంబంధిత ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఈ సర్జరీ దోహదపడుతుంది. సర్జరీ అనంతరం వారం రోజుల పాటు బరువులు ఎత్తడం, ముక్కును గట్టిగా చీదడం వంటివి చేయకూడదని వైద్యులు సూచించారు. గత కొన్నేళ్లుగా పవన్ సైనస్, ఆస్తమా, నడుం నొప్పితో పాటు తరచూ జ్వరాల బారిన పడుతున్నారు. రాజకీయాల్లోకి వచ్చాక పని ఒత్తిడి, దీక్షల కారణంగా ఆయన ఆరోగ్యంపై సరైన శ్రద్ధ పెట్టడం లేదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2018, 2024 సంవత్సరాల్లో తిరుమలకు నడకమార్గంలో వెళ్లినప్పుడు కూడా ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఇప్పుడు సర్జరీ జరిగిన నేపథ్యంలో ఆయన ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలని పార్టీ శ్రేణులు, అభిమానులు కోరుకుంటున్నారు.

## ఎమ్మెల్సీల ఫైల్‌పై ఉత్కంఠ.. గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

హైదరాబాద్: తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం వ్యవహారం మరోసారి వేడెక్కింది. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రొఫెసర్ కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌ల పేర్లను వెంటనే ఆమోదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కోరారు. మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డితో కలిసి ఆయన లోక్‌భవన్‌లో గవర్నర్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ నియామకంపై ప్రభుత్వం ఇంత పట్టుదలగా ఉండటానికి ప్రధాన కారణం అజారుద్దీన్ మంత్రి పదవి. గత ఏడాది అక్టోబర్ 31న మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన, రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఏప్రిల్ 30 లోపు చట్టసభ సభ్యుడు కావాల్సి ఉంది. గడువుకు కేవలం 10 రోజులే సమయం ఉండటంతో ఈ అంశం అత్యంత కీలకంగా మారింది. మంత్రివర్గం ఆమోదించి పంపిన ఈ ఫైల్ కొన్ని న్యాయపరమైన కారణాలతో గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలోనే శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ జనరల్ కూడా గవర్నర్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. అయితే, సోమవారం (ఏప్రిల్ 22) ఇదే అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. దీంతో కోర్టు తీర్పు వచ్చేవరకు గవర్నర్ వేచి చూస్తారా, లేక ముందే నిర్ణయం తీసుకుంటారా అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. ఒకవేళ గడువులోగా ఆమోదం లభించకపోతే, అజారుద్దీన్‌తో రాజీనామా చేయించి తిరిగి ప్రమాణ స్వీకారం చేయించే ప్రత్యామ్నాయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ భేటీలో రాజకీయ అంశాలతో పాటు, విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాల గురించి కూడా చర్చ జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని సీఎం గవర్నర్‌కు పరిచయం చేశారు.

## మరో 100 జన్మలెత్తినా అమరావతి పూర్తి కాదు అంబటి రాంబాబు

అమరావతి: రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు గడుస్తున్నా ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధాని లేకపోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే కారణమని అంబటి రాంబాబు విమర్శించారు. రాజధాని నిర్మాణం పేరుతో కేవలం అవినీతి, కమీషన్ల కోసమే అమరావతిని వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రం నిధులిచ్చినా శాశ్వత భవనాలు కట్టకుండా, తాత్కాలిక కట్టడాలతో కాలక్షేపం చేశారని మండిపడ్డారు. "అమరావతి అనేది ఎప్పటికీ పూర్తికాని ఒక అంతులేని కథ. ఈ జన్మలోనే కాదు, మరో 100 జన్మలెత్తినా అది పూర్తి కాదు" అంటూ అంబటి ఎద్దేవా చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు 'మూడు రాజధానుల' ద్వారా అభివృద్ధిని వికేంద్రీకరించాలని చూస్తే, చంద్రబాబు వ్యవస్థలను అడ్డం పెట్టుకుని అడ్డుకున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం అమరావతి అంశాన్ని నాన్చుతున్నారని దుయ్యబట్టారు.

## రెండు అఫిడవిట్‌లలో రూ.100 కోట్లకు పైగా తేడా!

తమిళనాడు: 2026 తమిళనాడు శాసనసభ ఎన్నికల కోసం తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ ప్రకటించిన ఆస్తులలో అవకతవకలు ఉన్నాయని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన మద్రాస్ హైకోర్టు ఆయనకు నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఎ. ధర్మాధికారి, జస్టిస్ జి. అరుల్ మురుగన్‌లతో కూడిన ధర్మాసనం, విజయ్‌కు, ఆదాయపు పన్ను డైరెక్టర్ జనరల్, భారత ఎన్నికల సంఘం, పెరంబూర్ మరియు తిరుచిరాపల్లి (తూర్పు) నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు నోటీసులు జారీ చేసింది. విజయ్ తిరుచ్చి, పెరంబూర్ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్నారు. విజయ్ రెండు నియోజకవర్గాల్లో సమర్పించిన అఫిడవిట్‌లలో తేడాలు ఉన్నాయంటూ చెన్నైకి చెందిన విఘ్నేష్ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పెరంబూర్‌లో సమర్పించిన అఫిడవిట్‌లో ఆస్తుల వివరాలను రూ.115 కోట్లుగా, తిరుచ్చిలో సమర్పించిన అఫిడవిట్‌లో రూ.220 కోట్లుగా పేర్కొన్నారని పేర్కొన్నారు. ఇంత తేడా ఎందుకు చూపించవలసి వచ్చిందో వివరించేలా ఎలాంటి అనుబంధ పత్రాన్ని విజయ్ ఇవ్వలేదని తెలిపారు.

## డీఎంకే నిర్ణయంతో దక్షిణాదికి తీరని నష్టం

అమరావతి: మహిళా రిజర్వేషన్ బిల్లు, డీ-లిమిటేషన్ బిల్లులను వ్యతిరేకించడం ద్వారా కాంగ్రెస్, డీఎంకే సహా ఇండియా కూటమి పార్టీలు మహిళలను ఓడించాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తమిళనాడులోని కోయంబత్తూరులో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మంచి ఉద్దేశంతో ఈ బిల్లులను తీసుకొస్తే, కేవలం సంకుచిత రాజకీయాల కోసం డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు వాటిని అడ్డుకున్నాయని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "మహిళా రిజర్వేషన్ల బిల్లును అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్, డీఎంకే పార్టీలు మహిళలకు తీరని ద్రోహం చేశాయి. ఈ బిల్లును ఎందుకు వ్యతిరేకించాల్సి వచ్చిందో డీఎంకే ప్రజలకు సమాధానం చెప్పాలి. ఈ నిర్ణయంతో ఇండియా కూటమి ఓడించింది ఎన్డీఏను కాదు, దేశంలోని మహిళలను. దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళల ఆకాంక్షలను ఈ పార్టీలు ఎందుకు గుర్తించడం లేదు?" అని ప్రశ్నించారు. మహిళల కోసం తాను చాలా కాలంగా పోరాడుతున్నానని, 2029 ఎన్నికల నాటికే ఈ రిజర్వేషన్లు అమలు కావాలని ప్రధాని మోదీ భావించారని గుర్తు చేశారు. డీ-లిమిటేషన్ బిల్లు ప్రాముఖ్యతను వివరిస్తూ.. "కేంద్రం ప్రతిపాదించిన ఈ బిల్లు వల్ల తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, తెలంగాణ, కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభలో సీట్లు గణనీయంగా పెరిగి, రాజకీయ ప్రాతినిధ్యం మెరుగయ్యేదని ఆయన వివరించారు. 50 శాతం సీట్లు పెరుగుతాయని స్పష్టంగా చెబుతుంటే డీఎంకే ఎందుకు అడ్డుకుంది? దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగాలని డీఎంకే కోరుకుంటోందా? డీఎంకే తీసుకున్న ఈ నిర్ణయం వల్ల మహిళలు, దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయాయి" అని చంద్రబాబు అన్నారు. 2027 సెన్సస్ ప్రకారం డీ-లిమిటేషన్ చేపడితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమిళనాడు ప్రభుత్వ పాలనపై కూడా ఆయన విమర్శలు చేశారు. ఒకప్పుడు ప్రగతిశీల రాష్ట్రంగా ఉన్న తమిళనాడు, ఇప్పుడు ఆర్థికంగా వెనుకబడిందని, రాష్ట్రంలో అనేక కుంభకోణాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. తాను సీఎంగా ఉన్నప్పుడు తమిళనాడుకు తాగునీరు అందించేందుకు తెలుగు గంగ ప్రాజెక్టును చేపట్టామని గుర్తుచేశారు. గంగా-కావేరీ నదుల అనుసంధానం జరిగితే దేశవ్యాప్తంగా నీటి కొరత తీరుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీతనంతో, పారదర్శక విధానాలతో పనిచేయాలని ఆయన హితవు పలికారు.

## ఇరుదేశాల సంబంధాలు బలోపేతం అయ్యే దిశగా పలు ఒప్పందాలు

మొదటి పేజి తరువాయి

దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటనలో భాగంగా భారతదేశానికి వచ్చారు. ఇరుదేశాల సంబంధాలు బలోపేతం అయ్యే దిశగా ప్రధాని మోదీ, లీ జే మ్యూంగ్ సమక్షంలో పలు అవగాహన ఒప్పందాలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, చిప్స్ నుంచి షిప్స్ వరకు, టాలెంట్ నుంచి సాంకేతిక వరకు, ఎంటర్‌టైన్మెంట్ నుంచి ఎనర్జీ వరకు ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపారు. వాణిజ్య ఒప్పందాల విలువ 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు చేర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు.

## చెన్నై సూపర్ 6... 20 పాయింట్ల ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేసిన స్టాలిన్

మొదటి పేజి తరువాయి

పట్టణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడంలో భాగంగా, చివరి మైలు కనెక్టివిటీ కోసం 1,000 కొత్త మినీ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు డీఎంకే హామీ ఇచ్చింది. ఈ బస్సులు వీధులను బస్టాప్‌లు, మెట్రో స్టేషన్లు, రైల్వే హబ్‌లతో కలుపుతాయి. దీనికి తోడు, ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రయాణ సమయాన్ని 25 శాతం వరకు తగ్గించేందుకు ఏఐ (ఏఐ) ఆధారిత ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను తీసుకొస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్టుల పూర్తికి స్పష్టమైన గడువులను నిర్దేశించారు. ఎన్నూర్ నుంచి పూంజేరి వరకు చెన్నై పెరిఫెరల్ రోడ్ ప్రాజెక్టుతో సహా పదికి పైగా ప్రధాన పథకాలను 2027 నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. మెట్రో రైలు విస్తరణ, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులను 2028 నాటికి, భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టులను 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2029 నాటికి ప్రపంచ స్థాయి రహదారి మౌలిక వసతులను కల్పిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్ ఆర్థిక వ్యవస్థను దృష్టిలో ఉంచుకుని, రూ.10,000 కోట్ల పెట్టుబడితో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఏఐ, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్ వంటి రంగాలపై దృష్టి సారించే ఈ కేంద్రం ద్వారా 20,000 అధిక వేతన ఉద్యోగాలను సృష్టిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు, వీధికుక్కల సమస్యకు శాస్త్రీయ పరిష్కారంగా, యానిమల్ బెర్త్ కంట్రోల్ కార్యక్రమాన్ని బలోపేతం చేస్తామని, వెటర్నరీ వైద్యులు, డాగ్ క్యాచర్ల సంఖ్యను మూడు రెట్లు పెంచుతామని తెలిపారు. వీటితో పాటు, మెట్రో వాటర్ కనెక్షన్లు లేని ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు, అన్ని నివాస ప్రాంతాల్లో హై-ఇంటెన్సిటీ వీధి దీపాలు వంటి హామీలను కూడా ఈ మేనిఫెస్టోలో పొందుపరిచారు.

## డీఎంకే పాలనలో ప్రజల మధ్య విద్వేషాలు రగిల్చారు

అమరావతి: మహిళా రిజర్వేషన్ బిల్లు, డిలిమిటేషన్ బిల్లును అడ్డుకుని డీఎంకే సహా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు చారిత్రక తప్పిదం చేశాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. వారి తప్పుడు నిర్ణయం వల్ల మహిళలకు, దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడులోని కోయంబత్తూరులో ఎన్డీఏ అభ్యర్థుల తరఫున అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన, స్థానిక వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులతో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎంకే, దాని మిత్రపక్షాల వైఖరిని తీవ్రంగా తప్పుపట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చట్టం తీసుకువస్తే.. డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ వంటి పార్టీలు దానిని వ్యతిరేకించాయని చంద్రబాబు మండిపడ్డారు. అదేవిధంగా, కేంద్రం ప్రతిపాదించిన డిలిమిటేషన్ బిల్లుతో దక్షిణ భారతదేశానికి సీట్లు పెరగవని అపోహ సృష్టించారని, వాస్తవానికి ఈ బిల్లుతో కనీసం 50 శాతం మేర సీట్లు పెరిగి దక్షిణాదికి మేలు జరిగేదని వివరించారు. "గడచిన 30 ఏళ్లుగా మహిళలు తమకు 33 శాతం రిజర్వేషన్ వస్తుందని ఎదురు చూస్తున్నారు. గతంలో దేవెగౌడ ప్రధానిగా ఉన్నప్పుడు ఈ బిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ అడ్డుకుంది. ఇప్పుడు మోదీ ప్రభుత్వం తెస్తే ఇండి కూటమి పార్టీలు అడ్డుకున్నాయి. మహిళలకు అదనంగా సీట్లు పెంచే ప్రయత్నాన్ని వ్యతిరేకించడం ద్వారా మహిళా సాధికారతను నిలిపేశారు. దీనిపై ఆ పార్టీలు మహిళలకు సమాధానం చెప్పాలి" అని చంద్రబాబు డిమాండ్ చేశారు.

డీఎంకే పాలనలో తమిళనాడు విధ్వంసం

గతంలో తమిళనాడు బలమైన ఆర్థిక వ్యవస్థగా ఉండేదని, కానీ డీఎంకే పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని చంద్రబాబు విమర్శించారు. "గడచిన ఐదేళ్లుగా చెన్నై అభివృద్ధి ఆగిపోయింది. తమిళనాడుకు అప్పులు పెరిగాయి, యువత డ్రగ్స్ బారిన పడుతున్నారు, నేరాల రేటు పెరిగిపోయింది. డీఎంకే పాలనలో తమిళ ప్రజల మధ్య విభేధాలు, విద్వేషాలను రగిల్చారు. కేంద్రం లక్షల కోట్ల రూపాయలు అందిస్తున్నా, వాటిని సద్వినియోగం చేసుకోవడంలో డీఎంకే విఫలమైంది" అని ఆరోపించారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం చారిత్రక అవసరమని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే అభివృద్ధి పరుగులు పెడుతోందని చంద్రబాబు ఉదహరించారు. "మేం ఐదేళ్లు అధికారంలో లేనప్పుడు రాష్ట్రాన్ని ఓ పార్టీ విధ్వంసం చేసింది. 2024లో డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి వచ్చాక, కేవలం 22 నెలల్లోనే అభివృద్ధిని పట్టాలెక్కించాం. దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయి. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్, క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ వంటివి కేంద్ర ప్రభుత్వ చేయూతతోనే సాధించగలుగుతున్నాం. సంస్కరణలతో ముందుకు వెళ్తేనే భవిష్యత్తు ఉంటుంది" అని స్పష్టం చేశారు.

తెలుగు గంగ నుంచి గోదావరి-కావేరి దాకా

తమిళనాడుతో తెలుగు వారికి ఉన్న అనుబంధాన్ని చంద్రబాబు గుర్తుచేశారు. ఎన్టీఆర్ హయాంలోనే తెలుగు గంగ ద్వారా చెన్నైకి నీరిచ్చామని, ఇప్పుడు నదుల అనుసంధానం ద్వారా గోదావరి నీళ్లను తమిళనాడుకు ఇవ్వవచ్చని భరోసా ఇచ్చారు. "గంగ-కావేరి నదుల అనుసంధానం జరగాలి. ప్రధాని మోదీ ఆ దిశగా కృషి చేస్తున్నారు. గోదావరి-కావేరి నదులు అనుసంధానమైతే తమిళనాడు నీటి కష్టాలు తీరుతాయి. దేశానికి నీటి భద్రత వస్తే అదే శ్రీరామరక్ష" అని అన్నారు. ఎన్టీఆర్-ఎంజీఆర్ మధ్య ఉన్న స్నేహాన్ని, తన వివాహం చెన్నైలోనే జరగడాన్ని కూడా చంద్రబాబు ప్రస్తావించారు.

ద్రవిడ సంస్కృతి.. తమిళ సోదరుల స్ఫూర్తి

తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలది ద్రవిడ సంస్కృతేనని చంద్రబాబు అన్నారు. అత్యంత ప్రాచీన భాష అయిన తమిళాన్ని, తమ తల్లి భాషను తమిళులు ప్రేమించినంతగా ఎవరూ ప్రేమించలేరని కొనియాడారు. "క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడే మనస్తత్వమే తమిళ సోదరుల విజయ రహస్యం. సుబ్రమణ్య భారతి, కణ్ణగి, తిరువళ్లువర్ లాంటి ఎందరో మహానుభావులు ఈ గడ్డ నుంచే వచ్చారు. మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడటానికే కుప్పంలో ద్రవిడ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం" అని తెలిపారు. జయలలిత స్థాపించిన ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని గెలిపించి అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, తమిళనాడు బీజేపీ చీఫ్ నయనార్ నాగేంద్రన్, కోయంబత్తూరు నార్త్ అభ్యర్థి వానతి శ్రీనివాసన్, సౌత్ అభ్యర్థి అమ్మన్ కే. అర్జున్ సహా పలువురు ఎన్డీఏ అభ్యర్థులు పాల్గొన్నారు.

## మోదీ ఝూల్‌ముఢీ.. .. ఝార్ఖండ్ సీఎం హెలికాప్టర్‌కు ల్యాండింగ్ బంద్!

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ఎన్నికల ప్రచారంలో ఓ చిన్నపాటి స్నాక్ బ్రేక్ పెద్ద రాజకీయ దుమారానికి దారితీసింది. ప్రధాని నరేంద్ర మోదీ రోడ్డు పక్కన 'ఝాల్‌ముఢీ' తినడం కోసం తన పర్యటనను పొడిగించారని, ఆ కారణంగానే ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ హెలికాప్టర్‌కు ల్యాండింగ్ అనుమతి నిరాకరించారని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) తీవ్రంగా ఆరోపించింది. ఆదివారం ఝార్గ్రామ్‌లో ఓ బహిరంగ సభ ముగించుకున్న ప్రధాని మోదీ తన కాన్వాయ్‌ను ఆపి మరీ రోడ్డు పక్కన ఉన్న బండి వద్ద ఝాల్‌ముఢీ (మురమురాల మిశ్రమం) రుచి చూశారు. ఓ సాధారణ వ్యక్తిలా వ్యాపారితో ముచ్చటిస్తూ "ఉల్లిపాయలు వేస్తారా?" అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తన జేబులో నుంచి డబ్బులు తీసి చెల్లించడం అక్కడున్న వారిని ఆశ్చర్యపరిచింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. అయితే, ఈ ఘటనపై టీఎంసీ తీవ్రస్థాయిలో మండిపడింది. కేవలం ఫోటోషూట్ల కోసమే ప్రధాని తన పర్యటనను అనవసరంగా పొడిగించారని, దానివల్లే ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, ఆయన భార్య ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌కు ల్యాండింగ్ క్లియరెన్స్ లభించలేదని ఆరోపించింది. "ఆదివాసీ నాయకులను గంటల తరబడి వేచి చూసేలా చేసి, చివరికి వారిని రాంచీకి తిప్పి పంపారు. ఇది ముమ్మాటికీ ఆదివాసీ వ్యతిరేక చర్య" అని టీఎంసీ తమ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ వివాదం కొనసాగుతుండగానే, ప్రధాని మోదీ టీఎంసీపై తన విమర్శల దాడిని మరింత తీవ్రతరం చేశారు. మేదినీపూర్‌లో జరిగిన ర్యాలీలో మాట్లాడుతూ... "గత 15 ఏళ్లలో తృణమూల్ ప్రభుత్వం లూటీ చేయడంలో పీహెచ్‌డీ చేసింది. మమతా బెనర్జీ సర్కార్ కేవలం చొరబాటుదారుల ప్రయోజనాల కోసమే పనిచేస్తోంది" అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రైతులు, యువతను విస్మరించి అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.

## ఎక్కడ వందశాతం రుణమాఫీ అయినా రాజీనామా చేస్తా

, ఖమ్మం: "ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి-నల్లమల సాగర్ ప్రాజెక్టుకు నది జలాలను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుంటే.. అక్కడికి నీళ్లు వెళ్లాలనే ఉద్దేశంతోనే సీఎం రేవంత్‌రెడ్డి సమ్మక్క సాగర్‌కు అనుమతులు తీసుకురావడం లేదు. మేడిగడ్డ, సీతారామ ప్రాజెక్టులను పక్కనబెట్టారు"అని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. గోదావరి నీళ్లను ఏపీకి మళ్లించే కుట్రలో భాగంగానే ఇటీవల కేంద్రమంత్రి ఇంటికి అల్పాహారానికి వెళ్లారని, తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉండి ఆంధ్రాకు కొమ్ముకాస్తున్నారన్నారు. నిజాయతీ ఉంటే పెండింగ్ ప్రాజెక్టుల పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావు సొంత జిల్లాలోనే మక్కలు, వడ్లు కొనే దిక్కు లేదని, జిల్లాలో ముగ్గురు మంత్రులుండి ఏం లాభమని ప్రశ్నించారు.

రుణమాఫీ మొత్తం చేశామని అసెంబ్లీలో మంత్రి తుమ్మల చెప్పారని, ఆయన నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలంలో ఏ ఊరికైనా వస్తానని.. లేకుంటే సిద్దిపేటకు రావాలని, ఎక్కడ వందశాతం రుణమాఫీ అయినా తాను రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. లేని పక్షంలో ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులకు కమీషన్లపై ఉన్న ధ్యాస ప్రజలపై లేదన్నారు. ముగ్గురు మంత్రులు ఒకే వేదికపై కూర్చొని అభివృద్ధి, రైతు సమస్యలపై చర్చించడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎక్కువగా మొక్కజొన్న సాగయ్యే ఉప ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే మక్కలు కొనడం లేదన్నారు. ఓ మంత్రి అనుచరులు భద్రాచలంలో గిరిజనుల నోళ్లుకొట్టి ఇసుక మాఫియా చేస్తూ రూ.వంద కోట్ల ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని, ఇక్కడ దోచుకొని ఢిల్లీలో కప్పం కడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎసైన్డ్ భూములు, 50 వేల ఎకరాల ఎస్సీ, ఎస్టీల భూములను కబ్జా పెట్టారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ముదిరాజ్, వైశ్య, యాదవ కార్పొరేషన్లకు నిధులు కేటాయించడం లేదన్నారు. కేసీఆర్ హయాంలో కరోనా కాలంలోనూ రైతుబంధు ఇచ్చారని, కాంగ్రెస్ వచ్చినప్పటి నుంచి రూ.20 వేల కోట్లు ఎగ్గొట్టారని ఆరోపించారు. వెలుగుమట్లలో 800 పేదల ఇళ్లు కూల్చి 300 మందికి పట్టాలిచ్చారని, వారిలో సగం మంది కాంగ్రెస్ కార్యకర్తలే ఉన్నారన్నారు. కేసీఆర్ జర్నలిస్టులకు రూ.100 కోట్లతో సంక్షేమ నిధి కేటాయించి..ప్రెస్ అకాడమీ భవనం కడితే, కాంగ్రెస్ కనీసం అక్రిడిటేషన్ కార్డు ఇవ్వడంలేదన్నారు.

## ఇరాన్ దెబ్బకు అమెరికా ఆయుధాలు తుస్!

ఢిల్లీ: గల్ఫ్ దేశాలకు రక్షణగా నిలుస్తాయని భావించిన అమెరికా అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థలు ఇరాన్ దాడుల ముందు ఘోరంగా విఫలమయ్యాయి. సుమారు 12 లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి సమకూర్చుకున్న ఈ రక్షణ కవచం, ఇరాన్ క్షిపణుల వర్షం ముందు నిలవలేకపోయింది. ఈ వైఫల్యం గల్ఫ్ దేశాల్లో తీవ్ర ఆందోళనకు కారణమైంది. అమెరికాకు చెందిన లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ తయారుచేసిన థాడ్ (ఒనాూాణ), పేట్రియాట్ ప్యాక్-3 వంటి శక్తివంతమైన వ్యవస్థలు ఇరాన్ దాడిని నిలువరించలేకపోయాయి. సౌదీ అరేబియా, జోర్డాన్, యూఏఈలోని కీలక ఎయిర్‌బేస్‌లలో ఉన్న థాడ్ రాడార్లు ధ్వంసమైనట్లు ఉపగ్రహ చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. రక్షణ వ్యవస్థకు 'కళ్లు'గా భావించే ఈ రాడార్లు దెబ్బతినడంతో మొత్తం వ్యవస్థ కుప్పకూలింది. ఒకేసారి 400కి పైగా బాలిస్టిక్ క్షిపణులు, 1,000కి పైగా డ్రోన్లతో ఇరాన్ భారీ స్థాయిలో దాడికి పాల్పడింది. ఇంత పెద్ద సంఖ్యలో వస్తున్న క్షిపణులను అడ్డుకోవడం అమెరికా వ్యవస్థల వల్ల కాలేదు. ఇరాన్ ప్రయోగించిన ఒక్కో డ్రోన్ ఖరీదు కేవలం 20 వేల డాలర్లు కాగా, దానిని కూల్చేందుకు వాడే అమెరికా క్షిపణి విలువ మిలియన్ల డాలర్లలో ఉంటుంది. ఈ వ్యూహాత్మక వ్యత్యాసం కూడా అమెరికా రక్షణ వ్యవస్థలోని లోపాలను బయటపెట్టింది. దీంతో, అమెరికా ఆయుధాలపై పూర్తి నమ్మకంతో ఉన్న సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ వంటి గల్ఫ్ దేశాలు ఇప్పుడు తీవ్ర ఆందోళన చెందుతున్నాయి. భారీగా ఖర్చు చేసినా కీలక సమయంలో ఆయుధాలు పనిచేయకపోవడంతో, అమెరికా ఆయుధాల విశ్వసనీయతపై తీవ్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

## దక్షిణాదిపై జనసేన ఫోకస్.. కేరళలో పార్టీ విస్తరణకు తొలి అడుగు

అమరావతి: ఏపీలో అధికారంలో భాగస్వామి అయిన జనసేన పార్టీ, ఇప్పుడు రాష్ట్ర సరిహద్దులు దాటి విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాలపై దృష్టి సారించింది. తొలి అడుగుగా కేరళలో పార్టీని బలోపేతం చేసేందుకు జనసేన నాయకత్వం నడుం బిగించింది. పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ కేరళ రాజధాని తిరువనంతపురంలో పర్యటించారు. స్థానిక నేతల అభ్యర్థన మేరకు తిరువనంతపురంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేరళలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశం అనంతరం నాగబాబు, తాళ్లూరి రామ్ సమక్షంలో కేరళకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నుంచి సుమారు 200 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు జనసేనలో చేరారు. కాంగ్రెస్, రాష్ట్రీయ లోక్ దళ్, ఆల్ ఇండియా ముస్లిం లీగ్, నేషనల్ లేబర్ పార్టీ, హిందుస్థాన్ అవామీ మోర్చా వంటి పార్టీల నుంచి వచ్చిన వారికి కండువాలు కప్పి నాగబాబు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగబాబు మాట్లాడుతూ.. దశాబ్దకాలం పాటు ప్రజాక్షేత్రంలో పోరాడి ఏపీలో అధికారంలోకి వచ్చామని, ఇక్కడి అభివృద్ధి, పాలన చూసి ఇతర రాష్ట్రాల వారు తమ ప్రాంతాల్లో జనసేనను విస్తరించాలనుకోవడం శుభపరిణామమని అన్నారు. ప్రాంతం, భాష వేరైనా జనసేన సిద్ధాంతాలు ఒక్కటేనని, అయితే స్థానిక అంశాలు, సమస్యలకు అనుగుణంగా పార్టీ విధానాలు ఉంటాయని స్పష్టం చేశారు. జనసేన ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ మాట్లాడుతూ.. పవన్ కల్యాణ్ భావజాలం భాషలకు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలను ఆకట్టుకుంటోందని తెలిపారు. దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి పార్టీ విస్తరణ కోసం అభ్యర్థనలు వస్తున్నాయని, పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు భవిష్యత్తులో అన్ని రాష్ట్రాల్లో పర్యటించి జనసేనను విస్తరించే ప్రయత్నాలు చేస్తామని వివరించారు.

## ఈ నెల 29న టీడీపీ నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకరణ

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో పనిచేస్తోందని, ఈ వాస్తవాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, ప్రత్యర్థులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమం, అభివృద్ధి, ప్రభుత్వ సేవల విషయంలో తాము అనుసరిస్తున్న పారదర్శక విధానాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నేతలపై ఉందని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న పార్టీ ముఖ్య నేతలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తాజా రాజకీయ పరిణామాలపై సమీక్షించారు. రాష్ట్రం ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ, వాటిని ఒక్కొక్కటిగా అధిగమిస్తూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ముందుకెళుతున్నామని చంద్రబాబు వివరించారు. ఈ కష్టాన్ని, ప్రభుత్వం పడుతున్న శ్రమను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. ప్రభుత్వంపైనా, కూటమి పార్టీలపైనా కొందరు పనిగట్టుకుని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, వివిధ మార్గాల ద్వారా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే ప్రయత్నం చేస్తున్నారని, ఈ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని స్పష్టం చేశారు. "ప్రజలకు వాస్తవాలు తెలిస్తే వారే విశ్లేషించుకుంటారు. పరిపాలనలో ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని వారికి వివరిస్తే, ప్రత్యర్థుల కుట్రలను తిప్పికొట్టేలా ప్రజలే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారతారు" అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల్లో నాటి ప్రభుత్వం ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా, ప్రజలు వాస్తవాలను గ్రహించి కూటమికి అద్భుతమైన విజయాన్ని అందించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వాస్తవాలను ప్రజలకు తెలియజేయడమే మన ప్రధాన బాధ్యత అని ఆయన అన్నారు. పార్టీలో నేతలకు, కార్యకర్తలకు మధ్య భావోద్వేగ బంధాన్ని బలోపేతం చేసేందుకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు, 'కాఫీ కబుర్లు' వంటి కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తరగతుల ద్వారా పార్టీ సిద్ధాంతాలను వివరించడంతో పాటు, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకునే అవకాశం కలుగుతోందని తెలిపారు. పార్టీ కార్యకర్తల కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, వారి విద్య, వైద్యం, ఉపాధి కోసం 'ఎథిక్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్' అనే వ్యవస్థను సమగ్రంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. ఈ నెల 29వ తేదీన పార్టీ నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించనుందని, దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయని నేతలు ముఖ్యమంత్రికి తెలియజేశారు. అలాగే, త్వరలో జరగనున్న మహానాడు నిర్వహణ కమిటీల ఏర్పాటుపైనా కసరత్తు చేస్తున్నట్టు సీఎంకు వివరించారు.

# కలెక్టరేట్ లో సెంట్రల్ రికార్డ్ రూమ్ ప్రారంభం

**జిల్లా కలెక్టర్ అంకిత్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20,( నేటి శుభోదయ),జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'సెంట్రల్ రికార్డ్ రూమ్'ను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయ మునకు చెందిన పాత రికార్డులను ఒకే చోట భద్రపరచడం, రికార్డుల ప్రక్షాళన చేయడం, అలాగే డిజిటలైజేషన్ ద్వారా రికార్డులను సులభంగా గుర్తించి వినియోగించుకునేలా ఆధునిక సదుపాయాలను ఈ కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సెంట్రల్ రికార్డ్ రూమ్ ఏర్పాటు యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడం, అవసరమైన పత్రాలను వేగంగా అందుబాటులోకి తేవడం, పాత రికార్డుల భద్రతను నిర్ధారించడం మరియు డిజిటల్ విధానాల ద్వారా పారదర్శకతను పెంపొందించడం అని కలెక్టర్ తెలిపారు.



రికార్డుల డిజిటలైజేషన్ వల్ల సమయం, శ్రమ ఆదా కావడంతో పాటు, భవిష్యత్‌లో ఈ-ఆఫీస్ విధానాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, కలెక్టరేట్ సూపర్డెంట్లు, ఎలక్షన్ సూపర్డెంట్ రంగ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ హైదరాబాద్ నొబుకవా జిల్లాస్థాయి కరాటే పోటీలకు ఎలేట్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆతిధ్యం:కోచ్ ప్రసాద్




రాజేంద్రనగర్,ఏప్రిల్20(నేటిశుభొదయ):మణికొండలో జరిగిన 10వ హైదరాబాద్ నొబుకవా జిల్లాస్థాయి కరాటే పోటీలకు ఎలేట్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆతిధ్యం ఇచ్చారు.వివిధ ప్రాంతాల్లోనుండి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొనగా.ఈ పోటీలను సానియా కరీమీ (వైస్ ఛైర్పర్సన్)పోటీలను ప్రారంబించారు,అనంతరం పోటీల్లో గెలుపొందిన పిల్లలికి బహుమతులు ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియ చేశారు.ఓవరాల్ ఛాంపియన్షిప్ నీ ఎలేట్ ఇంటర్నేషనల్ స్కూల్ దక్కించుకుందన్నారు.విజయవంతగా పోటీలను నిర్వహించిన కోచ్ ప్రసాద్ ను అభినందించారు.




## పనులు నాణ్యతతో నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**- ఖమ్మం 44వ డివిజన్ లో 1.5 కోట్లతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



ఖమ్మం, నేటి శుభోదయ ::: నగర అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్‌లో కోటి 50 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 44వ డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం చేకూరేలా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు నిర్ణీత కాలంలో పూర్తయ్యేలా కాంట్రాక్టర్లు కట్టుబడి ఉండాలని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పనులను పర్యవేక్షిస్తూ నాణ్యత కాపాడాలని సూచించారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పూనుకొల్లు నీరజ, కమీషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## 99 డేస్ ఆఫ్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో అవగాహన సమావేశం నివేదిక



రాజేంద్రనగర్,ఏప్రిల్ 20(నేటి శుభోదయ):"99 డేస్ ఆఫ్ యాక్షన్ ప్లాన్" కార్యక్రమంలో భాగంగా "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కింద యుసిడి కార్యకలాపాలపై,ప్రభుత్వ పథకాలపై అవగాహన సమావేశం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం కిస్మత్‌పూర్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించబడిందన్నారు.ఈ సమావేశానికి వివిధ కార్పొరేషన్ల నుండి మైనారిటీ,ఎస్సీ,ఎస్టీ,బీసీ కార్పొరేషన్ల సిబ్బంది హాజరై తమ తమ విభాగాల్లో అమలవుతున్న పథకాలపై సంక్షిప్తంగా వివరించారు.ఈ సమావేశంలో ముఖ్యంగా క్రింది ప్రభుత్వ పథకాల గురించి వివరించారు.ఇందిరా మహిళా శక్తి పథకం,ఫ్రీ బస్ పథకం,గృహలక్ష్మీ పథకం,గృహజ్యోతి పథకం,ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు.ఈ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరవేసి,వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యుసిడి సిబ్బంది,అంగన్వాడీ వర్కర్లు,ఆశా వర్కర్లు,స్థానిక మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో ఘనంగా 'రెజొనెన్స్ కే.జి. వర్సిటి గ్రాడ్యుయేషన' వేడుకలు

**ముఖ్య అతిధి యురాలజిస్టి డాక్టర్ జి.రాఘవేంద్ర**

**ఖమ్మం, చేతుల మీదుగా విద్యార్థులకు స్నాతకోత్సవ పట్టాలు**

ఖమ్మం, నేటి శుభోదయ :::ఖమ్మం నగరంలో గల శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్య అతిధిగా డాక్టర్ జి.రాఘవేంద్ర, యురాలిజిస్టు ఖమ్మం, స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు, కొండా కష్ణవేణి లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి గ్రాడ్యూషన్-డే ను ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ కే.జి. విద్యార్థులు స్నాతకోత్సవ వేషాధారణలో వేదికపై వారు హుషారుగా పట్టాలు అందుకున్నారు. కిండర్ గ్రాడ్యుయేట్స్ ఆట, పాటలతో ప్రాంగణం అంతా పండుగను తలపించేలా అందరిని ఆనంద పరిచారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్ జి.రాఘవేంద్ర, యురాలిజిస్టి ఖమ్మం మాట్లాడుతూ కె.జి. విద్యార్థులలో ఈ గ్రాడ్యుయేషన్ నూతన ఉత్సాహం కలిగిస్తుంది. నర్సరీ, ఎల్.కే.జి, యు.కే.జి. తరగతులను పూర్తి చేసుకొని మొదటి తరగతిలో అడుగు పెట్టబోతున్న కే.జి. విద్యార్థులందరికి మనస్పూర్తిగా అభినందనలు, ఆశీస్సులు తెలియజేస్తూ విద్యార్థులు వేసవి సెలవులలో అమ్మమ్మ, నానమ్మ ఇండ్లకు, బంధువుల ఇండ్లకు వెళ్తూ అందరితో కలిసిమెలిసి ఉండడం వలన మంచి విలువలు, అలవాట్లు, మానవ సంబంధాలు పెరుగుతాయని తెలియజేసి యూనివర్సిటి స్థాయిలో డిగ్రీ పూర్తి చేసుకునే విద్యార్థులకు డిగ్రి పట్టా ఇస్తున్నట్లుగా కే.జి.గ్రాడ్యుయేషన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మరువలేని తీపి జ్ఞాపకంగా, ప్రోత్సాహన్ని కలిగిస్తున్న స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ యాజమాన్యానికి




అభినందనలు తెలియజేశారు. డైరెక్టర్ కె.శ్రీధర్ రావు మాట్లాడుతూ తల్లిదండ్రులే పిల్లలకు మొదటి ఉపాధ్యాయులు అని, వారు తమ పిల్లల కోసం ప్రతిరోజు కొంత సమయాన్ని కెటాయించాలని, పిల్లలు అడిగే వివిధ ప్రశ్నలకు మనం ఎంతో ఓపికగా సమాధానం చెప్పాలని కోరారు. దానివలన చిన్నారులలో మానసిక ఉల్లాసం పెరిగి చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుంటారంటూ తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్యం నుండే వారి పనులు వారు చేసుకునేలా సూచించడం వలన వారిలో శ్రమైక జీవన సౌందర్యాన్ని తెలుసుకోగలగడంతో పాటు భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దబడుతారు. నర్సరీ నుండి 10వ తరగతి వరకు అందరి విద్యార్థుల మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నామంటూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా ప్రణాళికలతో కూడిన భోదన చేస్తూన్నమంటూ వేసవి సెలవులలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ విద్యార్థులకు అభినందలను, ఆశీస్సులను అందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ ఇటువంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించడం వలన చిన్నారులకు స్కూల్‌పై, చదువుపై ఆసక్తి కలిగి ఉత్సాహంగా, ఆనందంగా స్కూలుకు వస్తారంటూ వివిధ వేషాధారణలతో వచ్చిన చిన్నారులను ఆశీర్వదిస్తూ ఉపాధ్యాయులను, సహకరించిన తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేసారు.



# పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనం పై ప్రత్యేక దృష్టి

**జిల్లా కలెక్టర్ అంకిత్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20, (నేటి శుభోదయ), ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా మొదటి రోజు జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం టేకులపల్లి మండలం లోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను సందర్శించి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం విధానాన్ని కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. వంటగది పరిస్థితులు, వంట తయారీ ప్రక్రియను తనిఖీ చేసి, విద్యార్థులకు అందించే భోజనం శుభ్రంగా, రుచికరంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వంటకు ఉపయోగించే సరుకుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ్యం పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని అన్నారు .ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న ఆర్వో ప్లాంట్‌ను పరిశీలించిన కలెక్టర్, అది ఎప్పుడు ఏర్పాటు చేశారో, గత రెండు సంవత్సరాలుగా ఎందుకు వినియోగంలో లేదో సంబంధిత అధికారులను ప్రశ్నించారు. దీనికి అధికారులు పాఠశాలలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా సమస్య ఉండటంతో ప్లాంట్‌ను ఉపయోగించ లేకపోతున్నామని వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, తక్షణమే



త్రీఫేస్ కరెంట్ సమస్యను పరిష్కరించి ఆర్వో ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.అనంతరం టేకులపల్లి మండలం నంద్యా తండాలోని ఏకలవ్య పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న సదుపాయాలు, మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించి రోజువారీ శుభ్రత నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రమైన వాతావరణం అత్యంత అవసరమని , పాఠశాలలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగు పరచాలని, సంబంధిత సిబ్బంది క్రమం తప్పకుండా శుభ్రత పనులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం డైనింగ్ హాల్‌ను పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారో లేదో తనిఖీ చేసి, నిర్దేశిత మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థులకు వండుతున్న ఆహార పదార్థాలను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు.స్టోర్ రూమ్‌లో ఉంచిన కూరగాయలను పరిశీలించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తాజా కూరగాయల ను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. కూరగాయలను నేలపై ఉంచడంపై వార్డెన్‌ను ప్రశ్నించి, వెంటనే ర్యాక్‌లు ఏర్పాటు చేసి శుభ్రంగా నిల్వ చేయాలని సూచించారు.విద్యార్థులకు ఎల్లప్పుడూ నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడంతో పాటు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్, తాసిల్దార్ వీరభద్రం, ప్రిన్సిపల్ రవీంద్ర, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి చిన్నారి ఆర్థిక సహాయం



ఖమ్మం, నేటి శుభోదయ : శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికిచిన్నారి అక్కి బెన్సిక తనకు దాచుకున్న పాకెట్ మనీ నుంచిసుమారు రూ 775/-లను సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేసింది.ఈ చిన్న వయసులోనే సేవాభావాన్ని చూపించిన అక్కి బెన్సికనుఆలయ చైర్మన్, 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు కమిటీ సభ్యులు హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు.

## మొక్కజొన్న రైతులను ఇబ్బందులు పెడితే ఊరుకునేది లేదు

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్**

ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేసి ఎగుమతి దిగుమతుల పేరుతో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపాటి రమేష్ పేర్కొన్నారు. సోమవారం వైరాలో జరిగిన రైతు సంఘ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా దొండపాటి రమేష్ మాట్లాడుతూ ఎకరానికి 60 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటను ప్రభుత్వ మద్దతు ధర కి అమ్ముకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. మొక్కజొన్న రైతులు పడాల్సిన పరిస్థితి ఏర్పడటం చాలా దురదృష్టకరమని వారి ఆవేదన వ్యక్తం చేశారు.

ఖమ్మం జిల్లాలో విస్తారణంగా మొక్కజొన్న సాగు చేసిన విషయం అధికారులకు తెలుసు అయినా ముందస్తు ప్రణాళిక బద్ధంగా మొక్కజొన్న కొనుగోలు విషయం లో జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మొక్కజొన్న పంటకు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కావాల్సిన ధాన్యం బస్తాలు ట్రాన్స్పోర్ట్ సౌకర్యంలో ఎగుమతులు దిగుమతులు సక్రమంగా నిర్వహించుకోవడం వల్ల మొక్కజొన్న ధాన్యం రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు. తక్షణమే రైతుల దగ్గర నుండి మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్య తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# గర్భిణీ స్త్రీల కోసం ఉచిత నేచురల్ డెలివరీ యోగా తరగతులు ఆదర్శ హాస్పిటల్ సేవా కార్యక్రమం ఘన ప్రారంభం

**ప్రారంభించిన ముఖ్య అతిధి తెలంగాణ బీజేపీ రాష్ట్ర డాక్టర్ సెల్ కన్వీనర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి సహజ ప్రసవం ను ప్రోత్సహిస్తున్న ఆదర్శ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ స్వప్న యోగా శిక్షణ ఇచ్చిన ట్రైనర్ హేమలత పాల్గొన్నావారు కరాటే మాస్టర్ స్వాతి**

వికారాబాద్ 20ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ పట్టణంలో సమాజ ఆరోగ్యాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా ఆదర్శ హాస్పిటల్ మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండి సహజ ప్రసవం సులభంగా జరిగేలా చేయాలనే లక్ష్యంతో ఉచిత నేచురల్ డెలివరీ యోగా తరగతులను ప్రారంభించడం విశేషంగా నిలిచింది. నేటి కాలంలో సిజేరియన్ ప్రసవాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సహజ ప్రసవాన్ని ప్రోత్సహిస్తూ ఉచిత యోగా తరగతులను అందించడం సమాజంలో చర్చనీయాంశంగా మారింది.ఈ సేవా కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ తెలంగాణ డాక్టర్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ప్రారంభించి హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం కేవలం కుటుంబానికే కాదు, సమాజానికి కూడా ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ తరహా కార్యక్రమాలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఉన్న గర్భిణీలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమానికి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ మరియు డాక్టర్ స్వప్న ముందుండి ఏర్పాట్లు చేశారు. గర్భధారణ సమయంలో శారీరక, మానసిక ఆరోగ్యం అత్యంత కీలకమని వారు వివరించారు. యోగా సాధన ద్వారా గర్భిణీలు శరీరాన్ని బలంగా ఉంచుకోవడంతో పాటు




మానసిక ప్రశాంతతను పొందగలరని చెప్పారు. ప్రసవ సమయంలో ఎదురయ్యే భయం, ఒత్తిడిని తగ్గించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ప్రస్తుతం అనేక ఆసుపత్రులు శస్త్రచికిత్సల వైపు మొగ్గు చూపుతున్న సమయంలో సహజ ప్రసవాన్ని ప్రోత్సహిస్తూ ఉచితంగా యోగా తరగతులు నిర్వహించడం ఆదర్శ హాస్పిటల్ సేవాభావాన్ని చాటుతోంది. "గర్భిణీలకు ఆరోగ్యకరమైన సేవలు అందించడం మా బాధ్యతగా భావిస్తున్నాం. ఫీజులు పెరుగుతున్న ఈ కాలంలో ఉచితంగా ఆరోగ్య సేవలను అందించడం ద్వారా సమాజానికి మా వంతు సేవ అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం" అని నిర్వాహకులు తెలిపారు.యోగా తరగతుల ద్వారా గర్భిణీలు శారీరకంగా బలంగా, మానసికంగా ధైర్యంగా మారడమే కాకుండా శ్వాసాభ్యాసాలు, శరీర సమతుల్యత, మానసిక స్థైర్యం పెంపొందించుకోవచ్చు. ప్రసవ సమయంలో సహజంగా ఎదురయ్యే నొప్పులను తట్టుకునే శక్తి పెరుగుతుందని వైద్యులు తెలిపారు. ఈ తరగతులు గర్భిణీలకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చేలా రూపొందించబడ్డాయి.ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్ హేమలత, కరాటే మాస్టర్ స్వాతి, హాస్పిటల్ సిబ్బంది మరియు పలువురు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగి విజయవంతమైంది. పాల్గొన్న గర్భిణీలు ఇలాంటి అవకాశాన్ని అందించినందుకు హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.సమాజ ఆరోగ్యం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని స్థానిక ప్రజలు అభిప్రాయపడ్డారు. గర్భిణీలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్యకరమైన ప్రసవానికి సిద్ధం కావాలని హాస్పిటల్ యాజమాన్యం పిలుపునిచ్చింది. భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహించాలని సంకల్పించిన ఆదర్శ హాస్పిటల్, సమాజ సేవలో ముందుండాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఇలాంటి కార్యక్రమాలు గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై అవగాహన పెంచడంతో పాటు సహజ ప్రసవంపై విశ్వాసాన్ని పెంచే దిశగా కీలక పాత్ర పోషిస్తాయని నమ్మకం వ్యక్తమవుతోంది. సమాజంలో ఆరోగ్యకరమైన తల్లులు, ఆరోగ్యవంతమైన శిశువులు పెరిగేలా ఈ కార్యక్రమం మార్గదర్శకంగా నిలవనుంది.





# అడవిలో గణతంత్రం

## మావోయిస్టు బలప్రయోగాన్ని ప్రజాస్వామ్యం ఎలా భర్తీ చేయడం ప్రారంభించింది

హైదరాబాద్ , నేటి శుభోదయ ::: విప్లవాలు కేవలం ఆయుధాలు తీసుకుని మాత్రమే జీవించవు, అవి ప్రజల ఎంపికను నియంత్రించడం ద్వారా కూడా కొనసాగుతాయి. ఇది భాగాలుగా భారతదేశంలో ఎడమ వైపు ఉగ్రవాదం ( ఎల్ డబ్ల్యూ ఈ ) యొక్క ప్రధాన రాజకీయ వాస్తవం. మావోయిస్టులు కేవలం రాష్ట్రంపై దాడి చేసినట్లే కాదు, పౌర జీవనాన్ని పునర్వ్యవస్థీకరించడం ద్వారా, ఓటు కింద కాకుండా గన్ను ముందుగా ఎదుర్కోవాలని పౌరులను నియంత్రించారు. పంచాయతీ సభ్యులు భయంకరమయ్యారు, రోడ్లను నిరోధించారు, ఓటింగ్ కేంద్రాలు అత్యధిక రక్షణ అవసరం కలిగాయి, కొన్ని ప్రాంతాల్లో ఎన్నికలు బాయకాట్ పిలుపులు, ఐఈడీ ప్రమాదాలు, హత్యల భయంతో జరిగినవి. ఎల్ డబ్ల్యూ ఈ ప్రభావిత ప్రాంతాల్లో ఇటీవల జరిగిన మార్పుల ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలంటే, కొన్నిసార్లు ఎంతమంది మావోయిస్టులు మరణించారో లేదా ఎన్ని క్యాంపులు ఏర్పాటయినాయో దృష్టిలో పెట్టుకోవాలి. లోతైన మార్పు ఏమిటంటే, ప్రజాస్వామ్య ప్రక్రియ, అసమానంగా అయినా, ఒక్కప్పుడు ఉగ్రవాద భీతి రాజకీయాల పరిమితులను నిర్ణయించిన ప్రాంతాల్లో మళ్లీ ప్రవేశించడం ప్రారంభమైంది. ఇది ముఖ్యమైనది, ఎందుకంటే భారతదేశంలో మావోయిస్టుల ప్రాజెక్ట్ కేవలం సైనిక చర్యతో సంబంధం కలిగి ఉండేది కాదు. అది ప్రతికూలంగా రాజ్యాంగానికి సంబంధించినది కూడా. దీని వ్యూహాత్మక లక్ష్యం భారతీయ రాష్ట్రం పరిధిని పాలించలేని లేదా ప్రతినిధ్యం ఇవ్వలేని ప్రదర్శనను చూపించడం. హింస ముఖ్యం, కానీ ప్రజాస్వామ్యాన్ని అర్థరహితంగా చూపించడం కూడా ముఖ్యం. పౌరులు ఎన్నికలతో తేడా రాదు, స్థానిక ప్రతినిధులకి స్వతంత్రత లేదు, బ్యూరోక్రసీ కేవలం సంపాదన యంత్రంగా మాత్రమే వస్తుందనే నమ్మకాన్ని పొందిస్తే, సైనిక అధికారము రాజ్యాంగ ప్రక్రియ కంటే నిజమైనదిగా కనిపించేది. కాబట్టి ఈ ప్రాంతాల్లో ప్రజాస్వామ్యం పునరుద్ధరించడం కేవలం అలంకారాత్మక విజయం కాదు, ఇది ఉగ్రవాద ప్రధాన వాదనను తిరస్కరించడం. ముఖ్యమైన దిశలలో ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తుంది. జాతీయ స్థాయిలో, 2024 లో లోక్ సభఎన్నికల్లో మొత్తం హాజరు 65.79 శాతం నమోదైంది, కానీ మరింత అర్థవంతమైన డేటా పాత రెడ్ కారిడార్ లోని నియోజకవర్గాల నుండి వచ్చి ఉంది. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన డేటా మరియు నియోజకవర్గ నివేదికల ప్రకారం, కాంకర్ 2024 లో సుమారు 76.23 శాతం హాజరు నమోదు చేసింది, 2019 లో 74 శాతం మరియు 2009 లో 57 శాతం కన్నా ఎక్కువ. పూర్వం పోలింగ్-రోజు భయం తో గుర్తించబడిన బస్తార్ 2019 లో బాయకాట్ పిలుపుల ఉన్నప్పటికీ సుమారు 57 శాతం హాజరు సాధించింది, 2024 లో ఓటింగ్ కేవలం రక్షణ కోసం కాకుండా, సాధారణీకరించడానికి రూపొందించబడిన భద్రతా వనరులో జరిగింది. హాజరు సంఖ్యలు మాత్రమే ప్రజాస్వామ్య లోతును నిరూపించవు. పౌరులు అనేక కారణాల వల్ల ఓటు వేస్తారు, మరియు అధిక హాజరు స్థానిక అసంతృప్తులతో కూడి ఉండవచ్చు. కానీ ఎల్ డబ్ల్యూ ఈ సందర్భాల్లో, ఓటు చరిత్రను భయపెడుతున్న ఉగ్రవాద నేపథ్యంతో పోల్చి చూడాలి. బస్తర్, కాంకర్, దాంతేవాడా లేదా సుక్మా వంటి ప్రాంతాల్లో దశాబ్దాల భయపు సాంస్కృతికం ఉన్నప్పటికీ పౌరులు ఓటు వేస్తే, అది రాజకీయంగా ముఖ్యమైనది. వారు కేవలం అభ్యర్థిని ఎంచుకోవడం కాదు, వారు రాజ్యాంగ వేదికను ఉగ్రవాద వేటోకు కంటే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ స్థానిక స్థాయిల్లో కూడా కనిపిస్తుంది. ఛత్తీస్గఢ్ లో ఇటీవల కార్యకలాపాల సమయంలో బడెసెట్టి పంచాయతీని మావోయిస్టుల నుంచి విముక్తం ప్రకటించడం ఒక ముఖ్యమైన ఉదాహరణ. ఈ సందర్భాలు కేవలం స్లోగన్ కోసం కాదు, పంచాయతీ స్థానం భారతీయ రాష్ట్రం సామాజికంగా ఎలా పనిచేస్తుందో చూపిస్తుంది. పంచాయతీ అనేది సాధారణ పౌరులకు సంక్షేమం, సమస్యల పరిష్కారం, స్థానిక ఒప్పందాలు, ప్రతినిధ్యం, వివాద పరిష్కారం మొదలైనవి అర్థమయ్యే మొదటి సంస్థా స్థరం. మావోయిస్టుల భీతి ఈ స్థరాన్ని బలహీనంగా, దుర్వినియోగం చేయబడినట్లు ఉంచుతుంది. పంచాయతీలు స్థిరంగా పనిచేయడం ప్రారంభిస్తే, కేవలం విప్లవ నిర్మాణాలు ప్రజలను ప్రతినిధ్యం ఇస్తాయని ఉగ్రవాద వాదన కొనసాగించడం కష్టం అవుతుంది. ప్రజాస్వామ్య లోతు కు భౌతిక ఆధారమ్ ఉంది. రాష్ట్రం నిజంగా ఎన్నికల చక్రాల మధ్య పౌరులకు చేరగలగడం ఎన్నికలను విశ్వసనీయంగా చేస్తుంది. ఇక్కడ అభివృద్ధి-భద్రత లింకేజ్ ముఖ్యమవుతుంది. పార్లమెంట్ కు 2025 జూలైలో తెలిపిన సమాచారం ప్రకారం, ఎల్ డబ్ల్యూ ఈ -ప్రత్యేక రోడ్డు ప్రాజెక్ట్ ద్వారా 14,902 కి.మీ. రోడ్లు పూర్తయినవి, ప్రభావిత ప్రాంతాల్లో 8,640 మొబైల్ టవర్లు ప్రారంభించబడ్డాయి. రోడ్లు కేవలం సైనిక చలనం మాత్రమే కాకుండా, ఎన్నికల లాజిస్టిక్స్, ఓటు కేంద్రాలకి రాకమాట, ఈవీఎం రవాణా, సివిల్ అధికారుల చలనం, గ్రామీణ ఓటర్ల విశ్వాసం ను మెరుగుపరుస్తాయి. మొబైల్ కనెక్టివిటీ సమాచారం ప్రసారం విస్తరిస్తుంది, 345వాల మోనోపోలి తగ్గిస్తుంది, పౌరులకు ప్రభుత్వ కమ్యూనికేషన్ సౌకర్యం అందిస్తుంది. ప్రజాస్వామ్యం వేరుద్వారా బలహీనమవుతుంది. ఇది విస్తరణ ద్వారా బలపడుతుంది. హింసలో తగ్గుదల కూడా ఈ విరివిని బలోపేతం చేసింది. హోం ఆఫీస్ ప్రకారం, ఎల్డబ్ల్యూఈ ఘటనలు 2010 లో 1,936 నుంచి 2025 లో 222 కు పడిపోయాయి, ప్రభావిత జిల్లాల సంఖ్య 11 కి తగ్గింది. ఈ సంకోచం పాల్గొనడం యొక్క మనోభావాన్ని మార్చుతుంది. ఎల్ డబ్ల్యూ ఈ బెల్ట్ లో ప్రజాస్వామ్య కార్యకలాపాలు అసాధారణ ధైర్యాన్ని అవసరం చేసేవి, ఎందుకంటే ఉగ్రవాద ప్రతీకారం రొటీన్ గా కనిపించేది. భద్రతా పరిస్థితులు మారినప్పుడు, పాల్గొనడం ఖర్చు తగ్గుతుంది. పౌరులు ఓటు, బ్లాక్ ఆఫీస్, స్థానిక పరిపాలనకు స- స్టేట్ ని సమర్థంగా వుండే నమ్మకంతో చేరవచ్చు. అయితే ఇక్కడ ప్రజాస్వామ్యాన్ని సెంటిమెంటల్ గా చూడకూడదు. తేడా సంపూర్ణ రిపబ్లిక్, విఫలమైన ఉగ్రవాదం మధ్యలో కాదు, రెండు రాజకీయ నిర్మాణాల మధ్యలో ఉంది. మావోయిస్టు రాజకీయాలు హింసను కేంద్రీకరించాయి, స్థానిక తరపున మాట్లాడేవిగా. ప్రజాస్వామ్య రాజకీయాలు అధికారాన్ని అసమర్థంగా, గందరగోళంగా పంపిణీ చేస్తాయి, కానీ ప్రతినిధ్యం, పోటీ, ప్రజా ఒత్తిడి ద్వారా సవరణ సాధ్యమే. పూర్వ ఎల్ డబ్ల్యూ ఈ ప్రాంతాల్లో ఎన్నికల విలువ తక్షణ సంతృప్తిని ఇవ్వడంలో కాదు, సవరణ ఛానెళ్లను తెరిచి ఉంచడంలో ఉంది. చెత్త సర్పంచ్ ను భర్తీ చేయవచ్చు. జిల్లా పరిపాలనపై ఒత్తిడి తేవచ్చు. ప్రభుత్వం ఓటమి కావచ్చు. ఉగ్రవాద కమాండ్ నిర్మాణం ఏవీ వీలుచేయదు. అది వ్యతిరేకతను ద్వేషంగా శిక్షిస్తుంది, నియంత్రణను విముక్తిగా భావిస్తుంది. అందువల్ల పెరుగుతున్న హాజరు కేవలం గణాంకం కాదు. ఇది రిపబ్లిక్ మళ్లీ పాఠ్యం అయ్యే ప్రక్రియకు సాక్ష్యం. ప్రజాస్వామ్య ప్రక్రియ ఇంకా ఎల్ డబ్ల్యూ ఈ భూభాగంలో కొంత సున్నితంగా ఉంది. చెత్త పరిపాలన, హక్కుల ఉల్లంఘనలు లేదా పరిపాలనా అహంకారం ద్వారా ఇంకా ప్రభావితం అవుతుంది. కానీ దాని మళ్లీ ప్రవేశం ఆర్టిక్ చిహ్నాత్మకంగా కాదు, అది అనుసంధానమవుతుంది. వ్యూహాత్మక పాఠం సరళం. భద్రతా కార్యకలాపాలు స్థలాన్ని తెరిచే అవకాశం ఇస్తాయి, కానీ దానిని ఉంచడం కేవలం ప్రజాస్వామ్య జీవితం ద్వారా మాత్రమే సాధ్యం. రోడ్లు ఉగ్రవాద భూగోళాన్ని బలహీనంగా చేస్తాయి; ఎన్నికలు ఉగ్రవాద చెల్లింపుని బలహీనంగా చేస్తాయి. భారతీయ రాష్ట్రం పూర్వ మావోయిస్టు ప్రాంతాల్లో ప్రతి వాదనను వెంటనే గెలవనవసరం లేదు. ముఖ్యంగా, ఓటు ద్వారా మార్పు సాధ్యమని నమ్మే పౌరుల సంఖ్యను పెంచడం మాత్రమే అవసరం. ఆ సరిహద్దు దాటిన తర్వాత, ఉగ్రవాదం తక్షణ నైపుణ్యంతో సులభంగా పొందలేని ఒక ప్రత్యేక హక్కును కోల్పోతుంది: అది మాత్రమే మర్చిపోయిన వారిని ప్రతినిధ్యం చేస్తుందని చేసే హక్కు.(మయాంక్ చంద్రమ్ ఒక సామాజిక అభివృద్ధి నాయకుడు, 20 ఏళ్ల అనుభవంతో. మహిళా శక్తివృద్ధి, గ్రామీణ అభివృద్ధి, సి ఎస్ ఆర్ , వాష్ , జాతీయ ప్రాధాన్యతలు, ఎస్ డి జి లకు అనుగుణమైన పెద్ద సామాజిక ప్రాజెక్టుల్లో ప్రత్యేకత కలిగి ఉన్నారు.).

## జిల్లా ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష

### అభివృద్ధి పనులపై అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైన మంత్రి తుమ్మల



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాతో పాటు ఖమ్మం నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సమీక్ష జరిపారు. ఖమ్మం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి తుమ్మల జిల్లా ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఖమ్మం నగరంలో నిర్మాణం జరుగుతున్న కేబుల్ బ్రిడ్జి నిర్మాణం పై ఆర్ అండ్ బి అధికారులతో చర్చించారు. ఖమ్మం నగరంలో నిర్మాణం జరుగుతున్న సైడ్ డ్రైన్ల నిర్మాణం దగ్గర నుంచి అభివృద్ధి పనులకు సంబంధించి ఒక్కొక్కటిగా పనుల పురోగతిపై తుమ్మల అధికారులతో మాట్లాడారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు సంబంధించి తెలుసుకున్నారు వెంటనే పనులు పూర్తి చేయాలని మరోసారి ఖమ్మం నగర ప్రజలకు ఎటువంటి కష్టం రాకుండా చూడాలని తుమ్మల అధికారులను ఆదేశించారు నిర్దేశించిన లక్ష్యాలలోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని తుమ్మల అధికారులను ఆదేశించారు. పనులు వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ అధికారులతో తుమ్మల పాఠశాలలకు సంబంధించిన అంశాలను చర్చించారు పనుల వేగంగా పనులు పూర్తి కావాలని స్పష్టం చేశారు.

## ఆళ్ల వెంకట్ రెడ్డి కి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆళ్ల వెంకట్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. వారి కుటుంబ సభ్యులను కార్పొరేటర్ నిరీష అంజిరెడ్డి,శేషిరెడ్డి లను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ లు

### - ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించా లని అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ పి. శ్రీనివాస్ రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు. చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన రాయల గోవింద రావు పీఎం ఉపాధి కల్పన పథకం క్రింద ఈడిపి ట్రైనింగ్ అందుబాటులో లేకపోవడం ఆన్లైన్ పోర్టల్ లోపల లోన్ ప్రాసెస్ ఆలస్యం అవుతున్న విషయం గురించి ఫిర్యాదు అందించగా కే.వి.ఐ.బి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొణిజెర్ల మండలం చిన్న గోపతీ గ్రామానికి చెందిన జి. ప్రసాద్ రావు తనకు సర్వే నెంబర్ 131 లో 39 గుంటల భూమి ఉందని, 19.5 గుంటల భూమి పట్టా పాస్ పుస్తకం ఉందని, మిగిలిన 19.5 గుంటల భూమి పట్టా పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం అల్లిపురం గ్రామానికి చెందిన ఎస్కే హుస్సేన్ తనకు 4 సంవత్సరాల క్రితం పక్షవాతం వచ్చిందని , తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డిఆర్డిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బతికుండగా మీరు అధికారంలోకి రారు

**- హరీశ్ రావుకు ఒక్కటే పని - ఇంకా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదు- కమీషన్ల కోసమే పనులు**

**- అన్నీ దోచుకున్నారు - వారి శాపనార్థాలు పట్టించుకోం - హరీశ్‌పై మంత్రి తుమ్మల ఫైర్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: బ్రతికి ఉండగా మీరు కానీ, మీ బిఆర్ ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం జరగదని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంత్రి హరీశ్ రావుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఖమ్మం నగరంలో గల మంత్రి తుమ్మల క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాలు ప్రజలు తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలపై మట్టి కొట్టి మన్ను పోశారని ఆరోపించారు. రాజకీయ పార్టీలను మోసం చేసి, ప్రజలను వంచించి, వ్యవస్థలను దోచుకున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారని మండిపడ్డారు. అన్ని రాజకీయ పార్టీల విలువలను కాదని, పూర్వీకుల మాట పక్కన పెట్టి అహంకారంతో, దౌర్జన్యంతో పాలన చేశారని మంత్రి అన్నారు.

### - హరీశ్ రావుకు ఒక్కటే పని

ఒక్కొక్కరిపై వందల కేసులు పెట్టి, కబ్జా కోరులు కబ్జా చేసిన స్థలంలో మీటింగ్ పెట్టి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని తుమ్మల వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌లో కాళేశ్వరరావు అనే హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారంలో ఉందని, ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో మాజీ మంత్రి మాట్లాడుతున్నారని విమర్శించారు. టీఆర్ఎస్‌లో గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాలతో ఆయన మానసిక స్థితి సరిగా లేదన్నారు. హరీశ్ రావు మానసిక వేదనతో బాధపడుతున్నారని, అది దౌర్భాగ్యమో లేక మరేదైనా కావచ్చని మంత్రి అన్నారు. ఆయనకు ఒక్కటే పని ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

### - ఇంకా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదు

పదవి పోయిన బాధలో, అస్తిత్వంతో టీఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీలను విమర్శిస్తున్నారని తుమ్మల తెలిపారు. 'మీ అహంకారంతో రాష్ట్రంలో వ్యవస్థలను సర్వనాశనం చేశారు. మీరు, మీ కుటుంబం, మీ తాబేదారులు రాష్ట్రాన్ని దోచుకున్నారు' అని ఆరోపించారు. ప్రజలు అధికారానికి దూరం పెట్టినా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. సీతారామ, సాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ లేదన్నారు. 'సీతారామ నా రాజకీయ ఆకాంక్ష, నా జీవిత లక్ష్యం' అని స్పష్టం చేశారు. పూజ్యులు రాజశేఖర్ రెడ్డి దుమ్ముగూడెం పేరుతో పనులు చేపట్టారని, ఆయన మరణానంతరం ఆగిపోయిందని చెప్పారు. కేంద్రం, సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రూ.8 వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బ్యాలెన్స్ రిజర్వాయర్ ఉండాలంటే కాదని, గోదావరినే రిజర్వాయర్‌గా చూపించారని ఆయన అన్నారు.

### - కమీషన్ల కోసమే పనులు

బీఆర్ఎస్ చేపట్టిన ప్రాజెక్ట్ డిజైన్ లోపభూయిష్టంతో, కమీషన్ల కోసం అవసరమైన పనులు మాత్రమే చేపట్టారని మంత్రి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వంద కోట్లతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లో నింపామన్నారు. సత్తుపల్లి టన్నెల్‌కు రేవంత్ రెడ్డి రూ.1500 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. కనీసం హెడ్ వర్క్స్ లిఫ్ట్ కూడా బీఆర్ఎస్ పూర్తి చేయలేకపోయిందని వారి నిర్వాకంతో జూలూరు పాడు టన్నెల్‌కు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకురావాల్సి వస్తోందని చెప్పారు.

### - అన్నీ దోచుకున్నారు

ఎన్నికల ముందు వందల పనులకు శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేశారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి పెద్ద మనస్సుతో ఆ పనులన్నీ పూర్తి చేయిస్తున్నారని వివరించారు. హరీశ్ హెల్త్ మినిస్టర్‌గా తన పోర్ట్‌ఫోలియోలో సీఎం రిలీఫ్ ఫండ్ దండుకున్నారని, చివరకు దళిత బంధు కూడా దోచుకున్నారని ఆరోపించారు. 'మీ దోపిడీ, అవినీతిని గుర్తించి ప్రజలు మీకు చరమగీతం పాడారు. బతికి ఉండగా మీరు అధికారంలోకి రారు' అని స్పష్టం చేశారు. 'హరీశ్‌కు అక్కడ బిఆర్ఎస్‌లో స్థానం లేదు. మొన్న వరంగల్ మీటింగ్‌లో కూడా నిన్ను పక్కన పెట్టారు. కనీసం నీ ఫోటో కూడా వరంగల్‌లో లేదు. కాళేశ్వరరావు పేరు పెట్టుకున్న నీకు కాళేశ్వరం ప్రారంభోత్సవానికి కనీసం పిలుపు లేదు. అక్కడ నీకు చోటు లేదు. రెండేళ్ల క్రితం మంత్రివర్గంలో నీ పేరు లేదు' అని గుర్తు చేశారు.

### - వారి శాపనార్థాలు పట్టించుకోం

రుణ మాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ చరిత్ర సృష్టించారని మంత్రి తుమ్మల వెల్లడించారు. 21 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు. రుణ మాఫీపై విమర్శలు చేసే హక్కు హరీశ్‌కు లేదన్నారు. భారతదేశంలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. కబ్జాలు, కమీషన్ల గురించి బీఆర్ఎస్‌కు తెలిసినంత ఏ పార్టీకి తెలియదన్నారు. సిద్దిపేటలో ఆరు నెలల్లో అత్యాధునిక టెక్నాలజీతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించామని చెప్పారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తామని తెలిపారు. అవినీతి పరుల విమర్శలు, శాపనార్థాలు పట్టించుకోమని స్పష్టం చేశారు. రెండేళ్ల పాలనలో అసాధ్యాన్ని సుసాధ్యం చేశామని, రాష్ట్రంలో అన్ని వర్గాలు, అన్ని జాతులకు న్యాయం చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కార్పోరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నాయకులు యల్లగొండ స్వామి, గుత్తా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సౌకర్యాల లోపం రోగి పరిస్థితి విషమం

**సందర్శించిన తెలంగాణ బీజేపీ రాష్ట్ర డాక్టర్ సెల్ కన్వీనర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి**


**భయంకర నిజాలు వెలుగులోకి**

**అత్యవసర మందులు అందుబాటులో లేకపోవడం**

**అందుబాటులో లేని సీనియర్ వైద్యులు**

**వెంటిలేటర్ సౌకర్యం లేక పోవడం**

**రోగులకు పడకపై ఎక్స్ రే లేకపోవడం**



వికారాబాద్ 20 ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ సమీపంలో ఉన్న కొత్త ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సౌకర్యాల కొరత వెలుగులోకి వచ్చింది. ఆలంపల్లి గ్రామానికి చెందిన బిచ్చమ్మ అనే మహిళ ఊపిరితిత్తుల సమస్యతో ఆసుపత్రిలో చేరగా, అవసరమైన చికిత్స సకాలంలో అందడం లేదన్న సమాచారం వెలుగులోకి రావడంతో ఆసుపత్రి పరిస్థితిపై ఆందోళన వ్యక్తమైంది. ఈ సమాచారంతో ఆసుపత్రిని సందర్శించిన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పరిస్థితిని పరిశీలించారు. ఆసుపత్రిలో అత్యవసర విభాగంలో ఉన్న లోపాలు పరిశీలనలో బయటపడ్డాయి. పరిశీలనలో బయటపడిన ముఖ్య అంశాలు గంభీరంగా ఉన్నాయి. శ్వాసకోశం మరియు గుండె సంబంధిత అత్యవసర మందులు అందుబాటులో లేకపోవడం వైద్య సేవల స్థితిని ప్రశ్నార్థకంగా మార్చింది. అత్యవసర పరిస్థితిలో ఉన్న రోగులకు పడకపై ఎక్స్‌రే తీసే సౌకర్యం కూడా లేకపోవడం గమనార్హం. అత్యవసర విధుల్లో ఫార్మసిస్టు అందుబాటులో లేకపోవడం మరింత ఆందోళన కలిగించింది. అత్యవసర వైద్య సేవలను పూర్తిగా జూనియర్ వైద్యులపై వదిలేసి సీనియర్ వైద్యులు విధులకు గైర్హాజరయ్యారని ఆరోపణలు వినిపించాయి. చిన్న నర్సింగ్ హోమ్‌లో ఉండే సౌకర్యాలు కూడా మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. ముఖ్యంగా వెంటిలేటర్ సౌకర్యం లేకపోవడం అత్యవసర వైద్య సేవలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. రోగి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన ఆయన, అత్యవసర మందులు లేకపోవడం మరియు అత్యవసర సేవలు అందుబాటులో లేకపోవడంపై ఆసుపత్రి సిబ్బందితో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఉదయం వరకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ ఘటనతో జిల్లా కేంద్ర ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవల స్థితిపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

## ఉద్యమనేత శ్రీహరి మృతదేహానికి నివాళులార్పించిన ఏలూరి, గుంటుపల్లి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉద్యమకారుడు, విశ్రాంత ఉపాధ్యాయులు చావా శ్రీహరి పార్థీవ దేహాన్ని ఖమ్మం లోని వారి స్వగృహంలో సందర్శించిన టిజిఓస్ రాష్ట్ర అధ్యక్షులు, టిజిఈజేఏసి సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు. ఈ సందర్భంగా శ్రీహరి మృతదేహానికి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలిపారు. అయన విద్యార్థి దశనుండి ఉద్యమ నేపథ్యంలో ఉన్న శ్రీహరి అధ్యాపకునిగా కూడా తన ఉనికి కనబర్చారని కొనియాడారు. నిరంతరం సమస్యలపట్ల స్పందించేవాడని ఆయనకు నివాళులు అర్పించారు. టి ఎన్ జి ఓస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ జడ్ ఎస్ జయపాల్, తాళ్లూరి శ్రీకాంత్, కందుల విజయ్, మెట్టు వీరన్న, కె రుక్మారావు తదితరులు పాల్గొన్నారు.

## అసలే ఎండాకాలం తాగునీరు లేక అల్లాడుతున్న మాకు మురుగునీటి దుస్థితి ఏంటిది

**జలమండలి అధికారులకు డబ్బు పిచ్చి తప్ప జనాలకు మనం సరఫరా చేసే మంచినీరు ఏ విధంగా ఉందనే సోయలేకపోవడం ప్రశ్నార్థకం**



రాజేంద్రనగర్,ఏప్రిల్ 20)నేటి శుభోదయ):ఇదేంటిదయ్య జలమండలి అధికారులారా మేము చావాలా బ్రతకాల అసలే ఎండాకాలం అందులో మురుగునీరు తాగితే మా ప్రాణాలు ఉంటాయా గాలిలో కలిసిపోతాయి అని మణికొండ ప్రజలు ఆరోపిస్తున్నారు.నార్సింగి సర్కిల్ పరిధిలోని మణికొండ ఓల్డ్ విలేజ్ విలేజ్ మర్రి చెట్టు నుండి ఆంధ్రాబ్యాంక్ వరకు వచ్చే మంచినీటి పైప్ లైన్ లో త్రాగునీరుకు బదులు మురుగు నీరు వస్తుంది.ఇది సుమారుగా పది రోజుల నుండి వస్తున్న జలమండలి అధికారులు నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించడంతో వచ్చే అరకొర తాగునీటిని ఏ విధంగా వాడుకోవాలో తెలియక సతమతమవుతున్నామని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.ఎండలు మండుతున్న తాగడానికి గుక్కెడు మంచినీరు సరఫరా చేసే అధికారులు లేకపోవడంతో నాన్న ఇబ్బందులు పడవలసిన దుస్థితి ఏర్పడ్డదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పది రోజులుగా మంచినీటి పైపులు మురుగునీరు ప్రవశిస్తుందని మొత్తుకుంటుంటే జలమనే అధికారులు ఏం చేస్తున్నారని వారు ఆరోపించారు.జలమండలి ఉన్నతాధికారులు స్వచ్ఛమైన మంచినీరు అందించాలని ఆదేశాలు జారీ చేసిన మణికొండ జలమండలి అధికారులు నిద్రమత్తులో, డబ్బు మదం ఎక్కి ఇక్కడ ఉన్నారో తెలియడం లేదని మణికొండ స్థానికులు హెచ్చరిస్తున్నారు.ఎండాకాలంలో మంచినీరు లేక అల్లాడుతున్న మాకు మంచినీరు అందించాల్సింది పోయి మురుగునీరు అందిస్తే వాటిని ఏ విధంగా సేవించాలని వారి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత జలమండలి అధికారులు వెంటనే స్పందించి మంచినీటి పైపులో మురుగునీరు కలిసి ప్రదేశాన్ని కనుక్కొని వెంటనే మరమ్మత్తులు చేయాలని సూచించారు.లేనిపక్షంలో జలమడుగు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి ధర్నా నిర్వహించడానికి సైతం వెనకాడభోమని హెచ్చరించారు.



## మంత్రి తుమ్మల వ్యాఖ్యలు నిరాధారం, వెంటనే వెనక్కి తీసుకోవాలి : ఎం పి వద్దిరాజు రవిచంద్ర



న్యూఢిల్లీ , నేటి శుభోదయ ::: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపణలు నిరాధార మైనవని, వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు. మంత్రులు తుమ్మల, అడ్లూరి లక్ష్మణ్,లోకసభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిలు బీఆర్ఎస్,మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ లను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు అర్థంపర్థం లేనివని ఆయన కొట్టి పాడేశారు. ఎంపీ రవిచంద్ర ఢిల్లీలో సోమవారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీష్ రావు ఢిల్లీ పర్యటనను ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు ఇష్టారీతిగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు.మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి ఆ పార్టీని వీడి జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరుతుండడాన్ని తామంతా హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని ఎంపీ రవిచంద్ర చెప్పారు.చాలా రోజుల తర్వాత కేసీఆర్ సభ పెడుతుండడంతో కాంగ్రెస్ నాయకులు దిక్కుతోచని స్థితిలో భీతిల్లిపోతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు బయలుదేరడం వెనుక ఉద్దేశమేమిటో విజ్ఞులైన తెలంగాణ ప్రజలకు బాగా తెలుసునని ఎంపీ వద్దిరాజు వ్యాఖ్యానించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్,10 మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపునకు సంబంధించిన కేసుల గురించి సీనియర్ న్యాయవాదులు శేషాద్రి నాయుడు,సుందరంలను కలిసి మాట్లాడడానికి తాను,మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ మంత్రి హరీష్ రావు ఢిల్లీ రావడం జరిగిందన్నారు. హరీష్ రావు రైతన్నలకు రైతుభరోసా విడుదలలో చోటుచేసుకుంటున్న మరింత జాప్యం, మొక్కజొన్న పంటను కొనుగోలు చేయకపోవడం, ప్రభుత్వం సరిపడు యూరియా సరాఫరాలో విఫలమవ్వడాన్ని ఎత్తిచూపితే మంత్రి తుమ్మల సరైన సమాధానం చెప్పకుండా ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడడం విచారకరమని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. బీఆర్ఎస్ రాజకీయ పునర్జన్మ ఇచ్చిన విషయాన్ని మర్చిపోయి మంత్రి మాట్లాడారని, బీఆర్ఎస్, కేటీఆర్,హరీష్ రావులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యల్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.కాంగ్రెస్ నాయకుల మాదిరిగా డబుల్ గేమ్ ఆడడం,మ్యాచ్ ఫిక్సింగ్ కు పాల్పడం తమకు రాదని, ప్రభుత్వం తీసుకువచ్చిన డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తూనే కేంద్ర మంత్రి ఇంట్లో జరిగిన విందుకు హాజరు కావడాన్ని ఎంపీ వద్దిరాజు ప్రశ్నించారు.

## సీఆర్టీ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు సర్టిఫికేట్ల ప్రదానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఒక వారం రోజుల క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ (సిఆర్ టి) కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణలో పాల్గొన్న విద్యార్థినులకు సోమవారం సర్టిఫికేట్‌లను ఘనంగా ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు సర్టిఫికేట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణను సమర్థవంతంగా పూర్తిచేసుకున్న విద్యార్థినులు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను సులభంగా అందిపుచ్చుకోవచ్చని, ఇలాంటి కార్యక్రమాలు వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా విద్యార్థినులు అప్టిట్యూడ్, కమ్యూనికేషన్, టెక్నికల్ నైపుణ్యాలలో గణనీయమైన పురోగతి సాధించారని, సర్టిఫికేట్‌లు వారి కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలుస్తాయని అన్నారు. ఐటీ కర్వ్ సంస్థ ఫౌండర్ శరణ్యారామ్ మాట్లాడుతూ ఈ శిక్షణలో విద్యార్థినుల చురుకైన పాల్గొనడం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థినులు పొందిన ఈ శిక్షణను ప్రాయోగికంగా ఉపయోగించుకొని తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, శిక్షణలో పాల్గొన్న విద్యార్థినులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘంలో ఏకగ్రీవ ఎన్నికలు



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం పోమాల్‌పల్లికొండారెడ్డి పల్లి ముదిరాజ్ సంఘంలో నాయకత్వ మార్పు సౌహార్ద వాతావరణంలో జరిగింది. సంఘం చైర్మన్ పదవీకాలం ముగియడంతో, సభ్యులందరి ఏకగ్రీవ నిర్ణయంతో ఏర్పుల లింగం ముదిరాజ్‌ను నూతన చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు సంఘంలో ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి.అలాగే వైస్ చైర్మన్‌గా భాషమోని కృష్ణయ్య, సెక్రటరీగా కొల్లూరు చంద్రశేఖర్‌ను కూడా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషం. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి విభేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా నిర్ణయం తీసుకోవడం గ్రామ ప్రజలను ఆకట్టుకుంది.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు మాట్లాడుతూ, ముదిరాజ్ సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తామని, సభ్యుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో ఐక్యతను పెంపొందిస్తూ, ప్రతి సభ్యుడికి సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఒకరినొకరు అభినందించుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు కూడా కొత్త నాయకత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంఘం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# వినూత్నం ఈ వివాహ ఆహ్వాన పత్రిక

### శుభలేఖపై సైబర్ భద్రత పాఠాలు

**- అభినందించిన బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్, సభ్యులు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో ఒక పోలీస్ కానిస్టేబుల్ తన కుమార్తె వివాహ పత్రికను కేవలం ఆహ్వానానికే పరిమితం చేయకుండా, సామాజిక బాధ్యతను చాటుతూ రూపొందించిన తీరు అందరినీ ఆకట్టుకుంటోంది. సాధారణంగా పెళ్లి పత్రికలు అంటే దైవ ప్రార్థనలు, బంధుమిత్రుల పేర్లు,విందు వినోదాల వివరాలతో నిండి ఉంటాయి.కానీ ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బోనగిరి నాగేశ్వరరావు, విజయలక్ష్మి దంపతులు తమ చిన్న కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను అత్యంత వినూత్నంగా రూపొందించారు. శుభకార్యానికి పిలుస్తూనే, సమాజాన్ని పట్టిపీడిస్తున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు.

**- శుభలేఖలో" సైబర్ హెచ్చరికలు"**

నాలుగు గోడల మధ్య జరిగే శుభకార్యం సాక్షిగా, వందలాది మందికి చేరే ఈ పత్రిక ద్వారా నాగేశ్వరరావు సైబర్ భద్రతపై విలువైన సూచనలు అందించారు. పత్రికలోని ప్రతి అంగుళంలో నేటి డిజిటల్ యుగంలో పాటించాల్సిన జాగ్రత్తలను పొందుపరిచారు.- " లింక్స్ పట్ల జాగ్రత్త" మెసేజ్‌లలో వచ్చే తెలియని లింక్స్‌ను క్లిక్ చేయవద్దని, అది మీ బ్యాంక్ అకౌంట్‌ను ఖాళీ చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**- " గిఫ్ట్‌ల ఆశ వద్దు "**

ఉచిత గిఫ్ట్‌ల పేరుతో లేదా విరాళాల పేరుతో ఎవరైనా అకౌంట్ వివరాలు అడిగితే నమ్మవద్దని సూచించారు. - " పార్సిల్ మోసాలు " మీరు బుక్ చేయని పార్సిల్ వచ్చిందని చెప్పి, క్యాన్సిల్ చేయడానికి ఓటీపీ అడిగితే అస్సలు చెప్పవద్దని స్పష్టం చేశారు.- " డిజిటల్ భద్రత" యూపీఐ,నెట్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్స్ ఎవరికీ చెప్పవద్దని, తెలియని వ్యక్తులు పంపే క్యూఆర్ కోడ్స్‌ను స్కాన్ చేయవద్దని పత్రికలో పేర్కొన్నారు.

**- " పెట్టుబడి మోసాలు"**

సోషల్ మీడియా ప్రకటనలు చూసి అత్యాశతో ఇన్వెస్ట్ చేయవద్దని, పబ్లిక్ వైఫై వాడి బ్యాంకింగ్ లావాదేవీలు చేయవద్దని హితవు పలికారు.

**- "అవగాహనే రక్ష"**

సైబర్ నేరానికి గురైతే తక్షణమే 1930 కు ఫిర్యాదు చేయాలని ఈ పత్రిక ద్వారా దిశానిర్దేశం చేశారు. వృత్తిపై నిబద్ధతతో పాటు సమాజం పట్ల ఉన్న బాధ్యతను చాటుకున్న ఈ కానిస్టేబుల్ ఆలోచనను బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్, సభ్యులు కొనియాడుతున్నారు. "చిన్న లింక్, పెద్ద నష్టం చేస్తుంది" అంటూ బోనగిరి నాగేశ్వరరావు ఇచ్చిన సందేశం ఇప్పుడు చర్చనీయాంశమైంది.

## గ్రామ ప్రజల ఐక్యం తో బసవేశ్వర జయంతి వేడుకలు విజయవంతం

**-నేటి సమాజానికి బసవేశ్వరుడు ఆదర్శం. ఆయన చూపిన మార్గంలో నడవాలి.**



నారాయణఖేడ్ ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గంలోని మానుర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో సోమవారం మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పంచగామ బీరప్ప, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువత, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బసవేశ్వరుడు సమానత్వం, న్యాయం, మానవత్వం వంటి విలువలను బోధించిన మహానుభావుడని, ఆయన చూపిన మార్గంలో నడవాలని గ్రామ పెద్దలు తెలిపారు. మహిళలు, యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడంతో గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. కార్యక్రమం చివరగా ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది.

## రైతు మహాసభలకు తరలిరండి

**ఈనెల 23న జరిగే ప్రారంభ సభను విజయవంతం చేయాలిలిశ్రీ**

**సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20,( నేటి శుభోదయ), ఈనెల 23, 24, 25 తేదీలలో కొత్తగూడెం పట్టణంలో జరగనున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల సందర్భంగా 23 వ తారీఖున జరిగే ప్రారంభ సభకు వేలాదిగా తరలి రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని 11, 14 వార్డు కమిటీల ఆధ్వర్యంలో రైతు మహాసభల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటి సారిగా రైతు సంఘం రాష్ట్ర మహాసభలు కొత్తగూడెంలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు రైతు సంఘం అఖిల భారత అధ్యక్ష కార్యదర్శులు అశోక్ దావలె విజ్జు కృష్ణన్ తోపాటు ప్రధాన నాయకత్వం పాల్గొంటున్నారని అన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చిస్తారని అన్నారు. భవిష్యత్తులో రైతు సమస్యల పరిష్కారం కోసం నిర్వహించబోయే పోరాటాలను రూపొందిస్తారని నర్సారెడ్డి స్పష్టం చేశారు. మోడీ తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆల్ ఇండియా కిసాన్ మహాసభ నిర్ణయాత్మక పాత్ర పోషించిందని మహత్ర ఉద్యమం తర్వాత జరిగే రాష్ట్ర మహాసభలు కొత్తగూడెంలో జరగటం ప్రత్యేకమని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని ఎన్నో ప్రత్యేకతలు కలిగిన ఈ మహాసభల విజయవంతని కై పార్టీ శ్రేణులు విస్తృతంగా కృషి చేయాలని నర్సారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ సభ్యులు పుణ్యవతి గణపతి అమ్మ సావిత్రమ్మ స్వరూప శివకుమారి తడికల కుమారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## పవిత్రక్షేత్రాల దర్శనం - నైమిశారణ్య యాత్రకు ఆహ్వానం

**-శ్రీ జగద్గురు తుకారాం మహారాజ్ 375 వైకుంఠ గమన నిమిత్తం -**

**-నైమిశారణ్య హరినామ సప్తాహ మరియు తీర్థ యాత్రలు**



నారాయణఖేడ్ ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి:జగద్గురు తుకారాం మహారాజ్ 375వ వైకుంఠ గమన సందర్భంగా నైమిశారణ్య శ్రీ పాండురంగ స్వామి సేవా మండలి ఆధ్వర్యంలో భక్తుల కోసం ప్రత్యేక తీర్థయాత్రలు నిర్వహించనున్నారు. మే 7 నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర గురువారం నారాయణఖేడ్ శ్రీ రామమందిరం నుండి సేవతో ప్రారంభోత్సవం జరుగుతుంది. మే 8.న సాయంత్రం మయూర్ కార్యక్రమం, మే 9.న ప్రయాగ్ రాజ్ స్నానం, కాశీ విశ్వనాథ దర్శనం, గంగా హారతి, మే 10.న అయోధ్య దర్శనం, మే 11.న నైమిశారణ్యంలో శ్రీ పాండురంగ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తదుపరి రోజుల్లో గాథలు, ఉత్సవాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తారు.ఈ యాత్రలో భక్తులకు భోజనం, వసతి, ప్రయాణ సౌకర్యాలు కల్పించబడతాయి.యాత్రలో పాల్గొనదలచిన వారు ముందుగా నమోదు చేసుకోవాలని, పరిమిత స్థానాలు మాత్రమే ఉన్నందున త్వరగా నమోదు చేసుకోవాలని మరాఠీ భజన మండలి నిర్వాహకులు తెలిపారు. ఈ యాత్ర ద్వారా పవిత్రక్షేత్రాల దర్శనం చేసుకుని ఆధ్యాత్మిక శాంతిని పొందే మంచి అవకాశం లభిస్తుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గావ్ ఆశ్రమ పిఠాధిపతి హ. భ .ప శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్, ర్యకల వడ్ల. సుభాష్ హ.భ.ప. అవధూత్ మహారాజ్, శ్రీ.హ. భ.ప. జ్ఞానేశ్వర్ రెడ్డి మహారాజ్, డి. వెంకటరమణరెడ్డి, రమేశ్ రెడ్డి టీచర్, వడ్ల.దత్తాత్రి, శ్రీ సంజీవులు,శ్రీ జ్ఞానేశ్వర్ మవులి, తదితరులు భక్తులు పాల్గొనున్నారు.




## సబ్ కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయంలో బసవేశ్వరునికి నివాళులు



నారాయణఖేడ్ ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం మరియు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాజు పటేల్, డిప్యూటీ తహసీల్దార్ ఈశ్వర్, జూనియర్ అసిస్టెంట్లు రాజు, సుధాకర్, పండరి తదితరులు పాల్గొని మహాత్మా బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బసవేశ్వరుడు సమానత్వం, సామాజిక న్యాయం, మానవతా విలువలను బోధించిన మహానుభావుడని పేర్కొంటూ, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో నడవాలని వారు అన్నారు.

## కమర్తపు బతకమ్మ కి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి మాతృమూర్తి కమర్తపు బతకమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్.వారి కుటుంబ సభ్యులను కమర్తపు రవీందర్,కిరణ్ లను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## ఈనెల 26 న తుర్కపల్లి భూలక్ష్మి దేవి ,మహా శివుని జాతర మహోత్సవలు

**ఆలయాన్ని విద్యుత్ దీపా కాంతులతో అలంకరణ**



నారాయణఖేడ్ ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో వెలసిన భూలక్ష్మి దేవి, మహా శివుని జాతర ఉత్స వాలు ఆదివారం నుంచి అంగరంగ వైభోగంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 7:00 గంటలకు భూ లక్ష్మి దేవి, శివుని పూజ, నైవేద్యా సమర్పణ, కార్యక్రమం 12:00 గంటల వరకు నిర్వహిస్తారు. సాయంత్రం 4:00 గంటలకు బండ్ల ఊరేగింపు రాత్రి 9:00 గంటలకు బోనాల ఊరేగింపు నిర్వహిస్తారు. అనంతరం భజన, కీర్తనలు ఉంటాయి. 2.వ రోజు ఉదయం సోమవారం పాచిబండ్ల ప్రదర్శన తర్వాత నిండు జాతర సాయంత్రం 4:00 గంటలకు కుస్తీపోటీలు నిర్వహించనున్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం నుండి చుట్టుపక్కల గ్రామాలతో పాటు కామారెడ్డి జిల్లా:పిట్లం మండలం ధర్మారం, గ్రామం నుండి 21 ఎడ్ల బండ్ల, మనూరు మండలం ఎల్గోయి నుంచి 51 ఎడ్ల పండ్లు, ఇంకా చుట్టుపక్కల గ్రామాలు తండాల నుండి 150 వరకు ఎడ్ల బండ్లు ట్రాక్టర్లు ఈ జాతర ప్రదర్శనలో పాల్గొనడం జరుగుతోందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మనుర్ మండలం ఎల్గోయి గ్రామం నుండి దేవత (బాలిక) రూపంతో నారాయణఖేడ్ మండల్ తుర్కపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి వారి ఇంటికి రాగా వారు గ్రామస్తుల సహకారంతో ఇక్కడే ఆలయాన్ని నిర్మించి జాతర జరపడం



ఆనవాయితీగా మారిందని అన్నారు. దాదాపు 101 సంవత్సరాల క్రితం స్వయంభు అమ్మవారు గా వచ్చి తుర్కపల్లి లో వెలిసినట్లు పూర్వీకులు చెబుతుంటారు. ప్రస్తుతం పక్కనే మహా శివుని గుడి నీ సంగారెడ్డి జిల్లా: రిటైర్డ్ సూపరిటెంట్ డాక్టర్ బోయిని విట్టల్ తన సొంత డబ్బులతో తన తల్లి గారైన కీర్తిశేషులు బోయిని లాలమ్మ గారి జ్ఞాపకార్థం ఆశీస్సులతో నిర్మించారు. ఈ గుడి భూ లక్ష్మీ మందిరం పక్కనే నిర్మించారు. ఇక్కడే రెండు దేవతలు కొలువు తీరడంతో గత పదకొండు సంవత్సరాల నుండి జాతర ఇంకా పెద్ద ఎత్తున కొనసాగుతోందని గ్రామస్తులు తెలిపారు. ఉత్సవాల ను పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు.●

## మొబైల్, బ్యాంకు మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**: కంగ్టి సిఐ వెంకట్ రెడ్డి**



నారాయణఖేడ్ ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి:సాంకేతికత విస్తరిస్తున్న ఈ రోజుల్లో సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి సూచించారు. తెలియని వ్యక్తులు పంపించే సందేశాలు, లింకులు లేదా దొంగ సాఫ్ట్‌వేర్‌లను మొబైల్‌లో ఎట్టి పరిస్థితుల్లోనూ పెట్టకూడదని, ఇతరుల సూచనపై ఫోన్‌ను వారు చూడగలిగే విధంగా చేసే సదుపాయాలను ఉపయోగించవద్దని తెలిపారు. బ్యాంకు ఖాతా, సిమ్ కార్డు నిలిపివేస్తామని లేదా వివరాలు నవీకరించాలి అని చెప్పి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలను నమ్మకూడదని, ఇంట్లో నుంచే పని, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు వస్తుందని చెప్పి ముందుగా డబ్బు అడిగే ఆఫర్లను వెంటనే తిరస్కరించాలని సూచించారు. అధిక లాభాలు వస్తాయని చెప్పే పెట్టుబడి పథకాల్లో పూర్తిగా నిర్ధారించుకోకుండా డబ్బు పెట్టవద్దని, సామాజిక మాధ్యమాల్లో ఖాతాలు దొంగిలించబడితే వెంటనే రహస్య సంకేతపదాన్ని మార్చి పరిచయాలకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. బ్యాంకు వివరాలు, ఒకసారి ఉపయోగించే రహస్య సంఖ్యలు, గోప్య సంకేతాలు ఎవరితోనూ పంచుకోవద్దని, ఎవరైనా కోడ్‌ను స్కాన్ చేస్తే డబ్బు వస్తుందని చెప్పినా నమ్మకూడదని, అలా చేస్తే మీ ఖాతా నుంచి డబ్బు వెళ్లే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. ఇంటర్నెట్‌లో కనిపించే కస్టమర్ సేవా సంఖ్యలను నమ్మకుండా అధికారిక వెబ్‌సైట్ల ద్వారా మాత్రమే వివరాలు తెలుసుకోవాలని, వాహనాల కొనుగోలు విక్రయాల పేరుతో సైన్యం లేదా పోలీసుల పేర్లు చెప్పి ముందుగా డబ్బు అడిగితే అది మోసం అని గుర్తించాలన్నారు. లాటరీ, బహుమతులు, విదేశీ పార్సిల్ పేరుతో డబ్బు అడిగే మోసాలను పూర్తిగా దూరంగా ఉంచాలని, అలాగే బ్యాంకు ఖాతాలను ఇతరులకు ఇవ్వడం చట్టపరంగా నేరమని తెలిపారు.

## నరేందర్ రెడ్డి కుటుంబానికి రెండు లక్షల ఆర్థిక సాయం

**-తెలంగాణ గ్రామీణ బ్యాంక్ స్పందన.**



ఏన్కూరు, నేటి శుభోదయ::ఏన్కూరు మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డి కుటుంబానికి రూ.2 లక్షల ఇన్సూరెన్స్ మొత్తాన్ని వేగంగా అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని నరేందర్ రెడ్డి భార్య పావని అందుకున్నారు.బ్యాంక్ మేనేజర్ కె.వి. ప్రశాంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో అకౌంటెంట్ బి. ఉపేందర్ ప్రత్యేక కృషితో ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ పి. సుమంత్, బి. రాధాకృష్ణ, సి.ఎస్.ఏ బి. తిరుమల, కృష్ణవేణి, ఓ.ఏ రామారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు బ్యాంక్ సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అకౌంటెంట్ బి. ఉపేందర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ తీసుకోవడం ఎంతో అవసరమని, కష్టసమయాల్లో ఇలాంటి పథకాలు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు.బ్యాంక్ అధికారులు ప్రజలకు ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన పెంచుతూ, అర్హులైన వారికి సమయానికి సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## వీరశైవ జంగమ సమాజ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన

**:ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి**



నారాయణఖేడ్ ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మంగల్ పేట్ ఆర్టీసీ బస్ డిపో సమీపంలో సోమవారం వీర శైవ జంగమ సమాజ కమిటీ భవన నిర్మాణానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలోని అన్ని కుల సంఘాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.జంగమ సమాజం తమ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించుకోవడానికి ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.భవన నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని కమిటీ సభ్యులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జంగమ సమాజ నాయకులు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు మరియు ఖేడ్ పట్టణ ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనగణనకు సమగ్ర సన్నద్ధత అవసరం

**: జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్**



శామీర్‌పేట్, ఏప్రిల్ 20: జనగణన2027 నిర్వహణకు సంబంధించి సిబ్బంది పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. శామీర్‌పేట్ డివిజన్ తూంకుంటలోని విశ్వవిశ్వాని కళాశాలలో నిర్వహిస్తున్న గణనకారులు, పర్యవేక్షకుల మూడు రోజుల శిక్షణ శిబిరాన్ని ఆయన సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా శిక్షణ విధానం, బోధనా ప్రక్రియలను సమీక్షించిన కమిషనర్, శిబిరంలో పాల్గొనే సిబ్బందికి అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. శిక్షణ ద్వారా గణన ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కల్పించి, ఖచ్చితమైన వివరాల సేకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. 20ఎస్ ఎమ్ పి టి 1 జనగణన సంబంధించి విశ్వ విశ్వాని కళాశాలను సందర్శించిన జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్

## ఎడ్లపల్లి స్వాతి కి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం మార్కెట్ మిర్చి శాఖ సెక్రటరీ ఎడ్లపల్లి సతీష్ సతీమణి ఎడ్లపల్లి స్వాతి ఇటీవల అనారోగ్యంతో మరణించారు.వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు వరం: తుంకి రమేష్



శామీర్ పేట , ఏప్రిల్ 20: ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం గొప్ప వరంగా నిలుస్తుందని అలియాబాద్ పట్టణ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్ తెలిపారు. అలియాబాద్ పట్టణ పరిధిలోని మజీద్‌పూర్ గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సోమవారం భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా ఇల్లు లేని పేదలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇల్లు కోసం ఎదురుచూస్తున్న అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో 11వ వార్డు పట్టణ సభ్యుడు సామల జశ్వంత్ రెడ్డి, 10వ వార్డు పట్టణ సభ్యురాలు సరసం వనజ అశోక్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులు కుడుముల ఇందిరమ్మ, ఉద్దమర్రి అనసుజ, ఉద్దమర్రి సబిత గృహ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.అలాగే పట్టణ అభివృద్ధి మండలి సంచాలకుడు తుంకి భిక్షపతి, మాజీ గ్రామాధికారి ఏళ్ల మల్లేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ వెనుకబడిన వర్గాల విభాగం అధ్యక్షుడు గిర్మాపూర్ నర్సింగరావు గౌడ్, కనకదుర్గ అమ్మవారి దేవస్థానం అధ్యక్షుడు అబ్బగౌని భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్బగౌని జగదీశ్వర్ గౌడ్, అబ్బగౌని వినోద్ గౌడ్, కుడుముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. 20ఎస్ ఎమ్ పి టి 2 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న అలియాబాద్ పట్టణ అధ్యక్షుడు తుంకి రమేష్ తదితరులు

## బసవేశ్వర జయంతి వేడుకల్లో పాల్గొన్న

## ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కార్

**బసవేశ్వరుడు మానవత్వానికి, సమానత్వానికి, నిజాయితీతో కూడిన శ్రమకు మరియు సమసమాజ స్థాపనకు నిలువెత్తు స్ఫూర్తి**



నారాయణఖేడ్ ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ గ్రామంలో జగజ్యోతి బసవేశ్వర స్వామి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని బసవేశ్వర స్వామి విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించరూ అనంతరం గ్రామ ప్రజలందరికీ బసవ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.."కుల రహిత, సమానత్వ సమాజం కోసం కృషి చేసిన గొప్ప సంస్కర్త మహాత్మా బసవేశ్వరుడు. 'కాయకవే కైలాసం' (పనే దైవం) అని నమ్మి, శ్రమకు గౌరవాన్ని కల్పించిన ఆయన బోధనలు నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకం. ప్రతి ఒక్కరూ బసవేశ్వరుని అడుగుజాడల్లో నడుస్తూ, సమాజ అభ్యున్నతికి తోడ్పడాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినయ్, వార్డు సభ్యులు మరియు మల్లయ్య,వీరన్న, రామన్న,రావి,మల్లప్ప,అంజన్న, బానాపురం రాజు,రుక్మిణి గోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు,ఆనంద్ స్వామి,గ్రామ స్థానిక ప్రజా పెద్దలు ప్రతినిధులు,నాయకులుదమరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జగద్గురు పంచాచార్య జంగమ భవనం

## భూమి పూజ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నాగేష్ షెట్కార్

**సమసమాజ స్థాపన: కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించారు. అందరూ సమానమేననే "సమానత్వం" ఆయన సిద్ధాంతం**



నారాయణఖేడ్ ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని మంగళ్ పేట్ ఆర్టీసీ బస్ స్టాప్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన జగద్గురు పంచాచార్య జంగమ భవనం భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ శ్రీ నాగేష్ షెట్కార్ ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.వీరశైవ జంగమ గౌరవ అధ్యక్షులు శంకరయ్య స్వామి, సిద్దయ్య స్వామి, అధ్యక్షులు: శివకుమార్ స్వామి, జిల్లా: కార్యదర్శులు రేవనయ్య స్వామి, శ్రీశైలం స్వామి, నరేష్ స్వామి కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో పాటు నారాయణఖేడ్ మున్సిపల్ కౌన్సిలర్లు వివేకానంద, రాజు,కర్ర మహేష్ చౌహన్, శిలపల్లి రుక్మిణి గోపాలరెడ్డి మరియు నారాయణఖేడ్ జంగమ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20, ,( నేటి శుభోదయ) సింగరేణి వ్యాప్తముగా 11 ఏరియాలలో ప్రతీ ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్ లలో భాగముగా ఈ ఏడాది కూడా సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యం లో 2026-27 సంవత్సరంకు గాను 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు (బాలురు బాలికలకు) కొత్తగూడెం పరిసర ప్రాంతాల పిల్లలకు ఈ నెల 27 వ తారీఖు నుండి 21 మే 2026 వరకు అనుబవజ్ఞులైన శిక్షకులచే సమ్మర్ కోచింగ్ నిర్వహించబడునని, ఆసక్తి కలిగిన పిల్లలు (బాలురు బాలికలు) 27 ఏప్రిల్ 2025, సోమవారం ప్రకాశం స్టేడియం నందు ప్రారంభం అయ్యే సమ్మర్ కోచింగ్ క్యాంప్ కి హాజరు అయి తమ పేర్లను నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జిఎం (పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి. కిరణ్ కుమార్ పత్రికా ప్రకటన లో భాగముగా తెలిపారు. ఈ క్రింద తెలిపిన సమయాలలో తేదీ: 27 ఏప్రిల్ 2026 నుండి 21 మే.2026 వరకు ఆయా వేదికలలో జరుగునని తెలియజేయ దమయినది. క్రమ సంఖ్య క్రీడ స్థలశీ ఉదయం సమయం సాయంత్రం సమయం అథ్లెటిక్స్ ప్రకాశం స్టేడియం, కొత్తగూడెం 6.00 గం - 8.00గం5.30 గం - 7.00 గం,బాస్కెట్ బాల్ సిఈఆర్ క్లబ్, కొత్తగూడెం 6.00 గం - 8.00గం 5.30 గం - 7.00 గం,బాక్సింగ్/కరాటే ప్రకాశం స్టేడియం, కొత్తగూడెం 6.00 గం - 8.00గం 5.30 గం - 7.00 గం,ఫుట్ బాల్ ప్రకాశం స్టేడియం, కొత్తగూడెం 6.00 గం - 8.00గం 5.30 గం - 7.00 గం,వాలీబాల్ ప్రకాశం స్టేడియం, కొత్తగూడెం 6.00 గం - 8.00గం 5.30 గం - 7.00 గం ,ప్రకాశం స్టేడియం, కొత్తగూడెశీ 6.00 గం - 8.00గం 5.30 గం - 7.00 గం,డ్రాయింగ్ సింగరేణి హై స్కూల్ , కొత్తగూడెం 7.00 గం - 8.30గం ( ఉదయం మాత్రమే) పైన తెలిపిన ఆటలలో ఆసక్తి గల ఉద్యోగుల పిల్లలు ఆయా వేదికలలో, పైన తెలిపిన తేదీలు సమయాలలో పాల్గొని, క్రీడలలో నైపుణ్యం సంపాధించి ఈ వేసవి సెలవులను సద్వినియోగ పరచుకోవలసినది గా కొరడమైనది.

## కార్పొరేటర్ మాటేటి అరుణ ని పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 47వ డివిజన్ కార్పొరేటర్ మాటేటి అరుణ స్వల్ప అనారోగ్యంతో ఆరోగ్య హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం ఆరోగ్య హాస్పిటల్ నందు మాటేటి అరుణ నాగేశ్వరరావు ని పరామర్శించారు.డాక్టర్స్ తో మాట్లాడి సరైన చికిత్స అందించి త్వరగా కోలుకునేలా చూడాలని కోరారు.

## హసన్ పర్తిలో డబ్ల్యుడీసీసీబీ నూతన శాఖ ప్రారంభంచిన

**డిసిసి అధ్యక్షులు ఇనుగాల ఎంపీ,ఎమ్మెల్యే కెఎన్ అర్**



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 20 నేటి శుభోదయ: రైతులకు, సామాన్యులకు మరింత చేరువగా బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు.హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని పి.ఏ.సి.ఎస్ కార్యాలయ ఆవరణలో వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ (డబ్ల్యుడీసీసీబీ) నూతన శాఖను సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మరియు హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మరియు డబ్ల్యుడీసీసీబీ బ్యాంక్ సీఈవో వజీర్ సుల్తాన్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసిన అనంతరం బ్యాంక్ కార్యకలాపాలను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా నేతలు వారు మాట్లాడుతూ..రైతు సంక్షేమమే ధ్యేయంగా సహకార బ్యాంకులు పనిచేస్తున్నాయని, హసన్ పర్తి మండల ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఈ నూతన శాఖ ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు మరియు ఇతర బ్యాంకింగ్ సేవలు సులభంగా అందుతాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం సహకార రంగ బలోపేతానికి కట్టుబడి ఉందని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డబ్ల్యుడీసీసీబీ డి.డి రవీందర్,ఏవో అనురాధ, పి.ఏ.సి.ఎస్ ఇంచార్జ్ జగన్మోహన్ రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి పాల్గొన్నారు. వీరితో పాటు మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మాజీ కార్పొరేటర్ తోట రామారావు

## ని పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం సీనియర్ బిఆర్ ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్ తోట రామారావు స్వల్ప అనారోగ్యంతో ఇంటి వద్దే చికిత్స పొందు తున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం వారి ఇంటికి వెళ్ళి రామారావు ని పరామర్శించారు.సరైన చికిత్స తీసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలుటీజీఐ

## ఐసీ చైర్మన్ శ్రీమతి శ్రీ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో



సదాశివపేట ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేట మండలం పెద్దాపూర్ సర్పంచ్ మనీషా బాలరాజ్ గౌడ్, వార్డు మెంబర్లు పత్తి అనసూయ, బండరాజు,పడకండి శ్రీకాంత్ మరియు పెద్దాపూర్ గ్రామ పెద్దలు ఆంజనేయులు గౌడ్, నరహరి,రంగని శివకుమార్ ,రంగని కిరణ్ గౌడ్, చక్రపాణి, నల్ల రమేష్, వడ్ల నిరంజన్ ,అలివాద అరుణ్ ,ఎండి అశ్వక్, సల్మాన్ ,మక్సుద్ ,ఎం రవి, అఖిలేష్ గౌడ్ ,రాకేష్ గౌడ్, అంతం సంతోష్ ,శ్రావణ్ కుమార్, హరి ప్రసాద్ ,రంగని మల్లేశం ,సార సతీష్ కుమార్ మరియు మిగతావారు బిఆర్ఎస్ పార్టీ నుండి అధికార కాంగ్రెస్ పార్టీలోకి డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో కలవడం జరిగింది. అధికార పార్టీతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని భావించి కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ తోపాజి అనంత కిషన్, సి డి సి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, సదాశివపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, మాజీ బ్లాక్ అధ్యక్షుడు మగ్దూం పటేల్, కంబాలపల్లి భారతమ్మ బాబు, ఆంజనేయులు ,పెద్దాపూర్ ఉపసర్పంచ్ సందీప్, గ్రామ అధ్యక్షుడు బండ అరుణ్, బిక్షపతి, కొమరయ్య మరియు మిగతావారు పాల్గొన్నారు.

## విద్యార్థి నితిన్ కు తెలుగు కీర్తి పురస్కారం



ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యార్థి నితిన్ కు తెలుగు కీర్తి పురస్కారం లభించింది. కొందరు విద్యార్థులు అసాధారణ ప్రతిభతో అందరిని ఆకట్టు కుంటారు. అటువంటి విద్యార్థి నితిన్, ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం అన్నవరం ప్రాథమిక పాఠశాలలో 2 వ తరగతి చదువుతున్న నితిన్ వివిధ దేశాలు వాటి రాజధానుల పేర్లు చెప్పి ఆకట్టుకున్నాడు. ప్రపంచంలోని అన్ని దేశాలు వాటి రాజధానులతో పాటు, భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు వాటి రాజధానులు,తెలంగాణలోని అన్ని జిల్లాలు వాటి పేర్లు నిమిషాల వ్యవధి లోనే చకచకా చెప్పి తన ప్రభను చాటు తున్నాడు. చిన్నతనంలోనే నితిన్ తండ్రి మరణించాడు. అప్పటి నుండి తల్లి శిల్ప అంతా తానై నితిన్ ని తీర్చిదిద్దింది. ఒకవైపు తాను చదువుకుంటూనే నితిన్ ప్రతిభను గమనించి ప్రణాళిక ప్రకారం ప్రాక్టీస్ చేయించింది. ఇది గమనించిన శ్రీ హేమ ఆర్గనైజేషన్ వారు నితిన్ కు తెలుగు కీర్తి పురస్కారం అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నితిన్ ను ,తల్లి శిల్ప ను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## జిల్లా లోని మండల, పట్టణ,గ్రామ, బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



ఖమ్మం , నేటి శుభోదయ ::: జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియోజక వర్గాల వారీగా కో ఆర్డినేటర్ లగా ఖమ్మం నియోజకవర్గానికి చక్కిలం రాజేశ్వరరావు, పాలేరు నియోజకవర్గానికి బి యం వినోద్ కుమార్, మధిర నియోజకవర్గానికి నాగ సీతారాములు, వైరా నియోజకవర్గానికి కోటూరి మానవతారాయ్,సత్తుపల్లి నియోజకవర్గానికి దైదా రవీందర్ లను నియమించారు. టి పి సి సి ఆదేశానుసారం మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నియోజకవర్గ కో ఆర్డినేటర్ లకు సహకరించి కమిటీ నియామకాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కోరారు.

## సదాశివపేటలో భక్తిశ్రద్ధలతో బసవ జయంతి వేడుకలు

### బసవ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేట పట్టణంలో బసవ జయంతి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో, వైభవంగానిర్వహించబడ్డాయిఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సదాశివపేట పట్టణంలోని బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గురు బసవేశ్వరుడు సమాజానికి అందించిన సమానత్వం, సత్యం, నీతి విలువలు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం చౌకిమఠంలోని బసవేశ్వర భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే



పాల్గొని, భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు. సమాజంలో శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు.తరువాత రాజు వినోద్ ఆధ్వర్యంలో ఎడ్ల బజార్‌లోని బసవ భవన్‌లో జరిగిన పూజా కార్యక్రమానికి హాజరై, భక్తి వాతావరణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసవేశ్వరుడు చూపిన సద్గుణాలు, సేవా భావం ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలో ఉండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సమాజం అధ్యక్షులు చీల మల్లన్న, సత్యనారాయణ, కోశాధికారి వీరేశం, ఉపాధ్యక్షులు బసవరాజు, సలహాదారులు రాంశెట్టి, ఇతర సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోల్కూరు గ్రామంలో సదాశివని గుట్ట, శ్రీ సదాశివ దేవాలయ 21వ రథోత్సవము



సదాశివపేట ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి :కోల్కూరు గ్రామంలో సదాశివని గుట్ట, శ్రీ సదాశివ దేవాలయ 21వ రథోత్సవము కార్యక్రమంలో శ్రీమతి శ్రీ నిర్మల జయప్రకాష్ రెడ్డి పాల్గొనడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, సదాశివపేట మరియు సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్లు కూన సంతోష్ వనిత, అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ చిరు రేణుక, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న , సర్పంచులు ఒగ్గు శ్రీనివాస్, మోహన్, రాములమ్మ లక్ష్మయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ఏటిగడ్డ సంఘం నర్సింలు,నాయకులు బిట్ల ప్రేమ్, పిల్లోడు విశ్వనాథం, గుండు రవి, ఎగమామిడి రవి, కోల్కూరు గ్రామ పెద్దలు సుభాష్ రెడ్డి, మాణిక్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ధనరాజ్ , మరియు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మిగతావారు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు జావేద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల ప్రమాదంలో అకాల మరణం పొందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ లో కీలకనేత, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ కొరకు పనిచేసిన స్వర్గీయ మహ్మద్ జావేద్ కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర నాయకులు నాగుబండి రాంబాబు, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రాష్ట్ర ఇంచార్జి సుభాష్ యాత్రా, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బొల్లు కిషన్,లక్ష్మణ్ యాదవ్, అప్సర్ యూసఫ్ జై, కొత్తా సీతారాములు,జహంగీర్ ,లతో కలిసి హనుమంతరావు జావేద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ జావేద్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి,ముఖ్యంగా ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీకివ్ తీరనిలోటని, జావేద్ క్రమశిక్షణ గల నాయకుడని,కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పనిచేసిన వ్యక్తని,అందరితో కలివిడిగా ఉంటూ పార్టీకి ఎనలేని సేవలు అందించిన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.అదే విధంగా పార్టీలో వారి కుటుంబ సభ్యులకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తామని కాంగ్రెస్ అధినాయకుల ద్వారా తగు ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఓ బి సి సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు ముక్రం అలీ ఖాన్,అవేజ్, కార్పొరేటర్లు మలీధు వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్,మిక్కిలినేని నరేందర్, నగర కాంగ్రెస్ నాయకులు జాకీర్ హుస్సేన్, రఫీ,కరుణాకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మహాత్మా బసవేశ్వర 893 వ జయంతి ఉత్సవాలు




సదాశివపేట ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేట పట్టణంలోని స్థానిక వీరశైవ సమాజం ,చౌకీ మఠం, జగద్గురు పంచాచార్య బసవ సేవా సదన్ లో మహాత్మా బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని ఉదయం షఠస్థల ద్వజారోహణము, మహాత్మా బసవేశ్వరుడి చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించినట్లు అధ్యక్షులు చీలమల్లన్న అన్నారు. ఈనాటి బసవ జయంతి వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, టీజీఐ ఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, మండల అధ్యక్షులు చాట్ల సిద్ధన్న సామూహిక ప్రార్ధన కార్యక్రమం మరియు బసవచౌక్ వద్ద పుష్పన కార్యక్రమంలో పాల్గొన్నట్లు అధ్యక్షులు చీల మల్లన్న తెలియజేశారు.అదేవిధంగా ప్రధాన కార్యదర్శి పిల్లోడు విశ్వనాథం మాట్లాడుతూ మహాత్మ బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని నూతనంగా ఎన్నికైనటువంటి సదాశివపేట మున్సిపాలిటీ చైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ-సత్యనారాయణ దంపతులను అదేవిధంగా వైస్ చైర్ పర్సన్ రేణుక - చిరంజీవి దంపతులను మరియు ఉల్లిగడ్డ నాగరాజు ను ఆహ్వానించి సమాజం పక్షానసన్మానంనిర్వహించినట్లు తెలియజేశారు.తదుపరి మఠం నుండి సభ్యులందరూ కూడా బసవచౌక్ వద్దకు చేరుకొని అశ్వార్డు వద్ద షటస్థల ధ్వజారోహణము గావించి తదుపరి మాహత్మ బసవేశ్వర విగ్రహానికి పుష్పార్చన నిర్వహించినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి పులు మామిడి విరేశం,గౌరవ అధ్యక్షులు బోడగామ శ్రీశైలం, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, గంతల బసవరాజ్, దూది రామిశెట్టి, చందు స్వామి, రాచన్న స్వామి, ఈశ్వర్, నాగభూషణం, సంగమేశ్వర్ చీల రాజు,మహిళా భక్తులు మరియు సమాజ సభ్యులు పాల్గొన్నారు.




## 44 వ డివిజన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 44 వ డివిజన్ లో సోమవారం పలు అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు అని డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు పాలెపు వెంకటరమణ తెలిపారు. స్థానిక 44 వ డివిజన్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చే మయూరి సెంటర్ నుండి బాబురావు పెట్రోల్ బంక్ వరకు రూ 1. 50 కోట్ల రూపాయల తో మెయిన్ డ్రైన్ కు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగల చైర్మన్ రాయల నాగేశ్వరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ , డిసిసి నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు పాలెపు వెంకటరమణ, ఇతర కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అభివృద్ధి అంటే తుమ్మల, తుమ్మల అంటే అభివృద్ధి అనే విధంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.

## కూచిపూడి నృత్య నీరాజనం నాట్యాచార్యులు అంజయ్య గౌడ్ శిష్య బృందం మెప్పు




అమీన్‌పూర్, ఏప్రిల్ 20:( నేటి శుభోదయ)శ్రీ వైష్ణవి ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య నీరాజనం, డాన్స్ ఐకాన్ అవార్డు ప్రదాన కార్యక్రమం ఆదివారం త్యాగరాజు గాన సభలో కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాంప్రదాయ కళలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.అమీన్‌పూర్ బీరంగూడ ప్రాంతానికి చెందిన శృతిలయ కూచిపూడి ఆర్ట్ అకాడమీకి చెందిన విద్యార్థులు నాట్యాచార్యులు అంజయ్య గౌడ్ శిక్షణలో అద్భుతమైన నృత్య ప్రదర్శనలు అందించారు. శిష్యబృందం సాంప్రదాయ నాట్య భంగిమలు, అభినయంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది.కార్యక్రమం ముగింపులో శ్రీ వైష్ణవి ఆర్ట్ థియేటర్స్ నిర్వాహకులు నాట్యాచార్యులు అంజయ్య గౌడ్‌తో పాటు ఆయన శిష్యులను జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు కళాభిమానులు, ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సంగారెడ్డిలో ఘనంగా బసవేశ్వర జయంతి

### మహాత్మా బసవేశ్వరుడికి పూల మాలలు సమర్పించి నివాళులు అర్పించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి



సంగారెడ్డి ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి :మహాత్మ బసవేశ్వర జయంతి సందర్భంగాటీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డిలోని బసవేశ్వర విగ్రహాలకు పూల మాలలు సమర్పించారు.మొదట సంగారెడ్డి పట్టణంలోని ఎలక్ట్రిసిటీ కార్యాలయంలో ఉన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.ంతరువాత బైపాస్ రోడ్డులోని బసవేశ్వర విగ్రహానికి ఆమెపూలమాలలు సమర్పించారు.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాయకమే కైలాసం అని మహాత్మా బసవేశ్వరుడు శ్రమ యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పాడన్నారు. సామాజిక సంస్కరణ కోసం, సామాజిక అసమానతలు, కుల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్తగా బసవేశ్వరుడి పాత్రను నిర్మల జగ్గారెడ్డి కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్, నాయకుడు కూన సంతోష్, కౌన్సిలర్లు వంశీ, హరిష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి

### ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20,( నేటి శుభోదయం), ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కింద చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాదు నుండి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొన్ని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 95 శాతానికి పైగా పూర్తయిందని, తెలంగాణలో కూడా అదే స్థాయిలో పురోగతి సాధించేందుకు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈఆర్ఓలు, ఏఈఆర్వోలు తమ పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓలు), సూపర్వైజర్లకు స్పష్టమైన దిశానిర్దేశం అందిస్తూ క్షేత్రస్థాయిలో పనులను క్రమబద్ధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల ఏజెంట్ల నియామకం పై ఇప్పటికే ఆయా పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినందున, వారి సహకారాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలోని బిఎల్ఓలతో సమన్వయం పెంచుకుని మ్యాపింగ్ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించేందుకు ముందుకు రావడం ద్వారా మిగిలిన ప్రాంతాల్లో పనులను వేగంగా పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌ను ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, ఇతర జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో ముఖ్యంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ, కొత్తగూడెం పట్టణాల్లో మ్యాపింగ్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. బిఎల్ఓలు, సూపర్వైజర్ల సమన్వయంతో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, వారం రోజుల్లో గణనీయమైన పురోగతి సాధించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రతిరోజూ పురోగతిని సమీక్షిస్తూ అవసరమైన మార్గదర్శకాలు అందజేస్తామని తెలిపారు . ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డీఓ మధు, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ లో వంట గదులు- వసతిగృహాల పరిశీలన

### -ఎన్.శంకర్,మండల విద్యాధికారి,



సదాశివపేట ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేట పట్టణంలో గల కస్తూరిబా బాలికల పాఠశాల కేజీబీవీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా వంట గదులు, వసతిగృహాలు భౌతిక తనిఖీ నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.పరిశుభ్రత,పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి,ఆహార పదార్థాలు శుభ్రంగా ఉండాలని, విద్యార్థినులకు వసతులు మెరుగుపరచడంలో పాఠశాల సిబ్బందికి అవగాహన కల్పించడం తెలిపారు. విద్యార్థినులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం ముఖ్య లక్ష్యంగా, మండలంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలో "వంటగది & పారిశుధ్య డ్రైవ్" విజయవంతంగా నిర్వహించబడిందని,ఈ కార్యక్రమం కింద హాస్టల్ వంట గదుల పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ విధానం, వంట చేసే విధానాలు, నీటి వనరుల పరిశుభ్రత, మలినాల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేకదృష్టిసారించబడిందని, విద్యార్థులకు శుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా సూచనలు ఇవ్వబడినవి అని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈసందర్భంగా తాను మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం, భద్రత పట్ల ఎలాంటి రాజీ ఉండదని, హాస్టళ్లలో పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించాల్సిందిగా సిబ్బందిని ఆదేశించడం జరిగిందని, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని, లోపాలు గుర్తించిన హాస్టళ్లలో మెరుగుదల చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ డ్రైవ్‌లో కేజిబివి పాఠశాల ఎస్.ఓ లలిత , టీచర్స్, ఎంఆర్సి స్టాఫ్ అక్బర్, సిఆర్పి రాజేశ్వర్,సిబ్బంది మరియు విద్యార్థినులు చురుకుగా పాల్గొనడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.



## శ్రీఇందు ఇంజనీరింగ్ కళాశాలలో దారుణం

### విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ శ్రీ ఇందు ఇంజనీరింగ్ కాలేజ్ ని బ్యాండ్ చేయాలని డిమాండ్

### హాల్ టికెట్ఇవ్వకపోవడంతో బీటెక్ విద్యార్థి ప్రణీత్ ఆత్మహత్య

### విద్యార్థి మృతదేహంతో కళాశాల ముందు విద్యార్థి సంఘాల ఆందోళన



ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 20:ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శేరిగూడ సమీపంలోని శ్రీ ఇందు ఇంజనీరింగ్ కళాశాలలోదారుణ మైన సంఘటన చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే కేవలం5000 అటెండెన్స్ ఫీజు కట్టకపోవ దంతో విద్యార్థికి ఎగ్జామినేషన్ హాల్ టికెట్ ఇవ్వని శ్రీ ఇందు కళాశాలయాజమాన్యం శ్రీ ఇందు ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదివే ప్రణీత్ (22)అనే విద్యార్థి ఎప్పుడు మంచి మార్కులతో పాస్ అయ్యి మంచి ఉత్తీర్ణతతో ప్రథమ శ్రేణిలో ముందేడే విద్యార్థిహాల్ టికె ట్ ఇవ్వకపోవటంతో ఇక ఎగ్జామ్స్ రాయలేనని తీవ్ర మాస్తాపానికి గురై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు శ్రీఇందు కళాశాల ముందు పలు విద్యార్థి సంఘాల ఆందోళన విద్యార్థిని కాలేజీ యజమాన్యం అటెండెన్స్ ఫీజు వేధింపుతోనే ఆత్మీహత్య చేసుకున్నాడని ఆరోపిస్తూ మీడియా ముందు బోరున విలపించిన తల్లిదండ్రులు అటెండన్స్ ఫీజు కట్టలేదని హాల్ టికెట్ ఇ వ్వకపోవ దంతోనే తమ కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసిన మృతుని త ల్లి దండ్రులు పోస్టుమార్టం చేసి మృతదేహాన్ని బంధువులకు అప్పచెప్పమని ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు విచారణ చేస్తున్నామని ఇబ్రహీంపట్నం ఏసీపి కేపీవీ రాజు సీఐ మహేందర్ రెడ్డితెలిపారు.

## 22న జాబ్ మేళా నిర్వహణ

### : జిల్లా ఉపాధి అధికారి ఎన్.మాధవి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం సి.ఎం.ఆర్. టెక్స్టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఏప్రిల్ 22న (బుధవారం)ఉదయం 10 గంటలకు ఖమ్మం హవేలీ రెస్టారెంట్ కు ఎదురుగా ఉన్న టీటీడీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.హ్యూమన్ రిసోర్స్ (మెల్) ఒక ఉద్యోగానికి ఎంబిఏ హెచ్ఆర్ డిగ్రీ అర్హత గల వారు, కస్టమర్ సేల్స్ అసోసియేట్ (మేల్,ఫీమేల్) (30) ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి. అర్హత గలవారు, కస్టమర్ రిలేషన్ షిప్ ఎగ్జిక్యూటివ్ (ఫీమేల్) ఒక ఉద్యోగానికి ఎస్.ఎస్.సి./ఇంటర్ అర్హత గల వారు అర్హులని ఎంపికైన వారికి వేతనం 12 వేల నుండి 35 వేల వరకు ఉంటుందని తెలిపారు. మొత్తం 32 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఆసక్తి అర్హత గల 35 సంవత్సరాల లోపు వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు స్టోర్ మేనేజర్ సెల్ నెంబర్ 7670901539 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రజావాణిలో(48)ఫిర్యాదులు జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఏప్రిల్ 20:సోమవారం జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (48) ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్న విస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ08,ఇతర శాఖలు -40 , మొత్తం 48 దరఖాస్తులు అందాయి.అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ఎక్కడ కూడా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం చేయకుండా ఉండకూడదని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి( రెవెన్యూ),జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణికి 48 ఫిర్యాదులు

**ప్రజావాణిలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశం:కలెక్టర్ సి.నారాయణరెడ్డి.**



రంగారెడ్డి,ఏప్రిల్ 20(నేటి శుభోదయ):ప్రజావాణికి(48)ఫిర్యాదులు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (48) ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్న విస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ08,ఇతర శాఖలు -40,మొత్తం 48 దరఖస్తులు అందాయి.అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ..వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని,ఎక్కడ కూడా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం చేయకుండా ఉండకూడదని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి( రెవెన్యూ),జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజానికి మార్గదర్శి బసవేశ్వరుడు

**ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



సంగారెడ్డి ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి :సమానత్వం, సామాజిక న్యాయం, మహిళలకు గౌరవస్థానం కల్పించడం వంటి మహోన్నత సిద్ధాంతాలతో సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు శ్రీ బసవేశ్వరుడు అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పేర్కొన్నారు. కుల వివక్షను నిర్మూలించి సమాన హక్కుల కోసం పోరాడిన మహనీయుడిగా ఆయన బసవేశ్వరుడినికొనియాడారు. బసవ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బైపాస్ వద్ద ఉన్న బసవేశ్వర విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా విద్యుత్ కార్యాలయం ఎదుట ఉన్న బసవేశ్వర విగ్రహానికి కూడా పూలమాల వేసి గౌరవ నివాళులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో విజేందర్ రెడ్డి, రామప్ప, జిల్లా అధికారి జగదీష్, నర్సింలు, నాగరాజ్ గౌడ్, కౌన్సిలర్లు నవీన్, పొన్న రాజేందర్ రెడ్డి, జలేందర్, దశరథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ విష్ణు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయంలో 7వ సోమవారం అన్నదానం

**అన్నదాన ప్రభువు పూజారి కృష్ణ ముదిరాజ్.**

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 20:మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామిదేవాలయంలో7వసోమవారం రోజు గౌడ సంఘంపెద్దలు దాతల సహకారంతో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహి స్తున్న శివస్వాముల గురుస్వామి లొంగరి యాదగిరి ఈసోమవారం అన్నదాన ప్రభువు పూజారి కృష్ణ ముదిరాజ్ సహకారంతో ముందుగా కంఠమహేశ్వరస్వామికి శివలింగానికి ప్రత్యేకపూజలు చేసిన శివస్వాముల గురుస్వామి లొంగరీ యాదగిరి అన్నదాన ప్రభువుపూజారి కృష్ణ ముదిరాజ్ ఉప సర్పంచ్ నుకంరాజు ముదిరాజ్ గౌడ సంఘం పెద్దలు గ్రామస్తులు శివభక్తులు అనంతరం అ న్నదానకార్యక్రమం నిర్వహించారు భక్తులకు దగ్గర ఉండి అన్నప్రసాదం వట్టించిన భక్తులు నూకం రాజు ముదిరాజ్ ఎన్నుదుల మహేష్ దొడ్డి జంగయ్య అన్నదాన కార్యక్రమంలోఅయ్యప్పస్వాముల గురుస్వామి కావలి శ్రీనివాస్ ముదిరాజ్ లొంగరీ దాసు భక్తులు వెదిరె రమణారెడ్డి అంతటిరాజుగౌ డ్ వైయస్సార్ మాధగోని జంగయ్య గౌడ్ సుంకరి జంగయ్యగౌడ్ పాండాల రాములు గౌడ్ పల్లె శ్రీ నివాస్ గౌడ్ మెండు వెంకటరెడ్డి అంతటి జానకి గౌడ్ పాశం బాలరాజు గౌడ్ మాడపాకుల కృష్ణ బూర రాజు రమేష్ లింగం మద్ది బాషా భక్తులు తదితరులుపాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి

**ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20,( నేటి శుభోదయ ),ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కింద చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాదు నుండి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ పీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొన్ని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 95 శాతానికి పైగా పూర్తయిందని, తెలంగాణలో కూడా అదే స్థాయిలో పురోగతి సాధించేందుకు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈఆర్ఓలు, ఏఈఆర్వోలు తమ పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓలు), సూపర్వైజర్లకు స్పష్టమైన దిశానిర్దేశం అందిస్తూ క్షేత్రస్థాయిలో పనులను క్రమబద్ధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల ఏజెంట్ల నియామకంపై ఇప్పటికే ఆయా పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినందున, వారి సహకారాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలోని బిఎల్ఓలతో సమన్వయం పెంచుకుని మ్యాపింగ్ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించేందుకు ముందుకు రావడం ద్వారా మిగిలిన ప్రాంతాల్లో పనులను వేగంగా పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌ను దమ్మపేట తాసిల్దార్ కార్యాలయం నుండి ఐటీడీఏ పీవో మరియు తాసిల్దారులు, ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెంచాలి

**రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్ చొంగ్తు**



సంగారెడ్డి, ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి :రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్. చొంగ్తు సోమవారం సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి, ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని విభాగాల హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ లతో సమావేశమై ఆయా విభాగాల పనితీరు, రోగులకు అందుతున్న సేవల నాణ్యత, డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలు, తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం పెంచడం అత్యంత ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. ప్రతి వైద్యుడు బాధ్యతతో, సేవా దృక్పథంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. రోగులకు సమయానికి నాణ్యమైన చికిత్స అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు.డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పేషెంట్‌కు సంబంధించిన వివరాలు అవుట్‌పేషెంట్/ఇన్ పేషంట్ ప్రిస్క్రిప్షన్లు, ల్యాబ్ రిపోర్టులు, ఫార్మసీ వివరాలు తదితర అన్ని సమాచారం తప్పనిసరిగా హెల్త్ ప్రొఫైల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ విధానం ద్వారా రోగి ఎక్కడైనా చికిత్స పొందినప్పటికీ పూర్తి ఆరోగ్య చరిత్ర అందుబాటులో ఉండి, సరైన వైద్య సేవలు అందించడానికి సులభతరం అవుతుందని తెలిపారు. సైకియాట్రిక్, జెరియాట్రిక్, అడిక్షన్ మరియు ట్రాన్స్ జెండర్ రోగులకు ప్రత్యేక కౌన్సిలింగ్ సేవలు అందించాల్సిందిగా సూచించారు. ఇందుకోసం సామాజిక సోషల్ వర్కర్, కౌన్సిలర్ ను ఏర్పాటు చేసుకోవడానికి చర్యలు చేపట్టాలన్నారు. క్యాన్సర్ డే కేర్ సెంటర్ లో క్యాన్సర్ పేషెంట్లకు తగిన వైద్య చికిత్సలు అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవా లన్నారు. అవుట్‌పేషెంట్ సేవలు (ఫ్లాం) అన్ని ఒకే చోట సౌకర్యవంతంగా ఉండేలా ఏర్పాటు చేయడానికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని టీజీఎంఎస్ ఐ డి సీ ఇంజనీర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ చికిత్స విభాగం, అడిక్షన్ ట్రీట్మెంట్ సెంటర్, జీరియాట్రిక్ విభాగాలను,క్రిటికల్ కేర్,ఫార్మసి, అవుట్‌పేషెంట్ సేవలను ప్రత్యక్షంగా పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. నరేంద్ర కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వసంత్ కుమార్, డా. అనిల్ కుమార్, వివిధ విభాగాల హెచ్ ఓ డీలు, టీజీ ఆన్‌లైన్ బృందం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పోసాన్ పల్లి గ్రామంలో శ్రీ బీరప్ప - కామరతి కళ్యాణ మహోత్సవం

**కన్నుల పండుగగా కల్యాణం వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**బీరప్ప స్వామి దివ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి కురుమ సంఘం నాయకులు**



కొమురవెల్లి, 20 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం పోసాన్ పల్లి గ్రామంలో కురుమ కులస్తుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ బీరప్ప-కామరతి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు, ఈ కార్యక్రమం పొసన్ పల్లి కురుమ సంఘం అధ్యక్షుడు పుల్ల రాయుడు, పెద్ద కుర్మ రాసురి మల్లయ్య, చిన్న కుర్మ పొన్న బుచ్చయ్య, పుల్ల కుమార్, జమున ముత్తయ్య నేతృత్వంలో ఈ కార్యక్రమాలు ఘనంగా నిర్వహింస్తున్నారు, ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా మంద పోచమ్మ పూజ, మహిళ తీయుట, గద్దెగొర్రెను చేయుట, బియ్యం సుంకుపట్టుట, గంగకు పోవుట రాత్రి లగ్నం, బోనాలు తీయుట, బీరప్ప కామరాతి కళ్యాణం, మంద మీద సరుగు వేయుట, గావు పట్టుట, కాశి రామక్క కథ, గ్యారడి వేషం, ఎల్లమ్మ వేషం, సింగం రాత్రికి నాగవెల్లి బోనాలు, అక్క మహంకాళి బోగన్న బీరప్ప కామరాతి వేషాలు, గొర్ల లగ్గాలు, భయ్యన్నకు చేయుట, మైలలు తీయుట, రస్తు పంచుట, లాంటీ కార్యక్రమాలు ఘనంగా నిర్వహింస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి వస్తు రూపేణా, దన రూపేనా సహాయం చేసిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పండుగను తిలకించడానికి వచ్చిన భక్తులకు, అలాగే గ్రామ ప్రజలపై మా కుల దేవుడు శ్రీ బీరప్ప ఆశీర్వాదం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోసాన్ పల్లి కురుమ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న చెల్మెడ నుండి ఖమ్మంపల్లి వరకు బీటి రోడ్ 1-కోటి 65-లక్షలతో నిర్మాణం



మునిపల్లి ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని చిన్న చెల్మెడ గ్రామం లోబిటి రోడ్ నిర్మాణం మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని చిన్న చెల్మెడ గ్రామం లోచిన్న చెల్మెడ నుండి ఖమ్మంపల్లి వరకు బీటి రోడ్ 1-కోటి 65-లక్షలతో నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ యం. సుధాకర్ రెడ్డి మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మండల అధ్యక్షులు సతీష్ కుమార్, గ్రామ సర్పంచ్ రుద్ర గాయత్రి, సీనియర్ మండల నాయకులు టి. సంగన్న, మక్సూద్ పటేల్, రసూల్ పటేల్, గుడ్డు పటేల్, తాజా మాజీ ఎంపీటీసీ పాండు, ఖమ్మంపల్లి సర్పంచు గుజ్జరి పాండు, గోపులారం సర్పంచ్ మల్లేశం, రేగోటి నరేష్ కుమార్, మునిపల్లి 2 వ వార్డ్ సభ్యులు ప్రభు గౌడ్, మండల నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీ సీఎం జన్మదిన వేడుకలు

**దమ్మపేటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు**



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ-:తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని దమ్మపేట మండలంలో టిడిపి నాయకులు వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షుడు ఎండి వలీపాషా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు చిర్రి ధర్మారావు, హమాలి వర్కర్స్ అధ్యక్షుడు భోగి సత్యం, బంధం శ్రీనివాసరావు, సజ్జ అనంత్, చక్రపు ప్రసాద్ , షేక్ మౌలాలి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పొద్దు తిరిగుడు (సన్ఫ్లవర్) కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ యం. సుధాకర్ రెడ్డి,



రాయికోడ్ ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం లోని మార్కెట్ యార్డు లో పొద్దు తిరిగుడు (సన్ఫ్లవర్), మార్క్‌ఫెడ్ వారి సౌజన్యంతొ పిఎసిఎస్ వారి ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సంఘం లి. చెల్మెడ కలాన్ వారిచే పొద్దు తిరిగుడు (సన్ఫ్లవర్) కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ యం. సుధాకర్ రెడ్డి, గ్రంథాలయం చైర్మన్ అంజయ్య ఇందుకు ప్రభుత్వం మద్దతు ధర 7721/- గా తేమ 9% మించి ఉండకూడదని. ప్రజలు దళారులని నమ్మి తక్కువ ధరకు విక్రాంచకుండ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం లో విక్రహించి రైతులు లాభం చెకురలాని కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఏఎంసి చైర్మన్ సుధాకర్ రెడ్డి అన్నారు, ఇందులో పాల్గొన్న ఆత్మ కమిటీ చైర్మన్ కాచూరి రావు, ఏఎంసి వైస్ చైర్మన్ వినయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆలయ చైర్మన్ సతీష్ కుల్కర్ని, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సిద్దన్న పటేల్, మాజీ జడ్పీటీసీ మల్లికార్జున్ పటేల్, మాజీ ఎంపీపీ బస్వరాజ్ పటేల్, మాజీ సర్పంచ్ కేదారనాథ్, సుభాష్ పటేల్, మండల అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మాజీ సర్పంచ్ సతీష్ ప్రభాకర్ సంగమేశ్వర్ బాబు, వ్యవసాయ అధికారి, మండలం లోని ఏ ఈ ఓ లు, పిఎసిఎస్ సెక్రటరీ శివ రెడ్డి, నాయకులు వినోద్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ శ్రీ బసవేశ్వరుని ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి : బిసి అభివృద్ధి అధికారి జ్యోతి



ఖమ్మం, నేటి శుభోదయ ::: మహాత్మ శ్రీ బసవేశ్వరుని ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి.జ్యోతి అన్నారు.కలెక్టరేట్ లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మహాత్మా శ్రీ బసవేశ్వరుని జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులతో కలిసి పాల్గొనీ జ్యోతి ప్రజ్వలన చేసి బసవేశ్వర చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జీవీ కృష్ణారావు, ఎం.నందిని, ఆర్.భాగ్యమ్మ, బి.నరేష్ కుమార్, బి.భార్గవ్, ఆర్. భరణి, రాజేంద్ర ప్రసాద్, కె.కోటేశ్వరరావు, జికేవి బలరాంశ్రీ, బి.సాయి విజయ్, బీసీ కుల సంఘ నాయకులు మహాత్మ శ్రీ బసవేశ్వర విశిష్టతను, వారి జీవిత ఆశయాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ

**ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఫిర్యాదులు స్వీకరించిన అదనపు.ఎస్పీ.**

**సమస్యల పరిష్కారానికి సంబంధిత ఎస్.హెచ్.ఓలకు ఆదేశాలు: అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావు**




సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావు ఫిర్యాదులను స్వీకరించారు. వారి సమస్యలను ఓపికగా విని, సంబంధిత అంశాలపై ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, మీ సమస్యలకు స్థానిక పోలీస్ స్టేషన్‌లలో పరిష్కారం లభించనప్పుడు ఎలాంటి భయాలు లేకుండా, ఎలాంటి మధ్యవర్తుల అవసరం లేకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## వేసవి సెలవుల్లో ఊరికి వెళ్తున్నారా జరభద్రం! సంగారెడ్డి జిల్లా పోలీసులు

**వేసవి కాలంలో చెరువులు, కుంటల వద్ద ఈతకు వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి**

**రానున్న 23 రోజులలో ఎండ తీవ్రత అధికం**

**జాగ్రత్తలు పాటించాలి: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్.**



సంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి :వేసవి సెలవుల దృష్ట్యా పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో చాలామంది తమ సొంత గ్రామాలకు లేదా ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు చేస్తుంటారు. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకుని దొంగలు చోరీలకు పాల్పడే అవకాశం ఉన్నందున, ఊరికి వెళ్లే వారు అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. వేసవి సెలవుల్లో పిల్లలు చెరువులు, కుంటలు వంటి లోతట్టు ప్రాంతాలకు ఈతకు వెళ్లే సందర్భంలో లోతైన ప్రాంతాలు, తెలియని ప్రదేశాలు ప్రమాదకరమని, తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు. రానున్న రెండు నుంచి మూడు రోజులలో రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో ప్రయాణాలు చేయకూడదని అన్నారు. వేసవి కాలంలో పాటించవలసిన జాగ్రత్తలు జిల్లా పోలీసుల సూచనలు: ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే బ్యాంక్ లాకర్లలో భద్రపరచడం మంచిది.ఊరికి వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. ద్విచక్ర వాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్క్ చేయాలి; రోడ్డుపై నిలపరాదు. విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక విషయాల సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు. బయట పార్క్ చేసే వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ కూడా వేయాలి. ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టమ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ఉత్తమం. సీసీ కెమెరాలను ఇంటర్నెట్‌కు అనుసంధానం చేస్తే మొబైల్ ద్వారా ఎక్కడి నుంచైనా ఇంటిని పర్యవేక్షించవచ్చు.తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు ప్రజలు సహకరించాలి. సమీప పోలీస్ స్టేషన్ అధికారులు, ఇతర అధికారుల ఫోన్ నంబర్లు సెల్ ఫోన్‌లో సేవ్ చేసుకోవాలి.అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తుల గురించి డయల్ 100 లేదా సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలి.సుదూర ప్రాంతాలకు వెళ్తున్నప్పుడు సమీప పోలీస్ స్టేషన్‌లో మీ వివరాలు నమోదు చేయడం మంచిది.ప్రయాణాల్లో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలి.చెరువులు, కుంటలలో ఈతకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి; తెలియని ప్రదేశాల్లో ఈతకు వెళ్లకపోవడం మంచిది.ఎండ తీవ్రత అధికంగా ఉండే మధ్యాహ్న సమయంలో ప్రయాణాలు వాయిదా వేసుకోవడం ఉత్తమం.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే.

**రైతుకు మద్దతు ధర కల్పించడమే ప్రధాన లక్ష్యం. దళారుల ఉచ్చులో పడి రైతులు ఆర్థికంగా నష్టపోవద్దు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ లక్ష్మీదేవిపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 20,( నేటి శుభోదయ),మొక్కజొన్న రైతులకు మద్దతు ధర కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవడమే ప్రధాన లక్ష్యమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలపరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఎవరణలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు సరైన ధర కల్పించాలనే ఉద్దేశంతో నియోజకవర్గ పరిధిలో రెండు కేంద్రాల ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందని తెలిపారు. రైతులు తమ పంటను దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. నియోజకవర్గంలోని రైతుల ఇబ్బందులను గమనించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ కేంద్రాలను మంజూరు చేయించామని పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా తూకం, నగదు చెల్లింపుల విషయంలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ నియోజకవర్గ రైతాంగానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తహసీల్దార్ శిరీష, ఆర్ఐ కృష్ణ, హరీష్, సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మిపతి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, స్థానికులు రాంబాబు, లక్ష్మణ్, కళ్యాణి, పాషా, తహసీల్దార్, చింటూ, నూనావత్ గోవిందు, మిర్యాల రాము, ప్రసాద్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



## తంగడపల్లి గ్రామంలో 2 ఇందిరమ్మ ఇళ్ల గృహా ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న టిజి ఐ ఐ సి చైర్మన్ శ్రీమతి శ్రీ నిర్మల జయప్రకాశ్ రెడ్డి



సదాశివపేట ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేట మండలంలోని తంగడపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాలకు టీజీఐ ఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాష్ట్ర సిద్ధన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మనుపల్లి సత్యనారాయణ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ కంబాలపల్లి ఆంజనేయులుగ్రామ సర్పంచ్ శేఖర్, ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు మాజీ సర్పంచ్ సంగమేష్ తంగడపల్లి గ్రామ నాయకులు వారి బంధువులు పాల్గొనడం జరిగింది

## కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




రాజేంద్రనగర్,ఏప్రిల్20(నేటి శుభోదయ):పేదింటి ఆడపడుచులు పెళ్లిళ్లు చేసుకోవడంలో అనేక ఇబ్బందులు పడుతున్న దానిని గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడం ఎంతో గొప్ప విషయం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.సోమవారం గండిపేట మండలంలో కల్యాణలక్ష్మి,శాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి ముఖ్య అతిథిగా హాజరైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ 104 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి,శాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాలు పేద పదోతరగతి,మైనారిటీ కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉండి,వారి వివాహ ఖర్చుల భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పిసిసి అధికార ప్రతినిధిని ముంగి జైపాల్ రెడ్డి,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్,నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్,గండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,గండిపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్,మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి,రామేశ్వరం నరసింహ,అమరేందర్ రెడ్డి,కృష్ణ,కృషన్,మాజీ కౌన్సిలర్లు,మాజీ సర్పంచులు,వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ (బీ) హాస్టల్లో సంక్షేమ వారోత్సవాలు ఘనంగా ప్రారంభం




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల యాక్షన్ ప్లాన్) లో భాగంగా ఏప్రిల్ 20 నుండి 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సంక్షేమ వారోత్సవాలు" కార్యక్రమం సోమవారం ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్‌బి లో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ గీతాన్ని ఆలపించి, సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ మరియు పోస్టర్లను చూపిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, విద్యా అవకాశాలు, సంక్షేమ పథకాలు, హాస్టల్ అభివృద్ధి చర్యలపై విద్యార్థులతో సమగ్రంగా చర్చించారు. అలాగే వారం రోజులపాటు నిర్వహించనున్న వివిధ కార్యక్రమాల వివరాలను విద్యార్థులకు తెలియజేశారు.మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత, శానిటేషన్, పర్యావరణ పరిరక్షణ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్విరాన్మెంటల్ అండ్ శానిటేషన్ ఇంజనీర్ ఎం. శ్రీనివాసరావు ని ముఖ్య అతిథిగా ఆహ్వానించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో తమ బాధ్యతను గుర్తించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రతిరోజు రెండు పూటలా స్నానం చేయాలని, భోజనం చేసే సమయంలో చేతులను సబ్బుతో గాని, లిక్విడ్ తో గాని పరిశుభ్రంగా కడుక్కోవాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి గోర్లు కత్తిరించుకోవాలని, నెలకు ఒకసారి హెయిర్ కటింగ్ చేపించుకోవాలని, టాయిలెట్స్ కి వెళ్ళినప్పుడు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని, చర్మవ్యాధులు రాకుండా బట్టలు శుభ్రంగా ఉతికి ఆరబెట్టుకోవాలని, ఇలా వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తే ఎలాంటి అనారోగ్యాలకు లోను కాకుండా ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి సిబ్బంది నరేష్, వెంకన్న, శంకర్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె




దమ్మపేట ప్రతి నిధి నేటి శుభోదయ-: దమ్మపేట మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద సోమవారం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజలకు మరింత సులువుగా అంగన్వాడి సెంటర్ ద్వారా సేవలందించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు ఇవ్వడం జరిగింది అన్నారు. మొబైల్ యాప్ ద్వారా ప్రతీ రిపోర్ట్, ప్రతీ స్టాకు, ప్రతీది నమోదు చేయబడుతుంది అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఒక మంచి కార్యక్రమం శ్రీకారం చుట్టినందుకు సంతోషంగా ఉంది అన్నారు. ఎందుకంటే రేపటి నుండి ఒక మెసేజ్ రూపంలో రిపోర్ట్ పంపే విధంగా మీరు చేయబోతున్నారు అన్నారు, ఉదయం లేచిన దగ్గర నుండి సాయంత్రం పడుకునే అంతవరకు కూడా అంగన్వాడి టీచర్ల ఆలోచన అంతా కూడా పుట్టినటువంటి బిడ్డల మీద దృష్టి పెడతారు అన్నారు, అనునిత్యం ఏదైనా మెసేజ్ రూపంలో పంపాలన్నా అక్కడ కనెక్టివిటీ లేకపోవటం ఇబ్బందులు ఉండేవి. తెలంగాణ ముఖ్యమంత్రి వర్యుల సమక్షంలో అంగన్వాడీ టీచర్ల జీత భత్యాలు పెంచాలి అనే డిమాండ్ ఉంది అని అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడటం జరిగింది అన్నారు. 100 శాతం టాయిలెట్లు అంగన్వాడీ కేంద్రాలకు కట్టించడం జరిగింది అన్నారు, పిల్లలను మంచిగా తయారు చేసే బాధ్యత మీదే అన్నారు, అమ్మ ఒడి అంటే అంగన్వాడి బడి అనే బాధ్యత మీరే అని, మీరు అంగన్వాడీ టీచర్స్ అయినందుకు నాకు తెలిసి మీరు పూర్వజన్మ సుకృతంగా భావించాలి అన్నారు. పోషణ్ పక్వాడ్ 99 రోజుల ప్రణాళికలో భాగంగా సెల్ ఫోన్లు పంపిణీ, పిల్లలకు చక్కని మీరు సర్వీస్ అందించాలని అన్నారు, పిల్లలలో వెన్నెముక, మెల్లకన్ను లోపాలను అబ్జర్వ్ చేయడం ఇంపార్టెంట్ అన్నారు, ఎందుకంటే తల్లిదండ్రుల కంటే ముందుగానే మీరు గమనించాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఎం.పి.డి.ఓ రవీందర్, కార్యదర్శి బండి అనంత కుమార్, కక్కిరాల రమేష్, రావు గంగాధరరావు, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, సత్యనారాయణ, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, రూపా రాంబాబు, దాసరోజు సరిత రామారావు, బద్దె వెంకటలీల, ధర్మసోతు పద్మ, పూనెం పోలమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరోజు రామబ్రహ్మం, అయ్యప్ప, వనమాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## సదాశివపేట మున్సిపల్ కో -ఆప్షన్ సభ్యుల నామినేషన్లు దాఖలు



సదాశివపేట ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేట మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల పదవులకు అభ్యర్థులు టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు:1.మునిపల్లి సత్యనారాయణ మున్సిపల్ మాజీ చైర్మన్, సదాశివపేట 2.మహమ్మద్ రహమత్‌తండ్రి: అబ్దుల్ అజీజ్ నివాసం: సదాశివపేట 3. న౦ల్తా నా భర్త: వాజీద్ నివాసం: ఖాసీం నగర్, సదాశివపేట 4.ఎగమామిడి అనంతమ్మ భర్త: చంద్రయ్యనివాసం: రవీంద్ర నగర్, సదాశివపేట ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మున్సిపల్ అభివృద్ధికి కలిసి పనిచేయాలని అభ్యర్థులను అభినందించారు. కార్యక్రమంలో సి డి సి ఛైర్పర్సన్ రాంరెడ్డి, పట్టణ ఛైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ , వైస్ చైర్పర్సన్ రేణుక చిరు, పట్టణ కౌన్సిలోర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రాపాక విజయరాజుకు ప్రతిష్టాత్మక 'దళిత రత్న' అవార్డు




సంగారెడ్డి ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి: రాపాక విజయరాజును ప్రతిష్టాత్మక 'దళిత రత్న' అవార్డు వరించింది. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని అంబేద్కర్ కళాభవన్‌లో ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ, బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఉత్సవాల కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాపాక విజయరాజు ఈ అవార్డును అందుకున్నారు. ఉత్సవాల కమిటీ కో-చైర్మన్ సుదర్శన్ బాబు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్ చేతుల మీదుగా ఆయన ఈ గౌరవాన్ని పొందారు. ఈ సందర్భంగా రాపాక విజయరాజు మాట్లాడుతూ, దళిత రత్న అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది. ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు, సామాజిక సాధికారత కోసం నా వంతు కృషిని మరింత ముమ్మరం చేస్తాను అని పేర్కొన్నారు. ఈ గుర్తింపునకు సహకరించిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు, ఉత్సవాల కమిటీ సభ్యులకు, దళిత జర్నలిస్టుల ఫోరం కుటుంబ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు దుమ్మాటి శివకుమార్, రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, పరంజ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ధనుష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జగత్ ప్రకాష్, శ్రీను, కర్రోళ్ల అన్నమ్మ, సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు కె.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ-దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడి నిర్మాణం పూర్తి అయిన 25 ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ వేడుకలు సోమవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా గృహ ప్రవేశాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇండ్ల యజమానులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కు శాలువాలు కప్పి, స్వీట్లు తినిపించి, కొబ్బరికాయలు కొట్టించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు సొంత ఇల్లు కలిగి ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ ప్రజల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వాసం రాణి శ్రీనివాస్, సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, నియోజకవర్గ హౌసింగ్ పరిశీలకులు జి రాము, ఐసిడిఎస్ అధికారులు, హౌసింగ్ అధికారులు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు కక్కిరాల రమేష్, రావు గంగాధర్ రావు, టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, చిన్నశెట్టి యుగంధర్, గోపి, కందుల వెంకటేశ్వరరావు, జగ్గారం సర్పంచి వంకా జానకి రాముడు, అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి, పట్వారిగూడెం ఉపసర్పంచ్ బొల్లికొండ నాగేశ్వరరావు, కార్యదర్శి బండి అనంత కుమార్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, రూపా రాంబాబు, దాసరోజు సరిత రామారావు, బద్దె వెంకటలీల, ధర్మసోతు పద్మ, పూనెం పోలమ్మ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాసరోజు రామబ్రహ్మం, అయ్యప్ప, వేముల శ్రీను, వనమాల శ్రీనివాసరావు, మళ్ళా చిన్నా, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తెలంగాణ ఉద్యమకారులకు కృతజ్ఞతలు

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (రిజిస్టర్డ్) సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కే.వీ. కృష్ణారావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం (రిజిస్టర్డ్) సంఘం పిలుపుమేరకు ఖమ్మం జిల్లా నుండి వెళ్లి సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఉద్యమకారునికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలను తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కే.వీ.కృష్ణారావు , ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య తెలిపారు .- కల్వకుంట్ల కవిత కు ప్రత్యేక కృతజ్ఞతలు సెక్రటేరియట్ ముట్టడికి వెళ్లిన తెలంగాణ ఉద్యమకారును హైదరాబాదులో పోలీసులు అరెస్టు చేసి మెహిదీపట్నం పోలీస్ స్టేషన్ లో ఉంచారని తెలుసుకొని పరామర్శించడానికి వచ్చిన కల్వకుంట్ల కవిత కు తెలంగాణ ఉద్యమకారుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కే.వీ. కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు . లేని పక్షంలో ప్రజా ప్రతినిధులను అడుగు అడుగున నిలదీయావలసి వస్తుందని హెచ్చరించారు . ముందు ముందు ఇలాగే ఉద్యమకారులు సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు బచ్చల పద్మాచారి , నెలవెల్లి వెంకటేశ్వరావు , భుక్య శ్రీనివాస్ నాయక్ , గొట్టిపర్తి శ్రీనివాస్ , మల్లెబోయిన వెంకయ్య , బొమ్మ పరశురామ్ తదితరులు పాల్గొన్నారు .

## నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు స్వర్గీయ జావేద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల ప్రమాదంలో అకాల మరణం పొందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ లో కీలకనేత, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ కొరకు పనిచేసిన స్వర్గీయ మహ్మద్ జావేద్ కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర నాయకులు నాగుబండి రాంబాబు, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రాష్ట్ర ఇంచార్జి సుభాష్ యాత్రా, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బొల్లు కిషన్,లక్ష్మణ్ యాదవ్, అప్సర్ యూసఫ్ జై, కొత్తా సీతారాములు,జహంగీర్ ,లతో కలిసి జావేద్ కుటుంబ సభ్యులను వి హనుమంతరావు పరామర్శించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ జావేద్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి,ముఖ్యంగా ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీకివ్ తీరనిలోటని, జావేద్ క్రమశిక్షణ గల నాయకుడని,కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పనిచేసిన వ్యక్తని,అందరితో కలివిడిగా ఉంటూ పార్టీకి ఎనలేని సేవలు అందించిన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.అదే విధంగా పార్టీలో వారి కుటుంబ సభ్యులకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తామని కాంగ్రెస్ అధినాయకుల ద్వారా తగు ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు ముక్రం అలీ ఖాన్,అవేజ్, కార్పొరేటర్లు మలీధు వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్,మిక్కిలినేని నరేందర్, నగర కాంగ్రెస్ నాయకులు జాకీర్ హుస్సేన్, రఫీ,కరుణాకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్‌కు ఎరువుల సరఫరాలో ఎలాంటి ఆలస్యం ఉండదు

**వ్యవసాయ సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్**




పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , ఏప్రిల్ - 20, నేటి శుభోదయ:రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియా సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ మరియు సహకార శాఖ కార్యదర్శి శ్రీ సురేంద్ర మోహన్ సూచించారు.సోమవారం రామగుండంలోని ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్‌లో తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ మరియు సహకార శాఖ కార్యదర్శి శ్రీ సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి యూరియా ఉత్పత్తి, సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ మరియు సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ..... తెలంగాణకు యూరియా ప్రధాన సరఫరాదారుగా ఉన్న ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్ నుండి ఖరీఫ్ సీజన్‌లో ఎలాంటి ఆలస్యం లేకుండా ఎరువులు అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రైతులకు సమయానికి ఎరువులు అందడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తి, నిల్వలు, సరఫరాలో సమన్వయం పాటించాలని సూచించారు. రైతుల ప్రయోజనాల కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎరువుల సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ తో కలిసి ప్లాంట్‌ను సందర్శించి, యూరియా ఉత్పత్తి ప్రక్రియను ఫీల్డ్ స్థాయిలో పరిశీలించారు. ఉత్పత్తి సామర్థ్యం, యంత్రాల పనితీరు, నిల్వలు వంటి అంశాలను పరిశీలించి అధికారులతో చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్లాంట్ యూనిట్ హెడ్ జిందాల్, ప్రొడక్షన్ హెడ్ సహా, టెక్నికల్ సర్వీసెస్ హెడ్ డి. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్ నీరుగొండ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం ఆశా వర్కర్ల సమస్యలపై ఎమ్మెల్యే హామీ




నేరెడ్ మెట్, ఏప్రిల్ 20:మల్కాజ్గిరి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులకు వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చేయాలనే ఉద్దేశంతో మాజీ కార్పొరేటర్ నీరుగొండ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవకు ముందుండి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు.ఐఅదే సందర్భంలో మల్కాజ్గిరి ప్రాంత ఆశా వర్కర్లు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను వివరించారు. ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, శాసనసభలో ప్రస్తావించి తగిన పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పరశురాం రెడ్డి, వెంకన్న, ముర్గేష్, బాబు, ఉపేందర్, సూరి, బాలకృష్ణ, లంబూ సాయి, రెబ్బ వాసు తదితరులు పాల్గొన్నారు.

## ట్రీ కటింగ్ పనులను అడ్డుకుంటున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని బోనకల్ రోడ్డు లో ట్రీ కటింగ్ పనులను అడ్డుకుంటున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు తేజావత్ బిక్షం సోమవారం విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ఘటన స్థలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈసందర్భంగా మాట్లాడుతూ,గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జూలై 3న(2024)లో అప్పటి ఆర్ అండ్ బి డీఈ చంద్రశేఖర్ తమకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు.బోనకల్ నుంచి ఖమ్మం వెళ్లే మార్గంలో 6 కిలోమీటర్ల మేర ప్రస్తుత ఆర్అండ్ బి ఇఇ పవన్ కుమార్ కూడా ట్రీ కటింగ్ కు అధికారికంగా అనుమతిని కూడా ఇచ్చినట్లు బాధితుడు పేర్కొన్నారు.అదేవిధంగా అటవీశాఖ కు 43 చెట్లకు రూ.59,736 లు డిడి చెల్లించినట్లు తెలిపారు. ఎలాంటి అవకతవలకు పాల్పడకుండా అడ్డదారిలో కాకుండా అధికారికంగా ట్రీ కటింగ్ చేసేందుకు వెళ్లగా,భూక్య రమేష్,తేజావత్ బన్సీ లాల్,బండి వెంకన్న,ధరవత్ రామ్మూర్తి లు కలిసి ట్రీ కటింగ్ చేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.మా పార్టీ అధికారంలో ఉందని,చెట్లు నరికితే మేమే నరకాలని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు పేర్కొన్నారు.అంతేకాదు దాడికి కూడా పాల్పడినట్లు బాధితుడు తెలిపారు.మా పనులను అడ్డుకుంటున్న వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

## పెద్దమారూర్ గ్రామ అంగన్ వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమం




ఏప్రిల్ 20 వనపర్తి జిల్లా నేటి శుభోదయ: చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో అంగన్ వాడి సెంటర్లలో పోషణ పక్వాడ కార్యక్రమశీ సోమవారం రోజు నిర్వహించారు హెచ్ఎం అలివేలు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.అలాగే అంగన్ వాడి టీచర్లు బి గోవిందమ్మ కే గోవిందమ్మ ఎల్ అరుణ ఆధ్వర్యంలో చిన్నారులు తల్లులతో కలిసి వివిధ అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులతో ఆటల రూపంలో పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు రంగురంగుల బొమ్మలు విద్య సామాగ్రితో పిల్లలకు ఆకర్షణీయంగా బోధన చేపట్టి ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై అవగాహన కల్పించారు తల్లులకు సమతుల్య ఆహారం గర్భిణీలు మరియు బాలింతలు తీసుకోవలసిన పోషకాహారం గురించి వివరంగా తెలియజేశారు. అదేవిధంగా పోషకాహార పదార్థాల ప్రదర్శనలు నిర్వహించి స్థానికంగా లభ్యమయ్యే ఆహారంతోనే పోషక విలువలు పొందవచ్చు అని తెలిపారు పిల్లల ఎదుగుదలలో సరైన ఆహారం పరిశుభ్రత వ్యాయామం ముఖ్యమని చెప్పారు పోషణ పక్వాడ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పోషకాహారం పై అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యమని ప్రతి తల్లి తన పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శివలీల, శబనతో పాటు అంగన్‌వాడి సిబ్బంది, గర్భిణీలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## సాహితీవేత్త తూము నర్సయ్య ను అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , ఏప్రిల్-20, నేటి శుభోదయ:ప్రముఖ రచయిత, వ్యాఖ్యాత తూము నర్సయ్య సాహితీ కృషికి గాను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. సోమవారం నేను మీ నాను అనే పుస్తకాన్ని రచించిన సందర్భంగా నర్సయ్య ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థాయిలో జరిగే వివిధ కార్యక్రమాలకు నర్సయ్య వ్యాఖ్యాతగా(యాంకర్ )వ్యవహరిస్తూ, తన వాక్చాతుర్యంతో అతిథులను, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నారని కలెక్టర్ కొనియాడారు. నర్సయ్య రాసిన కవితలు సామాజిక స్పృహను, మానవ విలువలను, ప్రకృతి సౌందర్యాన్ని, ప్రేమానురాగాలను ప్రతిబింబిస్తున్నాయని, క్లిష్టమైన భావాలను సైతం సామాన్యులకు అర్థమయ్యేలా సరళమైన పదాలతో వ్యక్తీకరించడం నర్సయ్య ప్రత్యేకత అని, వారి కవితలు పాఠకులను ఆలోచింపజేస్తాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. నేను మీ నాను అనే పుస్తకాన్ని రచించిన సందర్భంగా నర్సయ్య కు జిల్లా కలెక్టర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో ఆయన మరిన్ని కవితా సంపుటాలను వెలువరించాలని, సాహితీ రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## నూతన పెట్రోల్ పంపు ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ ఏప్రిల్ 20 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్ (అ) మండలం బూరుగుపల్లి గ్రామంలో మాజీ సొసైటీ డైరెక్టర్ విజయ్, బొంత బాగయ్య, మరియు బొంత అనిల్ గార్లు నూతనం గా ఏర్పాటుచేసిన హెచ్ పి పెట్రోల్ బంక్ ను సోమవారం ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ ఎంపీటీసీ జంగం శ్రీనివాస్, మాజీ రైతుబంధు సురేష్ గౌడ్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూత్కూరి సుభాష్, మాజీ ఎంపీటీసీ దత్తు, మాజీ సర్పంచులు గుల్లరి మల్లేశం, శంకర్ గౌడ్, జమున నాయక్ తాండ సర్పంచ్ విట్టల్ నాయక్, మాణిక్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ కప్షన్ యాదుల్లా, రాజు తదితరులు పాల్గొన్నారు.


## బీరు సీసాల్లో పురుగుల అవశేషాలు అవాక్కైన కస్టమర్




వరంగల్ ప్రతినిధి ఏప్రిల్ 20 నేటి శుభోదయ :బీర్ తాగేందుకు వెళ్లిన ఓ వ్యక్తికి ఊహించని షాక్ తగిలింది.బీర్ బాటిల్‌లో చనిపోయిన పురుగు అవశేషాలు,ఫంగస్ ఉన్నట్లు కనిపించింది.వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి వైన్స్ షాపులో ఈ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.వర్ధన్నపేట పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి వైన్స్ షాపులో ఓ వ్యక్తి సోమవారం నాడు కింగ్‌ఫిషర్ లైట్ బీర్ కొనుగోలు చేశాడు. దాన్ని తాగేందుకు మూత ఓపెన్ చేయగానే అందులో చనిపోయిన పురుగు అవశేషాలు ఫంగస్ కదులుతూ కనిపించింది. దీంతో ఒక్కసారిగా అవాక్కయిన వినియోగదారుడు. వెంటనే షాపు నిర్వాహకుడిని ప్రశ్నించాడు. అయితే అతనితో వైన్ షాపు నిర్వాహకులు దురుసుగా ప్రవర్తించారు. బీర్లు తాము తయారుచేయమని.. ఏదైనా ఉంటే తయారుచేసిన కంపెనీని అడుక్కోవాలని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడు. దీంతో బీర్ బాటిల్‌లో చనిపోయిన పురుగు అవశేషాలు ఫంగస్ ను గుర్తించిన వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశారు. ఈ ఘటనపై సామాజిక మధ్యంలో వైరల్ కావడంతో ఎక్సైజ్ సీఐ స్వరూప వైన్ షాపును సందర్శించారు. అక్కడ బీరు నిల్వలను తనిఖీ చేసి నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపనున్నట్లు అధికారులు తెలిపారు. నాణ్యత ప్రమాణాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు

## వైయస్సార్ యువసేన నాయకుడు గోరింకల నందకుమార్ ముదిరాజ్ నిశ్చితార్థ వేడుకల్లో

వైయస్సార్ మాధగోని జంగయ్య గౌడ్.



ఇబ్రాహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఏప్రిల్ 20:మంచాల మండలం లింగం పల్లి గ్రామంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరిగిన ఇబ్రహీంపట్నం మండలం వైయస్సార్ యువసేన మండలం నాయకుడువైయస్సార్ వీరఅభిమాని గోరింకలనందకుమార్ ముదిరాజ్ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ యాదగిరి నాగేష్ గౌడ్ అల్లం పల్లి శ్రీనివాస్ గుప్తా మహమ్మద్ పాషా గోరింకలస్వామి ముదిరాజ్ తదితరులుపాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కన్నం వైష్ణవి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 46 డివిజన్ పరిధిలోని జూబ్లీపురలోని అంగన్ వాడి కేంద్రంలో ఈరోజు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తుందని పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు అంగన్వాడి సిబ్బంది సహకరిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. చిన్నపిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు. బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు సంస్కారం మరియు ఆహారపు అలవాట్లు మిగతా పోషణ సంబంధిత విషయాలు నేర్పబడతాయి. కావున పిల్లలని అంగన్వాడి కేంద్రాలకు పంపడం ద్వారా వారి భవిష్యత్తు కు బంగారు మాటలు వేసినట్లు అవుతుందని వారు అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సంధ్య, హెల్పర్స్ జయలక్ష్మి స్థానిక మహిళలు వెలిశాల స్నేహలత, సుధా గాని రాధిక , చీర రేణుక, కంకల సంధ్య, పాల్గొన్నారు.

## వర్షాలు కురిసేలోపే వంతెనలు సిద్ధం కావాలి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**కొందుర్గు మండలం గంగన్నగూడ, ఆగిర్యాల వంతెన నిర్మాణ పనుల పరిశీలన..**

**వర్షాకాలం ఇబ్బందుల నుంచి త్వరలోనే గ్రామీణులకు విముక్తి..**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 20 :వర్షాలు కురిస్తే వాగులు, కాలువల నీళ్లు రోడ్డు ఎక్కుతాయి.. ఫలితంగా జనజీవనం స్తంభిస్తుంది.. ప్రమాదాలు నెలకొంటాయి.. ఈ వర్షాకాలం వచ్చేలోపు వంతెనల పనులు పూర్తి చేయండి.. గ్రామీణుల వర్షాకాలపు ఇబ్బందులను నివారించండి.. అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సూచించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలం గంగన్నగూడెం, ఆగిర్యాల వంతెనల నిర్మాణం పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఆగిర్యాల వంతెన పనులను రూ.4.50 కోట్లతో చేపడుతుండగా, గంగన్నగూడెం వంతెన పండ్లను రూ.1.50 కోట్లతో చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సోమవారం ఆయా వంతెనలను పరిశీలించి గుత్తేదారులతో మాట్లాడుతూ.. పనులు పటిష్టంగా ఉండాలని సూచించారు. మరో రెండు నెలల్లో వేసవి కాలం వస్తున్నందున ఈలోపే పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. వర్షాకాలం వస్తుందంటే గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రయాణాలు ఆగిపోయి ఇబ్బందులు పడడం, బస్సులు రద్దు కావడం, వరదల్లో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోవడం వంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. ఈ వర్షాకాలపు ప్రమాదాలను వెంటనే నివారించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ. 25 కోట్లతో అన్ని మండలాలలో వంతెనల పనులు పూర్తి చేస్తున్నామని వెల్లడించారు. ఉమ్మడి కొందుర్గు మండలంలో రామచంద్రాపూర్, రేగడి చిలకమర్రి, తంగేళ్లపల్లి, విశ్వనాథ్ పూర్, టేకులపల్లి, రావిర్యాల వంతెన పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. అదేవిధంగా కేశంపేట మండలంలో పాటిగడ్డ, ఫరూక్ నగర్ మండలంలో చించోడు, నందిగామ మండలంలో వీర్లపల్లి గ్రామాల పరిధిలో వంతెనల నిర్మాణం శరవేగంగా జరుగుతుందని స్పష్టం చేశారు. వర్షాకాలంలోపు వీటిని పూర్తి చేస్తామని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి దామోదర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, కేకే కృష్ణ, అక్రమ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## యాదగిరిగుట్టలో ఆధ్యాత్మికంగా వానరాశి జగన్ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



రాజేంద్రనగర్, ఏప్రిల్20(నేటి శుభోదయ) :జర్నలిస్టు,చెస్ మాస్టర్ వానరాశి జగన్ దంపతులు తమ వివాహ వార్షికోత్సవాన్ని యాదగిరిగుట్టలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.ఉదయం నుంచే పూజా కార్యక్రమాలు ప్రారంభమై వేదమంత్రాల నడుమ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించడం జరిగింది.పూజలో భాగంగా గణపతి పూజ,కలశ స్థాపన,స్వామి వారి కథా పారాయణం వంటి కార్యక్రమాలు భక్తి పరవశంతో సాగాయి.కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం దంపతులు యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.స్వామివారి సన్నిధిలో కుటుంబ సుఖశాంతి,ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా పలువురు మిత్రులు,ఆత్మీయులు వానరాశి జగన్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.జర్నలిజం,చెస్ రంగాల్లో గుర్తింపు పొందిన ఈ దంపతులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



## మాజీ మంత్రి పువ్వాడను మర్యాద పూర్వకంగా కలిసిన తోడేటి లింగరాజు యాదవ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను 42వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోడేటి లింగరాజు యాదవ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పువ్వాడ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం డివిజన్లోని పలు సమస్యల పై చర్చించారు. ఈ సందర్భంగా తోడేటి లింగరాజు చేస్తున్న అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను మాజీ మంత్రి అభినందించారు. ఎల్లప్పుడూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం సంతోషంగా ఉందని అన్నారు. జగిత్యాల లో జరిగే కెసిఆర్ సభను విజయవంతం చేసేందుకు ఖమ్మం నుంచి తరలి వెళ్తున్నట్లుగా చెప్పారు. అనంతరం పలు కార్యక్రమాల్లో లింగరాజు యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో నయుం, సోహేల్, శైలజ, కళ్యాణి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో విద్యార్థుల ఆరోగ్యం సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , ఏప్రిల్ -20,నేటి శుభోదయ:గురుకులాల్లో విద్యార్థుల ఆరోగ్యం, సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న వెల్ఫేర్ వీక్ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్, పెద్దపల్లిని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గురుకుల పాఠశాలల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, వంటశాలలు, నిల్వ గదులు, తరగతి గదులు, వసతి గృహాలను నిరంతరం శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు హైజీన్ ప్రమాణాలు పాటించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సర ప్రారంభానికి ముందే అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలని, ఎలాంటి లోపాలు లేకుండా విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యంగా ఉండాలని, పోషకాహార ప్రమాణాలను పాటిస్తూ సరైన డైట్‌ను అమలు చేయాలని సూచించారు. ఆహార భద్రతపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వంట ప్రక్రియలో శుభ్రత, నాణ్యతపై రాజీ పడకూడదన్నారు.విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అవసరమైనప్పుడు వెంటనే వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చిన్నపిల్లల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా పాఠశాలలో ఉన్న డ్రైనేజ్ సమస్యను పరిష్కరించేందుకు అవుట్‌లెట్‌ను త్వరితగతిన ఏర్పాటు చేసేలా మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు.ఈ సందర్భంగా 2026 ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ గారు పతకాలు ప్రదానం చేశారు. కలెక్టర్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నందుకు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి శ్రీనాథ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## కొందుర్గు ప్రభుత్వ ఆసుపత్రి “బ్యాడ్ కండిషన్“

**ఇదేనా ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ తీరు..**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అసంతృప్తి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 20: జీతాలేమో ఇక్కడ తీసుకుంటున్నారు.. పనేమో మరోచోట చేస్తున్నారు.. విధుల్లో ఉండాల్సిన సిబ్బంది పరస్పర అవగాహనతో బయటికి వెళ్ళిపోతున్నారు.. ఔట్ పేషెంట్స్ రికార్డు చూస్తే చాలా ఘోరంగా ఉంది బ్యాడ్ కండిషన్.. ఇదేనా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణ తీరు.. ? అంటూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ వైద్యశాఖ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం కొందుర్గు మండలంలో ఆయా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల కేంద్రంలో ఎమ్మెల్యే శంకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నం తర్వాత పీహెచ్సీలో 19 మంది విధుల్లో ఉన్నట్టు రిజిస్టర్ రికార్డు ఉందని అయితే కేవలం 5 మంది మాత్రమే ఇక్కడ ఉన్నారని? మిగతా సిబ్బంది డ్యూటీలో ఎందుకు లేరు అని ఎమ్మెల్యే శంకర్ డ్యూటీ డాక్టర్ అమృతా జోసఫ్ ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందిని పిలిచి వారి గురించి ఎమ్మెల్యే శంకర్ ఆరా తీశారు. మిగతా సిబ్బంది ఎక్కడికి వెళ్ళిపోయారని ప్రశ్నించారు. మీలో మీరు అండర్స్టాండింగ్ తో ఉన్నారా ఈ పద్ధతి బాగోలేదు అని డ్యూటీ డాక్టర్ ను మందలించారు. మరో డాక్టర్ ఎక్కడ అని ప్రశ్నించగా ఆమె షాబాద్ లో డిప్యూటేషన్ కింద వెళ్లిందని చెప్పారు. జీతాలు ఇక్కడ తీసుకొని సేవలు ఆ ఊరిలో అందిస్తారా ? మరి మన వద్ద ఉన్నవారు ప్రజలు కారా వారికి సేవలు అవసరం లేదా అని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేం పద్ధతి డిప్యూటేషన్ క్యాన్సల్ చేయండి అని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. వెంటనే రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని లలితతో ఫోన్లో మాట్లాడారు. ఇక్కడ నిర్వహణ తీరు బాగోలేదని రెండు రోజుల్లో ఇక్కడ విచారణ జరిపి నివేదిక అందించాలని ఆమెను ఆదేశించారు. అవుట్పేషన్స్ రికార్డు చూస్తే బాగోలేదని కేవలం 25 నుండి 30 మంది వస్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయని ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున సేవలందిస్తుంటే ఔట్ పేషంట్ సంఖ్య ఎందుకు పడిపోయిందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ పద్ధతి బాగోలేదని ఇక్కడ నిర్వహణ తీరును వెంటనే గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందని విధుల పట్ల నిర్లక్ష్యం చేసిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జిల్లా అధికారికి సూచించారు. వెంటనే ఇక్కడ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి నివేదిక అందజేయాలని ఒకవేళ తాను ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే పరిస్థితి మరోలా ఉంటుందని ఎమ్మెల్యే సున్నితంగా హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి, స్థానిక ఎస్సై రవీందర్ నాయక్ తదితరులు ఉన్నారు..


## తొలి ఏడాదిలోనే టాప్‌కు అలియాబాద్

**పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో 6వ స్థానం జిల్లాలో అగ్రగామి**



శామీర్‌పేట్, ఏప్రిల్ 20: కొత్తగా ఏర్పడిన అలియాబాద్ మున్సిపాలిటీ తొలి ఏడాదిలోనే పన్నుల వసూళ్లలో తన సత్తా చాటుకుంది. రాష్ట్రంలోని 131 మున్సిపాలిటీల్లో 6వ స్థానాన్ని దక్కించుకుని, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది.202526 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యం రూ.3.89 కోట్లకు గానూ రూ.3.56 కోట్లు వసూలు చేసి 91.61 శాతం సాధించింది. జిల్లాలోని మూడుచోట్ల మున్సిపాలిటీల మధ్య పోటీలో అలియాబాద్ ముందంజలో నిలవడం విశేషం. ఎల్లంపేట 22వ స్థానం, మూడుచింతలపల్లి 39వ స్థానం దక్కించుకున్నాయి.అలియాబాద్, లాల్గడిమలక్పేట, మజీద్‌పూర్, తుర్కపల్లి, యాడారం, మురహరిపల్లి గ్రామ పంచాయతీలను కలిపి గత ఏడాది మే 29న మున్సిపాలిటీగా ఏర్పాటైన ఈ ప్రాంతం, తక్కువ కాలంలోనే పరిపాలనా సామర్థ్యాన్ని చాటుకుంది. మొత్తం 8,032 ఆస్తుల్లో పన్నుల వసూళ్లలో గణనీయ పురోగతి సాధించింది. ముఖ్యంగా వాణిజ్య విభాగంలో లక్ష్యాన్ని పూర్తిగా అందుకోవడం ప్రత్యేకతగా నిలిచింది.మున్సిపాలిటీ కమిషనర్ కె. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే ఈ ఫలితం సాధ్యమైందని తెలిపారు. వసూలైన నిధులను అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తామని, రాబోయే సంవత్సరంలో 100 శాతం లక్ష్య సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు.చైర్‌పర్సన్ కంతం శిరీషారెడ్డి మాట్లాడుతూ ప్రజలు చెల్లించిన ప్రతి పైసా మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగిస్తామని, అలియాబాద్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.

# తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్







## ముగ్గురు మంత్రుల మధ్య సఖ్యత కరువు
### సంక్షేమం, అభివృద్ధికి తిలోదకాలు : మాజీ మంత్రి హరీష్ రావు
### ఖమ్మం లో ఘనంగా బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మం, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ పార్టీ రైతులు, కార్మికులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత, మహిళలతో సహా మొత్తంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకులు తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన 420 హామీలను అమలు చేయలేకపోతున్నారని ఆయన తెలిపారు. జిల్లాకు చెందిన మంత్రుల మధ్య సఖ్యత లేదని వారు ఏనాడు జిల్లా అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడలేదని ఆయన తెలిపారు. ఆదివారం ఖమ్మం నగరంలో గల మమత మెడికల్ కళాశాల మైదానంలో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఖమ్మం నగర బిఆర్ఎస్ అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో హరీష్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ లేదని రెండు లక్షల ఉద్యోగాలంటూ కేవలం 16వేల ఉద్యోగాలు మాత్రమే కల్పించారని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించలేదని, రిటైర్ ఉద్యోగులు నిరహార దీక్షలు చేస్తున్నారని, రైతులు, మహిళలు, దళితులను, గిరిజనులను మోసం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా మక్కలు పండించే ఖమ్మంజిల్లాలో మక్కలు కొనుగోలు చేయక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. వడ్లు కొనే నాధుడు కనిపించడం లేదని అనేక ప్రాంతాల్లో మిల్లర్లు తరుగు పేరుతో రైతులను దోపిడీ చేస్తున్నారని హరీష్ రావు విమర్శించారు. శాసనసభలో తుమ్మల నాగేశ్వరరావు రుణమాఫీ పూర్తి అయిందని ప్రకటించారని సిద్దిపేటలో కానీ రఘునాథపాలెంలో కానీ తాను రైతుల సమక్షంలో తేల్చుకునేందుకు సిద్ధంగా ఉన్నానని పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగితే రాజీనామా చేయడానికి నేను సిద్ధమని తుమ్మల సిద్దమా అని ఆయన సవాల్ విసిరారు. రైతు బంధు రూ.20వేల కోట్లు రైతులకు ఎగవేశారని హరీష్ రావు తెలిపారు. జిల్లాకు చెందిన మరో మంత్రి భూ బకాసురుని అవతారం ఎత్తారని ఆయన క్రషర్లు, మైన్స్ కబ్జా చేసే పనిలో ఉన్నారని హరీష్ రావు ఆరోపించారు. ఇక్కడ దోపిడీ చేసి ఢిల్లీలో కప్పం కడుతున్నారని పొంగులేటి విషయంలో దొంగను దొరకబట్టామని ముఖ్యమంత్రి చెబుతుంటే పొంగులేటి మాత్రం ముఖం చాటేస్తున్నారని ఆయన తెలిపారు. ఎస్సి డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీ ఏమైందని గతంలో బిఆర్ఎస్ అమలు చేసిన దళిత బంధు స్థానంలో రూ. 12 లక్షలు ఇస్తామని చెప్పి ఎందుకు ఎగవేశారని ఆయన ప్రశ్నించారు. ఎస్సి, ఎస్టీలకు సబ్ ప్లాన్ క్రింద కేటాయించిన నిధులను కూడా ఖర్చు చేయడం లేదని హరీష్ రావు తెలిపారు. రేవంత్ రెడ్డి ఆంధ్రాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ నిర్మించ తలపెట్టిన గోదావరి నల్లమల సాగర్ కు నీటిని అందించేందుకే మేడిగడ్డ, సీతమ్మ సాగర్ గురించి పట్టించుకోవడం లేదని హరీష్ రావు తెలిపారు. ఏపి కుట్రలో రేవంత్ భాగస్వామ్యుడిగా మారుతున్నారన్నారు. ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాకు ఉపయోగం లేదని భట్టి విక్రమార్క సొంత నియోజక వర్గంలోనే రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రం మొత్తం ఇప్పుడు ఒక నినాదం మారుమ్రోగుతుందని అదే రేవంత్ పోవాలి కేసిఆర్ రావాలి అనే నినాదమని హరీష్ రావు తెలిపారు. ఖమ్మం జిల్లాలో వెలుగుమట్ల విషయంలో విధి నిర్వహణలో ఉన్న పోలీసులు కన్నీరు కార్చినా మంత్రులకు మాత్రం గుండె కరగలేదన్నారు. 800 ఇండ్లు కూల్చి 300 మందికి పట్టాలిస్తే అందులో సగం మంది కాంగ్రెస్ వారే ఉన్నారని హరీష్ రావు తెలిపారు. ఖమ్మం జిల్లాకు మెడికల్ కళాశాలతో పాటు అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్కు కేసిఆర్కు దక్కుతుందని రేవంతు ఇంటికి పంపించేందుకు కార్యకర్తలు పని చేయాలన్నారు. చరిత్రను తిరగరాస్తూ పదికి పది స్థానాల్లో గెలిచేవిధంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ మంత్రి అజయ్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాను సంక్షేమం, అభివృద్ధి విషయంలో కేసిఆర్, కేటిఆర్, హరీష్ రావు సహకారంతో ఒక బంగారు తునకగా తయారు చేశామన్నారు. గతంలో కొంత మంది అసెంబ్లీ గేటు తాకనివ్వమని ప్రతిజ్ఞ చేశారని ఇప్పుడు వారికి కూడా అదే పరిస్థితి ఎదురవుతుందని అజయ్ కుమార్ హెచ్చరించారు. పార్టీతో లబ్ది పొంది ఇష్టానుసారంగా మాట్లాడటం రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తగు సమయంలో తగు రీతిలో స్పందిస్తారని అజయ్ కుమార్ తెలిపారు. ముగ్గురు మంత్రులు కాదు 30 మంది అయినా ఏమి చేయలేరన్నారు. కొంత మంది మొరుగుడుకు ప్రజలే సమాధానం చెబుతారని అజయ్ కుమార్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పతనానికి ఖమ్మం నుంచే అంకురార్పణ జరగాలన్నారు. బిఆర్ఎస్ తో అనుబంధం దశాబ్ద కాలం పూర్తయిందని భవిష్యత్తులో కేసిఆర్ ను ముఖ్యమంత్రిగా చేసేందుకు కృషి చేస్తానని అదే తన లక్ష్యమని అజయ్ కుమార్ ప్రకటించారు. ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తామని రానున్న కార్పోరేషన్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ సభలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు తాతా మధు, సండ్ర వెంకటవీరయ్య తదితరులు ప్రసంగించగా మాజీ జెడ్పి ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, కందాళ ఉపేందర్రెడ్డి, తాటి వెంకటేశ్వరరావు, డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్జెసి కృష్ణ, గట్టు రాంచంద్రరావు, పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.










## భవన కార్మికులందరూ గుర్తింపు కార్డు కలిగి ఉండాలి
### గుర్తింపు కార్డు లేని కార్మికులకు సంఘంతో సంబంధం లేదు
### భవన నిర్మాణ కార్మికుల సేవ సంఘం మండల అధ్యక్షులు కర్రోళ్ల నరసింహ



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 20: భవన కార్మికులందరూ ప్రతినెల 1వ తేదీన సెలవు దినంగా ప్రకటించాలని మున్సిపల్ కమిషనర్ బాలాజీ, మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ కి ఆ సంఘ అధ్యక్షులు కర్రోళ్ళ నరసింహ సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భవన కార్మికులందరూ సంఘ గుర్తింపు కార్డు తప్పక పొందాలని సూచించారు. గుర్తింపు కార్డు లేని కార్మికులకు ఎలాంటి విపత్కర పరిస్థితిలు వస్తే భవన కార్మికుల సహకార సంఘానికి ఏ మాత్రం సంబంధం లేదని చెప్పారు. సంఘం ద్వారా కార్మిక గుర్తింపు కార్డు. ఉన్న కూలీలకు ప్రమాద భీమ సౌకర్యం ఉందని తెలిపారు. గుర్తింపు కార్డు లేని కూలీలకు ఏదైనా ప్రమాదం జరిగితే సంఘ ఏమాత్రం సహకరించదని వివరించారు. సంఘం నిర్ణయించిన ధరల ప్రకారం కూలీలు కూలి డబ్బులు తీసుకోవాలని, ఎక్కువ ధరలకు పని చేస్తే ఇంటి యజమాని కి జరిమానా విధిస్తామని అన్నారు. పరిశ్రమ యాజమాన్యాలు అవసరానికి డబ్బులు ఎక్కువగా ఇచ్చి పనులు చేయించుకుంటున్నారని, అట్లాంటి వారికి 5 వేలు జరిమానా విధిస్తామని అన్నారు. పని వద్ద ఒత్తిడి ఎక్కువై పనులు మధ్యలోనే వదిలేసి వెళ్లిపోతున్నారని గుర్తింపు కార్డు లేనివారి పట్ల యాజమాన్యాలు జాగ్రత్తగా ఉండాలన్నారు. మా సంఘం కార్మిక గుర్తింపు కార్డు లేని వారికి పని వద్ద ప్రమాదం జరిగితే మా సంఘానికి సంబంధం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన కార్మిక సంఘం వైస్ ప్రెసిడెంట్ జాఫర్,సెక్రెటరీ కర్రోళ్ల రామచంద్రయ్య,గాలిగాని ఇస్తారి, అల్లాడ యాదయ్య,స్టేషన్ తిమ్మాపూర్ జగన్,కోటేశ్వర్ రావు,రమేష్,శేషగిరి,ఓబయ్య,రఘు రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## తొలి ఏడాదిలోనే టాప్‌కు అలియాబాద్
### పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో 6వ స్థానంండ జిల్లాలో అగ్రగామి



శామీర్‌పేట్, ఏప్రిల్ 20: కొత్తగా ఏర్పడిన అలియాబాద్ మున్సిపాలిటీ తొలి ఏడాదిలోనే పన్నుల వసూళ్లలో తన సత్తా చాటుకుంది. రాష్ట్రంలోని 131 మున్సిపాలిటీల్లో 6వ స్థానాన్ని దక్కించుకుని, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. 202526 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యం రూ.3.89 కోట్లకు గానూ రూ.3.56 కోట్లు వసూలు చేసి 91.61 శాతం సాధించింది. జిల్లాలోని మూడుచోట్ల మున్సిపాలిటీల మధ్య పోటీలో అలియాబాద్ ముందంజలో నిలవడం విశేషం. ఎల్లంపేట 22వ స్థానం, మూడుచింతలపల్లి 39వ స్థానం దక్కించుకున్నాయి.అలియాబాద్, లాల్గడిమలక్పేట, మజీద్‌పూర్, తుర్కపల్లి, యాడారం, మురహరిపల్లి గ్రామ పంచాయతీలను కలిపి గత ఏడాది మే 29న మున్సిపాలిటీగా ఏర్పాటైన ఈ ప్రాంతం, తక్కువ కాలంలోనే పరిపాలనా సామర్థ్యాన్ని చాటుకుంది. మొత్తం 8,032 ఆస్తుల్లో పన్నుల వసూళ్లలో గణనీయ పురోగతి సాధించింది. ముఖ్యంగా వాణిజ్య విభాగంలో లక్ష్యాన్ని పూర్తిగా అందుకోవడం ప్రత్యేకతగా నిలిచింది. మున్సిపాలిటీ కమిషనర్ కె. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే ఈ ఫలితం సాధ్యమైందని తెలిపారు. వసూలైన నిధులను అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తామని, రాబోయే సంవత్సరంలో 100 శాతం లక్ష్య సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. చైర్‌పర్సన్ కంఠం శిరీషారెడ్డి మాట్లాడుతూ ప్రజలు చెల్లించిన ప్రతి పైసా మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగిస్తామని, అలియాబాద్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు
### మండల సర్పంచుల పోరం అధ్యక్షులు ఎర్రోళ్ల జగన్
### పెంజర్ల లో గ్రేడ్ 1 గ్రంధాలయం ఏర్పాటు చేయాలి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 20: గ్రంధాలయాలు విజ్ఞాన బాండాగారాలని మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు ఎర్రోళ్ల జగన్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల పెంజర్ల గ్రామంలో గ్రేడ్ 1 గ్రంధాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం అయన రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెంజర్ల గ్రామంలో ఎంతోమంది నిరుద్యోగ యువత ఉద్యోగాల వేటలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగ భర్తీకై వేసే నోటిఫికేషన్ కు హైదరాబాద్ వెళ్లి శిక్షణ తీసుకునే స్థోమత లేక ఎంతోమంది యువతీ యువకులు సరైన శిక్షణకై వేచి ఉన్నారని అన్నారు. గ్రంథాలయం ఏర్పాటు చేస్తే నిరుద్యోగులకు అవసరమైన మెటీరియల్స్ అన్ని అక్కడే అందుబాటులో ఉంటే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే శంకరన్న సహకారంతో గ్రామానికి లైబ్రరీ మంజూరు చేయించి తీరుతానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## రెండు తెలుగు రాష్ట్రాల మెగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ విజేత బుచ్చిరెడ్డిపాలెం
### - విన్నర్ జట్టుకు 75 వేల నగదు షీల్డ్ - రన్నరప్ జట్టుకు 50 వేల నగదు షీల్డ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: సుమారు నెలరోజుల పాటు ఖమ్మం జిల్లా మధిర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల ఎరుపాలెం మండలం మీనవోలు గ్రామం స్థానిక పిల్లి బోసు గ్రౌండ్ లో , ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో సాగిన రెండు తెలుగు కంగ్రాట్స్రాష్ట్రాల మేఘ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంటు ఆదివారం రాత్రి వరకు ఫైనల్ మ్యాచ్ జరగ గా థండ ర్స్ రాయల్స్ బుచ్చిరెడ్డిపాలెం జట్టు విజేతగా నిలిచింది . రన్నరప్ గా ఖమ్మం అగ్రెసివ్ షూటర్స్ నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేపట్టిన బుచ్చిరెడ్డిపాలెం 106 పరుగులు చేయగా ఆ తర్వాత బ్యాటింగ్ చేపట్టిన ఖమ్మం అగ్రెసివ్ షూటర్స్ జట్టు 85 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో 25 పరుగులకు తేడాతో బుచ్చిరెడ్డిపాలెం విజయకేతనం ఎగరవేసింది. విజేత అయిన బుచ్చిరెడ్డిపాలెం జట్టుకు 75 వేల నగదు , షీల్డ్ , రన్నరప్ జట్టు ఖమ్మం అగ్రేసి షూటర్స్ జట్టుకు 50 వేల నగదు , షీల్డ్ ను ముస్లిం ఐకా సంఘం తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా షేక్. ముజాహిద్ ఇషాతి , రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్. హుస్సేన్ సాహెబ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌస్ ఉద్దీన్ , భద్రాద్రి కొత్తగూడెం నాయకులు ఆబిద్ హుస్సేన్ లు బహుకరించారు. కాగా , ఈ భారీ మాస్ ప్రీమియర్ లీగ్ ( 2026 ) లో మెన్ అఫ్ ది మ్యాచ్ గా బుచ్చిరెడ్డిపాలెం టీమ్ కు చెందిన తనివిర్ రాము , బెస్ట్ బౌలర్గా జింకల పాలెం టీం కు చెందిన జాఫర్ , బెస్ట్ ఆల్ రౌండర్ గా మాస్ 11 మీనవోలు టీం కు చెందిన ఈ సూ బు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ టీమ్ ఆత్కూరు , బెస్ట్ బ్యాట్ మెన్ గా శివ లు పురస్కారం అందుకున్నారు. ఎర్రుపాలెం మండల ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ అధ్యక్షుడుషేక్. బాసిత్ అలీ తో పాటు ఎర్రుపాలెం మండలం కు చెందిన ముస్లిం ఐక్య సంఘం నాయకులు , కార్యకర్తలు ఈ టోర్నమెంట్ విజయ వంతం కావడంలో శక్తి వంచన లేకుండా కృషిచేసి , సత్ఫలితాలు సాధించారు. ముస్లిమ్ ఐక్య సంఘం తెలంగాణ ఇంత భారీ ఈవెంట్ ను జయప్రదం చేయడంలో ... చూపిన కార్యదీక్ష , చిత్తశుద్ధి పట్ల అభినందనలు , ప్రశంస లు వెల్లు వెత్తాయి.

## కోడిచెర్ల తండా పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయాలి
### రంగారెడ్డి కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 20 :కొత్తూరు మండల పరిధిలోని కోడిచెర్ల తండా గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయాలని డిప్యూటీ సర్పంచ్ స్వప్న రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో వార్డ్ సభ్యులతో కలిసి రంగారెడ్డి కలెకరెట్ ప్రజావాణిలో పంచాయతీ కార్యదర్శి గుడాల మౌనిక గ్రామ పంచాయతీ ఏర్పాటు అయినప్పటి నుండి దాదాపు 7 సంవత్సరాల నుండి కొడిచెర్ల తండాకు పంచాయతీ కార్యదర్శి గా కొనసాగుతున్నారు.పళ్ళు సార్లు కార్యదర్శి పై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికిని పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయడం లేదు.డిప్యూటీ సర్పంచ్ వర్గం,సర్పంచ్ వర్గాల మధ్యలో విభేదాలు సృష్టస్తూ చాడీలు చెప్తు సర్పంచ్ వర్గానికి అనుకూలంగా ఉంటున్నారని అదేవిదంగా సాధారణ బాడీ మిట్టింగ్ లో తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదం పొందినప్పటికిని తీర్మానాలు ఇవ్వకుండా పంచాయతీ కార్యదర్శి తన దగ్గర పెట్టుకొని రెండు వర్గాల మధ్య పంచాయతి సృష్టిస్తున్నారని, కార్యదర్శిని తీర్మానం ఇవ్వమని వార్డు సభ్యులు అడిగితే సర్పంచ్ తీర్మానం మీద సంతకం చేయలేదు.అని వార్డు సభ్యులతో వాదించడం జరుతుందని వార్డు సభ్యులు తమ గోడును కలెక్టర్ కి వినిపించారు.ఇప్పటికి అంగన్వాడీ తీర్మానం, డ్వాక్రా భవన్ తీర్మానం,ప్రభుత్వ భూమి 260 సర్యాయ్ నంబర్ ఫెన్సింగ్ తీర్మానం,తన దగరే పెట్టుకొని సర్పంచ్ సిగ్నిచర్ చేయలేదు. అని చెప్తూ సర్పంచ్ వర్గానికి సంబందించిన పనులకు మాత్రం ఎప్పటికి అప్పుడు తీర్మానాలు ఇస్తూ సహకరిస్తునరాని ఒక ప్రభుత్వ అధికారి అయి ఉండి ఒక వర్గానికి అనుకూలంగా ఉంటున్నారని పంచాయతీ కార్యదర్శి బదిలీ అయితే మా గ్రామ పంచాయతీలో ఎటువంటి ఘర్షణ వాతావరణానికి తావు ఉండబోధమోనని ఆశాభావం వ్యక్తం చేశారు.డిప్యూటీ సర్పంచ్ స్వప్న రాందాస్ నాయక్.ఇప్పటికి పంచాయతీ కార్యదర్శుని బదిలీ చేయాలనీ పంచాయతీ కార్యదర్శిని పై అధికారులను (ఎంపీఓ, ఎంపీడీఓ,ఙూూ, ఙూ)ను పలూసార్లు పిర్యాదులు చేసినప్పటికి పంచాయతి కార్యదర్శిని మాత్రం బదిలీ చేయడం లేదు.ఒకవేళ చివరి ప్రయత్నంగా ఈరోజు కలెక్టర్ కి పిర్యాదు చేయడం జరిగింది.ఒకవేళ ఇప్పటికి బదిలీ కాకుంటే మాత్రం,5గురు వార్డు సభ్యులు (సంతోష్ నాయక్, వినోద్ నాయక్,లలిత భాస్కర్ నాయక్,స్వప్న రాందాస్ నాయక్,బిచ్య నాయక్ ) తమ వార్డు సభ్యుల పదవులకు రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉంటామని కానీ గ్రామ పంచాయతీలో ఆ కార్యదర్శి గుడాల మౌనిక ఉన్నతవరకు గ్రామ పంచాయతీలో కాళ్ళు పెట్టబొమని తేల్చిచెప్పారు.ఈ కలెక్టర్ మాట్లాడుతూ..కార్యదర్శి బదిలీ అయ్యేటట్టు ఆదేశాలు జారీ చేస్తానని సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సంతోష్ నాయక్,వినోద్ నాయక్, లలిత భాస్కర్ నాయక్,బిచ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణికి 91 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 20 నేటి శుభోదయ :ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 91 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు సబ్ కలెక్టర్లు వికాస్ మహతో,అభిగ్యాన్ మాల్వియ,జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,డీఆర్డీఓ సాయన్న,ఆర్డీఓ రాజేంద్ర కుమార్,బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.